సాక్షి 24|7
ప్రకాశం
మంగళవారం 1-8-2017



దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత యువతదే

విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన లాంగ్‌మార్చ్ సోమవారం ఒంగోలు చేరింది.

- 3లో ▶

• పరిహారం కోసం



అనంతపురం–అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే పేరుతో రైతుల భూములను బలవంతంగా లాక్కుంటున్నారని.. బలవంతపు భూసేకరణను నిలిపివేయాలని రైతులు ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా సోమవారం నిర్వహించారు. అద్దంకి, దర్శి, మార్కాపురం నియోజకవర్గాలకు చెందిన రైతులు ధర్నాలో పాల్గొన్నారు. ఒక వేళ భూములు కావాలంటే 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ ధరకు నాలుగు రెట్లు అదనంగా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

6లో

రిజిస్ట్రేషన్ బాదుడు



2017–18 రిజిస్ట్రేషన్ ఆదాయ లక్ష్యం	రూ.191 కోట్లు
పెరిగిన ధరల ప్రకారం అదనపు భారం	రూ.20 కోట్లు
వారం రోజుల్లో రిజిస్ట్రేషన్‌ల ద్వారా అదనంగా వచ్చిన ఆదాయం	రూ.4 కోట్లు

- జిల్లాలో భూములు, స్థలాల విలువలు పెంపు
- టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మూడోసారి
- రియల్ ఎస్టేట్ కుదేలైనా తప్పని పెంపు
- పెంపు భయంతో రిజిస్ట్రేన్లకు ఎగబడిన ప్రజలు
- నేటి నుంచే పెరిగిన ధరలతో రిజిస్ట్రేషన్ బాదుడు షురూ

ఒంగోలు సబర్బన్ :

జిల్లాలో భూముల, స్థలాల రిజిస్ట్రేషన్ ధరల పెంపు నేటి నుంచే అమలు కానుంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆదాయమే పరమావధిగా ఏటా భూముల, స్థలాల విలువలు పెంచుకుంటూ పోతూనే ఉంది. 2015లో అర్బన్, రూరల్ ప్రాంతాలు కలుపుకొని అన్ని ప్రాంతాల్లో భూముల ధరలు పెంచి కొనుగోలుదారులకు భారం మిగిల్చింది. ఆ తరువాత 2016 అర్బన్ ప్రాంతాల్లో రెండో సారి పెంచింది. మూడోసారి 2017 జూలై నెలలో అర్బన్, రూరల్ ప్రాంతాల్లో 5 శాతంతో ప్రారంభించి 25 శాతం వరకు పెంచింది. అంటే అధికారం

- మిగతా 2లో ▶

• గిట్టుబాటు ఘోష



జిల్లాలోని సుబాబుల్, జామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ రైతు సంఘాల నాయకులు, ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక, వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్రమంతా ఒకే ధర అమలు చేయాలని, 143 జీవో ఎత్తి వేయాలని, జిల్లాలో పేపర్ మిల్లు ఏర్పాటు చేయాలని, రైతులకు బకాయిలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

16లో

కరణం బలరాం | ఆమంచి | దివి శివరాం | అన్నా రాంబాబు



అసంతృప్తి జ్వాల

సాక్షి ప్రతినిధి, ఒంగోలు: అధికార పార్టీలో అసంతృప్తి పతాకస్థాయికి చేరింది. ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరిపై టీడీపీ పాత నేతలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అవసరమైతే పార్టీని వీడేందుకు సిద్ధమవుతున్నారు. అద్దంకి పెత్తనం ఎమ్మెల్యే గొట్టిపాటికేనని ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో కరణం బలరాం వైఖరేంటి..? అన్న విషయం జిల్లావ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారింది. ఇప్పటికే తీవ్ర అసంతృప్తితో ఉన్న గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఈ నెల 4న తననిర్ణయం ప్రకటిస్తానని

- మిగతా 2లో ▶

- అధికార పార్టీలో కరణం పయనమెటు...?
- అన్నా రాంబాబు పార్టీని వీడతారా?
- 4న నిర్ణయం ప్రకటన
- దివి శివరాం నిర్ణయమెటు..?
- చర్చనీయాంశంగా అధికార పార్టీ పాత నేతల వైఖరి
- ఆమంచిలోనూ అసంతృప్తి

ఉన్న నీటికే గండి !

- రాళ్లపాడు ప్రాజెక్టు నుంచి నీటి తరలింపు పనులు ప్రారంభం
- ప్రాజెక్టు నుంచి కామధేనువు ఫామ్‌కు నీటిని కేటాయిస్తూ జీవో
- జీవో ప్రకారం పనులు ప్రారంభించిన అధికారులు
- ప్రాజెక్టు కింద ప్రశ్నార్థకంగా మారనున్న 25 వేల ఎకరాల ఆయకట్టు
- కళ్లప్పగించి చూస్తున్న అధికార పార్టీ ప్రజాప్రతినిధులు

2లో

నేడు బొప్పరాజు రాక...

ఒంగోలు టౌన్ : ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు మంగళవారం ఒంగోలు రానున్నారు. సీపీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు బొప్పరాజు కృషిచేసిన నేపథ్యంలో సాయంత్రం మూడు గంటలకు ప్రకాశం భవనం సమావేశ మందిరంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. సభను జయప్రదం చేయాలని ఏపీజేఏసీ జిల్లా చైర్మన్ కేఎల్ నరసింహారావు ఒక ప్రకటనలో కోరారు.

కాపుల ఆకలి కేక

– ఒంగోలులో కొవ్వొత్తుల ర్యాలీ

ఒంగోలు సబర్బన్ : కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకున్నందుకు నిరసనగా ఒంగోలులో సోమవారం కాపులు కాపుల ఆకలి కేక కార్యక్రమం నిర్వహించారు. రామ్‌నగర్ ఒకటో లైన్‌లోని వంగవీటి మోహనరంగా విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఖాళీ ప్లేట్లను గరిటలతో శబ్దం చేశారు. సాయంత్రం రంగా విగ్రహం నుంచి నల్లరిబ్బన్లు ధరించి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ముద్రగడ పద్మనాభం పాదయాత్రను వేలాది మంది పోలీసులతో నిలిపివేశారని, ఆయన్ను గృహ నిర్బంధం చేశారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు కె.సంజీవ్‌కుమార్, నాయకులు నాగిసెట్టి బ్రహ్మయ్య, తోటపల్లి సోమశేఖర్, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు శింగరాజు వెంకట్రావు, మరియాల ఫణీంద్ర పాల్గొన్నారు.

పూరిల్లు దగ్ధం

చీరాల అర్బన్ : అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధమైంది. ఈ సంఘటన సోమవారం బుర్లవారిపాలెంలో జరిగింది. అగ్నిమాపక సిబ్బంది కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గవిని వెంకటేశ్వర్లు పూరింటిలోని పొయ్యి నుంచి నిప్పురవ్వలు చెలరేగి మంటలు వ్యాపించాయి. ప్రమాదంలో ఇంట్లోని వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. ఇంటి పక్కన ఉంచిన మొక్కజొన్న మిషన్ కూడా కాలిపోయింది. మొత్తం లక్షా 20 వేల రూపాయల ఆస్తినష్టం జరిగిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఉన్న నీటికే గండి !

కందుకూరు :

మూలిగే నక్క మీద తాటిపండు పడిన చందంగా తయారైంది ప్రస్తుతం రాళ్లపాడు ప్రాజెక్టుపై ఆధారపడిన రైతుల పరిస్థితి. అసలే మూడేళ్లుగా ప్రాజెక్టులోకి నీళ్లు రాక, వచ్చినా పంటలు పండించుకునేందుకు నీరు సరిపోక అల్లాడుతుంటే ఉన్న నీటికే గండికొట్టే ప్రయత్నానికి తెరలేపింది ప్రభుత్వం. ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండినా చివరి ఆయకట్టుకు నీరు చాలక రెండు జిల్లాల రైతుల మధ్య ఘర్షణలకు దారితీస్తుంటే...చాపకింద నీరులా మెల్లగా ఉన్న నీటినే తరలించేందుకు రంగం సిద్ధమైంది. ఈ కుట్రకు ఆరు నెలల క్రితమే బీజం పడినా తాజాగా నీటిని తరలించే పనులు ప్రారంభం కావడంపై రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టులోని నీటిని తరలించకుండా అడ్డుకుంటామని, సోమశిల ప్రాజెక్టు నుంచి అదనపు కేటాయింపులు తెస్తామని ప్రగల్బాలు పలికిన ప్రజా ప్రతినిధులు ప్రస్తుతం కళ్లప్పగించి చూడడం తప్ప ఏమీ చేయలేని దుస్థితి. దీంతో రాళ్లపాడు ప్రాజెక్టుపై ఆధారపడిన నాలుగు మండలాల రైతుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారింది.

ప్రాజెక్టు నుంచి నీటి తరలింపు పనులు ప్రారంభం:

నెల్లూరు జిల్లా కొండాపురం మండలం చింతలదీవి వద్ద ఒంగోలు జాతి పశువులను అభివృద్ధి చేసే కామధేనువు ఫాంను కొత్తగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఫాంలో సంరక్షించే పశువులు, ఇతర అవసరాలకు నీరు కావాలి. దీంతో ఫాం నీటి అవసరాలను తీర్చేందుకు ఫాం నుంచి దిగువన దాదాపు 1.5 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాళ్లపాడు ప్రాజెక్టు నుంచి 7.8 ఎంఎఫ్‌టీ నీటిని కేటాయిస్తూ ఆరు నెలల క్రితం జీవో నంబర్ 40ని ప్రభుత్వం జారీ చేసింది. ఈ జీవో ప్రకారం ప్రతి రోజు ప్రాజెక్టు నుంచి నీటిని ఫాంకు



నీళ్లు లేక పూర్తిగా ఎండిపోయిన రాళ్లపాడు ప్రాజెక్టు

కేటాయించాల్సి ఉంది. అయితే ఈ అడ్డగోలు జీఓపై అప్పట్లో రైతుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. కానీ అవేమీ పట్టించుకోకుండా ప్రస్తుతం నీటి తరలింపునకు సంబంధించి రెండు రోజుల క్రితం పనులు ప్రారంభించారు. దీంతో రాళ్లపాడు ప్రాజెక్టు నుంచి కామధేనువు బ్రీడింగ్ ఫాంకు నీటి తరలింపు దాదాపు ఖాయమైంది. దీంతో రాళ్లపాడు ప్రాజెక్టు రైతుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది.

ఆయకట్టు ప్రశ్నార్థకం:

రాళ్లపాడు ప్రాజెక్టు కింద లింగసముద్రం, గుడ్లూరు, వలేటివారిపాలెం మండలాల్లోని రైతులతో పాటు, కొండాపురం మండలం రైతులు ఆధారపడి ఉన్నారు. ప్రాజెక్టు కింద అధికారిక, అనధికారిక ఆయకట్టు కలుపుకుని దాదాపు 25 వేల ఎకరాలు ఉంటుందని అంచనా. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 1.1 టీఎంసీలు. కానీ ప్రస్తుతం ఉన్న ఆయకట్టు పూర్తిగా పండటానికి 2.2 టీఎంసీల నీరు అవసరమవుతుందని అధికారుల లెక్కలు చెప్తున్నాయి. దీంతో ప్రాజెక్టు కింద పూర్తి ఆయకట్టుకు నీరు అందించడం అధికారులకు తలకు మించిన భారమవుతుంది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం మేరకు నిండినా చివర రైతులకు నీరు అందక రైతుల మధ్య యుద్ధాలు జరుగుతున్నాయి. ప్రకాశం, నెల్లూరు జిల్లాల రైతుల మధ్య ఘర్షణలతో శాంతి, భద్రతల సమస్యగా తయారైంది. ఈ నీటి సమస్యను పరిష్కరించేందుకు దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సోమశిల ప్రాజెక్టు నుంచి 1.5 టీఎంసీల నీటిని కేటాయించారు. దీనికి అనుగుణంగా సోమశిల ఉత్తరకాల్వను పొడిగించేందుకు 2006లోనే దాదాపు రూ.80 కోట్లు కేటాయించారు. కానీ నేటికీ ఆ పనులు పూర్తి కాలేదు. దీంతో ఇటు వర్షాలు లేక, అటు సోమశిల నీళ్లు రాక మూడేళ్లుగా ప్రాజెక్టు ఆయకట్టు బీడుగా మారింది. ఇదిలా ఉంటే ఏకంగా ప్రాజెక్టు నుంచే వెనక్కి నీటిని కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం మరీ విడ్డూరంగా ఉంది.

ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నట్లు:

ఇదంతా జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే పోతుల రామారావుకి గానీ, ప్రాజెక్టు ఆయకట్టు సంఘానికి కానీ ఏమాత్రం పట్టడం లేదు. ప్రభుత్వం ఏకపక్షంగా నీటిని తరలించేందుకు కుట్ర చేసినా అడ్డుకునే ప్రయత్నం లేకుండా పోయింది. గతంలో జీవో 40 విడుదల చేసిన సమయంలోనే రైతుల నుంచి తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. అప్పట్లో ఇరిగేషన్ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే పోతుల జీవోని మాత్రం రద్దు చేయించలేకపోయారు. అయితే సోమశిల ప్రాజెక్టు నుంచి తరలించే నీటికి బదులు అదనంగా నీటిని కేటాయిస్తారంటూ చెప్పుకొచ్చారు. నీటి తరలింపు పనులు అయితే ప్రారంభమయ్యాయి కానీ ఎటువంటి అదనపు కేటాయింపులు లేవు. దీంతో ఎమ్మెల్యే ఇక్కడి రైతులను మోసం చేశారే తప్పా నీటి తరలింపును అడ్డుకునే ప్రయత్నం చేయలేదనే విమర్శలు తీవ్ర స్థాయిలో వ్యక్తమవుతున్నాయి. అదే సందర్భంలో ప్రాజెక్టు ఆయకట్టు సంఘం పాలకవర్గం కూడా తమ ప్రమేయం లేకుండా నీటిని తరలిస్తున్నా కనీసం ఆందోళన చేసేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. మంత్రిని కలిశాం, మంత్రి హామీ ఇచ్చారు అంటూ రైతులను మోసం చేసే ప్రయత్నాలతో సరి పెట్టారు. తీరా ఇప్పుడు పనులు ప్రారంభమైనా ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. మొత్తం మీద రాళ్లపాడు ప్రాజెక్టు రైతులను నిలువునా ముంచే ప్రయత్నాలకు స్థానిక ప్రజా ప్రతినిధులు సంపూర్ణంగా సహకరిస్తున్నారనడంలో ఎటువంటి సందేహం లేదు.

రిజిస్ట్రేషన్ బాదుడు

▶మొదటిపేజీ తరువాయి

చేపట్టి మూడేళ్లయితే ఏ ఒక్క సంవత్సరం కూడా వదలకుండా భూముల, స్థలాల ధరలు పెంచింది.

అసలే రాష్ట్రం విడిపోయిన తరువాత జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది. టీడీపీ అధికారంలోకి రాకముందు ఉన్న ధరలతో పోలిస్తే సగం ధరకు కూడా భూములు, స్థలాలు కొనుగోలు చేసే పరిస్థితి లేదు. జిల్లాకు ఏ ఒక్క ప్రాధాన్యత కలిగిన పరిశ్రమలు కానీ, విద్యా సంస్థలు కానీ ఇప్పటి వరకు రాలేదు. అలా వచ్చిఉంటే భూముల ధరలకు రెక్కలు వచ్చేవి. ఆ పరిస్థితి లేకపోయినా టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముచ్చటగా మూడుసార్లు భూముల ధరలు పెంచి ప్రజలపై పెను భారాన్ని మోపింది.

ఏడాదికి రూ.20 కోట్లు అదనపు భారం...

ప్రభుత్వం పెంచిన భూముల, స్థలాల ధరలతో జిల్లా ప్రజలపై ఏడాదికి అదనంగా రూ.20 కోట్లు భారం పడనుంది. జిల్లాలో రెండు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. ఒకటి ఒంగోలు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం కాగా, రెండోది మార్కాపురం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం. ఈ రెండింటి పరిధిలో 20 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. జిల్లా మొత్తం కలిపి 2017–18 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.191 కోట్ల ఆదాయం లక్ష్యంగా నిర్ణయించారు. ప్రస్తుతం పెంచిన భూములు, స్థలాల ధరల వల్ల ఏడాదికి ఈ లక్ష్యం పెరగనుంది. సుమారుగా అదనంగా రూ.20 కోట్లకు పైగా ఆదాయం రానుంది.

వారం రోజుల్లో అదనంగా రూ.4 కోట్లు:

భూముల, స్థలాల ధరలు ఆగస్టు ఒకటో తేదీ నుంచి పెరుగుతున్నాయని ముందుగా ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించటంతో కొంతైనా భారాన్ని తగ్గించుకునేందుకు ప్రజలు రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు పోటెత్తారు. ప్రధానంగా ఒంగోలు, మార్కాపురం, కందుకూరు, సింగరాయకొండ, దర్శి, అద్దంకి, చీరాల, గిద్దలూరు, కనిగిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో రిజిస్ట్రేషన్లు వారం రోజుల నుంచి రెట్టింపయ్యాయి. దీంతో అదనంగా జిల్లా మొత్తం మీద రూ.4 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది. సిబ్బంది చేతివాటం కూడా బాగానే చూపించారన్న విమర్శలున్నాయి.

అమరావతి హైవే వెంబడి పెరిగిన ధరలు:

జిల్లాలో వెళుతున్న అనంతపురం నుంచి రాజధానికి వెళ్లే అమరావతి హైవే వెంబడి కూడా భూముల విలువలు పెంచారు. గతంలో ఎకరా లక్ష రూపాయల విలువ ఉంటే అదికాస్తా ప్రస్తుతం పెరిగిన విలువ ప్రకారం రూ.1.50 లక్షలు అయింది. ప్రాంతాల వారీగా ఎకరాకు రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు ఆయా ప్రాంతాలను బట్టి పెంచినట్లు అధికారులు చెబుతున్నారు. అదేవిధంగా పారిశ్రామిక కారిడార్ దొనకొండ ప్రాంతంలో కూడా భూముల విలువలు పెరిగాయి.

ఒంగోలు నగరంలో పెరిగిన విలువలు ...

	పాతది(రూ.)	కొత్తది(రూ.)
కర్నూల్ రోడ్డు(చదరపు గజం)	32,000	36,000
భాగ్య నగర్ (చదరపు గజం)	17,000	18,500
స్లమ్ ఏరియాలు	6,000	6,300
సుజాత నగర్	12,000	14,000
గోపాల్ నగర్	11,000	14,000
రామ్‌నగర్	15,000	16,000
సంతపేట	18,000	19,000
గ్రామాల్లో ఎకరా	30,000నుంచి	50,000 వరకు పెంపు

అసంతృప్తి జ్వాల

▶మొదటిపేజీ తరువాయి

ప్రకటించడం, రాజకీయ భవిష్యత్తుపై కందుకూరు మాజీ ఎమ్మెల్యే దివి శివరాం సోమవారం నుంచి అనుచరులతో చర్చలకు దిగడం జిల్లా అధికార పార్టీలో వేడిని రగిల్చింది. ఇక చీరాల నాయకుల్లోనూ అంతర్మథనం నెలకొంది. మొత్తంగా అసంతృప్తివాదులు అధికార పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారన్న ప్రచారం సాగుతోంది.

ఎమ్మెల్సీ కరణం బలరాం వ్యతిరేకించినా చంద్రబాబు అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటిని పార్టీలో చేర్చుకున్నారు. ఇద్దరి మధ్య సయోధ్య కుదరకపోవడంతో వారిద్దరి గొడవలు రచ్చకెక్కాయి. హత్యారాజకీయాలకు తెరలేచింది. అద్దంకి అధికారం గొట్టిపాటిదేనని చంద్రబాబు తాజాగా ప్రకటించారు. బాబు ప్రకటనతో కరణం బలరాం తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇది జరిగి వారం కావస్తున్నా... బలరాం ముఖ్యమంత్రిని కలవలేదు. రెండు, మూడు రోజుల్లో కలిసే అవకాశం ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. అదే జరిగితే బలరాం ముఖ్యమంత్రితో ఏం చెబుతారు? అమీతుమీ తేల్చుకుంటారా? కొడుకు కరణం వెంకటేష్ భవిష్యత్తుపై ఏం నిర్ణయం తీసుకుంటారు? టీడీపీలో కొనసాగుతారా... లేక పార్టీని వీడతారా? అన్న విషయంపై జిల్లావ్యాప్తంగా తీవ్ర చర్చ నడుస్తోంది.

నియోజకవర్గాల పునర్విభజన సాకు చూపి బాబు ఇన్నాళ్లు నెట్టుకొచ్చారు. అద్దంకి పెత్తనం గొట్టిపాటిదేనని ఎమ్మెల్సీ పదవి ఇచ్చినప్పుడే కరణంకు ఈ విషయం చెప్పానని చంద్రబాబు చెప్పారు. అదే సమయంలో కరణం వెంకటేష్ తన కొడుకుతో సమానమని, ఆయన రాజకీయ భవిష్యత్తు తానే చూసుకుంటానని కూడా నాడు బాబు చెప్పారు. నియోజకవర్గాల పెంపును దృష్టిలో ఉంచుకొని ఏదో ఒక సీటు కరణం వెంకటేష్‌కు ఇచ్చే ఉద్దేశంతోనే నాడు సీఎం ఆ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. నియోజకవర్గాల పునర్విభజన లేని పక్షంలో ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ఎలా నెరవేర్చుకుంటారు.. ? వెంకటేష్‌కు ఇచ్చిన హామీని గంగలో కలిపినట్లేనా.....? అన్న దానిపై బలరాం..బాబును నిలదీసే అవకాశం ఉంది. కొడుకు రాజకీయ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కరణం రాజకీయంగా పావులు కదిపే అవకాశం ఉంది. అదే జరిగితే భవిష్యత్తులో కరణం ఏం నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. కరణం అధికార పార్టీని వీడనున్నారని ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీలో చేరుతారన్న ప్రచారం జోరుగా ఉంది. అయితే కరణం ఆ దిశగా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. అధికార పార్టీతో తెగతెంపులు చేసుకునే పరిస్థితి వచ్చినప్పుడే మిగతా విషయం ఆలోచించే అవకాశం ఉంది. సీఎంతో సమావేశం అనంతరం ఈ విషయాలపై కొంత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ఇప్పటికీ బలరాం తన వైఖరిని చెప్పలేదు. అద్దంకి నియోజకవర్గంలో విస్తృతంగా ప్రకటిస్తున్నారు. సీఎం రిలీఫ్ ఫండ్‌ను పంపిణీ చేస్తున్నారు. వివాహాలకు హాజరవుతున్నారు. పరామర్శల పేరుతో జనంలోనే ఉంటున్నారు. ముండ్లమూరు గెస్ట్‌హౌస్‌లో మకాం వేసిన బలరాం ఏం చేస్తారన్నది చర్చనీయాంశంగా ఉంది. ఒక దశలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు తన సత్తాను చూపించాలని బలరాం తన అనుచరులతో అన్నట్టు ప్రచారం ఉంది. ముఖ్యమంత్రితో భేటీ అనంతరం ఆయన తన వైఖరిని వెల్లడించనున్నట్లు తెలుస్తోంది. బలరాంతో తెగతెంపులు చేసుకునే సాహసం చంద్రబాబు చేయడని, చివరి వరకు వ్యవహారం నాన్చేందుకు మొగ్గుచూపిస్తారని కొందరు అధికార పార్టీ నేతలు పేర్కొంటున్నారు.

ఇక గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారన్న ప్రచారం ఉంది. ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లేదా పవన్‌కళ్యాణ్ జనసేన పార్టీల్లో చేరతారన్న ప్రచారం సాగుతోంది. అయితే ఈ విషయంలో రాంబాబు స్పష్టత నివ్వలేదు. త్వరలోనే నిర్ణయం ప్రకటిస్తానని ఇప్పటికే పలుమార్లు ప్రకటించినా ఆ తర్వాత ఆ విషయాన్ని దాటవేశారు. తాజాగా ఈ నెల 4న సంచలన నిర్ణయం ప్రకటించనున్నట్లు రాంబాబు మరోమారు ప్రకటన చేశారు. అయితే ఆయన ఈ ప్రకటనకు కట్టుబడి ఉంటారా..లేదా..అన్నది వేచి చూడాల్సిందే..!

ఇక కందుకూరు మాజీ ఎమ్మెల్యే దివి శివరాం వర్గం కొత్తగా పార్టీలో చేరిన ఎమ్మెల్యే పోతుల రామారావు పట్ల తీవ్ర అసంతృప్తితో ఉంది. దివి శివరాం సైతం పార్టీ అధిష్ఠానంపై అసంతృప్తితో రగిలిపోతున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ లేదా కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇస్తారని ఆయన ఆశించినా అది నెరవేరలేదు. ఆయన పుట్టినరోజు వేడుకల్లో పసుపు పచ్చ కేక్‌ను అభిమానులు తీసుకురాగా ఇది చివరి కేక్ అంటూ వ్యాఖ్యానించి చర్చకు దారి తీశారు. శివరాం పార్టీని వీడతారన్న ప్రచారమూ ఉంది. తాజాగా సోమవారం వలేటివారిపాలెం మండలంలో దివి శివరాం తన అనుచరులతో సమావేశమయ్యారు. అందరం కలిసికట్టుగా ఉండాలని, ఒకే నిర్ణయం తీసుకుందామంటూ చర్చించారు. అన్ని మండలాల్లో సమావేశాలు నిర్వహించి అనుచరుల నిర్ణయానుసారమే నడుచుకుంటానని ప్రకటించారు. శివరాం ఏం నిర్ణయం తీసుకుంటారన్న విషయం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

ఇక చీరాల ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ సైతం ముఖ్యమంత్రి చంద్రబాబుపై అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. తన ప్రత్యర్థి పోతుల సునీతకు ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టి మరో అధికార కేంద్రాన్ని అధిష్ఠానం ప్రోత్సహించడంపై ఆమంచి ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో ఆయన వైఖరి ఎలా ఉంటుందోనన్న దానిపైనా చర్చ సాగుతుంది. మొత్తంగా అధికార టీడీపీలో అసంతృప్తుల సెగ పతాకస్థాయికి చేరింది.

దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత యువతదే

ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు భాద్రి

ఒంగోలు టౌన్ :

భారతదేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు వలిఉల్లా భాద్రి పేర్కొన్నారు. పాలకులు అనుసరిస్తున్న విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలను ఎండగడుతూ దేశాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం చేపట్టిన దేశవ్యాప్త లాంగ్‌మార్చ్ సోమవారం ఒంగోలు చేరుకొంది. కన్యాకుమారి నుంచి భగత్‌సింగ్ స్మృతివనం హుస్సేనివాలా వరకు నిర్వహిస్తున్న లాంగ్ మార్చ్ ఒంగోలుకు చేరుకున్న సందర్భంగా స్థానిక అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాల్సి ఉన్నా ప్రభుత్వాలు అమలు చేయకుండా పూర్తిగా పక్కన పెట్టేశాయని ధ్వజమెత్తారు. విద్యను ప్రాథమిక హక్కుగా చట్టబద్ధం చేయాలని డిమాండ్ చేశారు. స్వదేశీ విశ్వ విద్యాలయాలను బలోపేతం చేయాలన్నారు. ఉపాధికి తోడ్పడే విధంగా అన్ని స్థాయిల్లో శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. విశ్వవిద్యాలయాల్లో రీసెర్చ్ పరిశోధన రంగానికి నిధులు కేటాయించాలని సూచించారు. విదేశీ విశ్వవిద్యాలయాల బిల్లును రద్దు చేయాలన్నారు. విద్యార్థి యునియన్ ఎన్నికలు నిర్వహించాలని సూచించారు.



మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి తిరుమలై రామన్, వేదికపై ముప్పాళ్ల, అరుణ


ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ లాంగ్‌మార్చ్‌కు స్వాగతం పలుకుతున్న సీపీఐ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు

యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి : ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి

భగత్‌సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్‌ను అమలు చేస్తూ యువతకు అన్ని స్థాయిల్లో ఉద్యోగాలు కల్పించాలని ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి తిరుమలై రామన్ డిమాండ్ చేశారు. దేశంలోని కోటి మంది ధనికుల చేతుల్లో 58 శాతం సంపద పోగై ఉండగా మిగిలిన 129 కోట్ల మంది 42 శాతంతో జీవనం సాగిస్తున్నారన్నారు. వారిలో 70 శాతం మంది పేదరికంలో మగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 70 కోట్ల మంది యువకులు దేశంలో ఉంటే వారిలో 15 కోట్ల మందికి పైగా ఉపాధి లేక నిరుద్యోగంతో తల్లడిల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస్యను నిర్మూలించేందుకు పాలకులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ రంగాలకు సంబంధించిన ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని యువతకు ఉపాధి రంగాల్లో శిక్షణ ఇవ్వాలన్నారు. విరివిగా రుణాలు అందించి స్వయం ఉపాధిలో స్థిరపడేలా చూడాలన్నారు.

ఒంగోలులో లాంగ్‌మార్చ్

ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ లాంగ్ మార్చ్ ఒంగోలు చేరుకున్న సందర్భంగా నగరంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి ప్రారంభమైన ర్యాలీ చర్చి సెంటర్, మిరియాలపాలెం సెంటర్, ట్రంకు రోడ్డు, బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ మీదుగా అద్దంకి బస్టాండ్ వరకూ సాగింది. లాంగ్ మార్చ్‌లో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, కె.అరుణ, ఏఐఎస్ఎఫ్ ఢిల్లీ యూనివర్శిటీ నాయకురాలు అపరాజితరాజా, ఏఐఎస్ఎఫ్ పంజాబ్ రాష్ట్ర నాయకుడు విక్కి మహేష్, ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర నాయకుడు శ్రావణ్, ఏఐవైఎఫ్ జాతీయ నాయకులు రాణా, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జె.విశ్వనాథ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.లెనిన్‌బాబు, రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్ర, జిల్లా నాయకులు పరుచూరి కుమారినంద, తన్నీరు సింగరకొండ, గులాం హుస్సేన్, పి.రాంబాబు, ఆనంద్‌మోహన్, పృథ్వీ, ఆర్. కరుణానిధి, బి.గోపి, పి.రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి.

నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

ఒంగోలు టౌన్ :

జిల్లా మహిళా శిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆగస్టు ఒకటో తేదీ నుంచి వారం రోజులపాటు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించనున్నారు. అందులో భాగంగా తొలిరోజైన మంగళవారం జిల్లాలోని సీడీపీఓలతో పునరుశ్చరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు గర్భిణులు, బాలింతలకు తల్లిపాల విశిష్టత గురించి తెలియజేయాలని జిల్లా మహిళా శిశు అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీదుర్గ సోమవారం ఒక ప్రకటనలో ఆదేశించారు.

మానవ అక్రమ రవాణను నిరోధించాలి

ఎస్పీ సత్య ఏసుబాబు పిలుపు

ఒంగోలు సబర్బన్ : మానవ అక్రమ రవాణను నిరోధించండంటూ హెల్ప్ సంస్థ రూపొందించిన పోస్టర్‌ను ఎస్పీ బి.సత్య ఏసుబాబు ఆవిష్కరించారు. సోమవారం స్థానిక తన చాంబర్‌లో హెల్ప్ సంస్థ సిబ్బందితో కలిసి పోస్టర్లు ఆవిష్కరించి వాటిని జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లకు పంపించనున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణ నిర్మూలనకు వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మానవ అక్రమ రవాణ నిర్మూలనకు హెల్ప్, గర్ల్స్ అడ్వకసి అలియన్స్, మహిళ మరియు శిశు సంక్షేమ శాఖ, రవాణ శాఖ, సీఐడీ కలిసి వివరాలు పొందుపరిచిన గోడ పత్రిక ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని వివరించారు. మానవ అక్రమ రవాణకు ప్రభుత్వంతో కలిసి స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో ముందుకు రావడం అభినందనీయమన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో బాలికలకు అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. అక్రమ రవాణ సమాచారాన్ని పోలీసులకు తెలియచేసే ప్రజలు కూడా అక్రమ రవాణ నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాచార గోడ పత్రికను ప్రతి పోలీసు స్టేషన్‌లో, వాటి పరిధిలోని అన్ని గ్రామాల్లోనూ ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వరరావు, హెల్ప్ కో ఆర్డినేటర్ కె.రమేష్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు శ్రీనివాసమూర్తి, బీవీ సాగర్ ఉన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ సత్య ఏసుబాబు, హెల్ప్ సిబ్బంది

రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు

– కాంగ్రెస్ పార్టీ నాయకుల ధ్వజం

ఒంగోలు సబర్బన్ :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను నిలువునా మోసం చేస్తున్నాయని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి గురునాథరావు విమర్శించారు. సోమవారం ఒంగోలు వచ్చిన ఆయన స్థానిక డీసీసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక పనులు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా పేరుతో వందల కోట్ల రూపాయలు రైతుల నుంచి వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వకుండా నిలువునా మోసం చేశారన్నారు. జిల్లా కరువుతో అల్లాడుతుంటే పాలకులకు పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీసీసీలో సాయంత్రం జరిగిన కార్యక్రమానికి పార్టీ సంస్థాగత ఎన్నికల జిల్లా ఇన్‌చార్జి తమిళనాడుకు చెందిన గులాం అహ్మద్ హాజరయ్యారు. నియోజకవర్గాల వారీగా బీఆర్‌ఓలను నియమించినట్లు ఆయన వివరించారు. కార్యక్రమాల్లో డీసీసీ అధ్యక్షుడు ఈదా సుధాకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీపతి ప్రకాశం, వేమా శ్రీనివాసరావు, యాదాల రాజశేఖర్ పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు బకాయిలు చెల్లించాలి

– జేసీని కోరిన రైతు సంఘం నాయకులు

ఒంగోలు టౌన్ : జిల్లాలోని పాడి రైతుల నుంచి సేకరించిన పాల బకాయిలను వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు కోరారు. సోమవారం జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మిని కలిసి ఈ మేరకు వారు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లాలోని పాల ఉత్పత్తిదారులకు మూడు నెలల నుంచి ఒంగోలు డెయిరీ బకాయిలు చెల్లించలేదన్నారు. దీంతో పాల ఉత్పత్తిదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. జిల్లాలో నెలకొన్న కరువు కారణంగా మేత, దాణ కొనుగోలు చేయలేని స్థితిలో పాడి రైతులు ఉన్నారన్నారు. ఒంగోలు డెయిరీ ఆధ్వర్యంలో బ్యాంకుల ద్వారా పాడి రైతులకు గేదెల కొనుగోలుకు రుణాలు ఇప్పించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. రైతులు సకాలంలో పాలు పోసి రుణాలు ఒంగోలు డెయిరీకి చెల్లించారన్నారు. డెయిరీ బ్యాంకులకు ఆ నగదు జమ చేయని కారణంగా బ్యాంకులు రైతులకు నోటీసులు ఇస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డెయిరీ ద్వారా రైతులు చెల్లించిన రుణాలు బ్యాంకులకు జమ చేయాలని కోరారు. జాయింట్ కలెక్టర్‌ను కలిసిన వారిలో రైతు సంఘం జిల్లా నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు, కె.వెంకటేశ్వర్లు, పి.వెంకట్రావు, కె.శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

ఎస్పీ గ్రీవెన్స్‌కు 53 అర్జీలు

– వారం వారం పెరుగుతున్న అర్జీదారులు

ఒంగోలు క్రైం : ఎస్పీ బి.సత్య ఏసుబాబు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌కు 53 మంది అర్జీదారులు వచ్చి తమ గోడు వెళ్లబోసుకున్నారు. సోమవారం స్థానిక తన చాంబర్‌లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారం వారం నిర్వహిస్తున్న ఎస్పీ గ్రీవెన్స్‌కు అర్జీదారులు పెరుగుతున్నారు. వచ్చిన అర్జీదారులతో పూర్తి వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ..వెంటనే సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్లోనే సంప్రదించి సమస్యలు పరిష్కరిస్తున్నారు. సమయం పట్టే సమస్యలపై సంబంధిత అధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇస్తున్నారు. వచ్చిన ఆర్జీల్లో ఎక్కువగా భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీలు, వరకట్న వేధింపులకు సంబంధించినవి ఉన్నాయి.


అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్పీ సత్య ఏసుబాబు


చంద్రన్నా..ఆదుకో!

– కలెక్టరేట్ వద్ద చంద్రన్న సంచార చికిత్స ఉద్యోగుల దీక్షలు

ఒంగోలు టౌన్ : ఎనిమిదేళ్ల నుంచి గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న తమను ఆదుకో చంద్రన్నా.. అంటూ చంద్రన్న సంచార చికిత్స ఉద్యోగులు సోమవారం కలెక్టరేట్ వద్ద రిలే నిరాహారదీక్ష చేపట్టారు. చంద్రన్న సంచార చికిత్స (104) ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మురళీకృష్ణ, బాలకృష్ణ, ఖాజావలి, సురేంద్రలు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు సీహెచ్ మజుందార్, అధ్యక్షుడు కె. హనుమంతురావు, ప్రధాన కార్యదర్శి కె.సురేంద్రబాబు మాట్లాడుతూ ఎనిమిదేళ్ల నుంచి అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న తమను ప్రభుత్వం గుర్తించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచుతూ జీఓ జారీ చేసిందని, అందులో తమను చేర్చకపోవడం దారుణమన్నారు. గతంలో చంద్రన్న సంచార చికిత్స ఉద్యోగులు కలెక్టర్ల కంట్రోల్‌లో పనిచేసే వారని, ఇటీవల ప్రభుత్వం పిరామిల్ కంపెనీకి అప్పగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రన్న సంచార చికిత్స పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి తమకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. పెరుగుతున్న నిత్యావసరాలకు అనుగుణంగా డైలీ ఫుడ్ అలవెన్స్ 150 రూపాయలు ఇవ్వాలన్నారు. అక్రమ బదిలీలు, తొలగింపులు రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.


దీక్ష చేస్తున్న ఉద్యోగులు

భవిష్యం



మేషం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువిరోధాలు. శ్రమాధిక్యం. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలు గందరగోళంగా ఉంటాయి.

వృషభం: పలుకుబడి పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తు, వస్త్రలాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మిథునం: మిత్రులతో సఖ్యత. విందువినోదాలు. ఆలయాలు సందర్శిస్తారు. పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ పెరుగుతుంది. పనుల్లో ఆటంకాలు. అనుకోని ఖర్చులు. దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

సింహం: మిత్రులతో విభేదాలు. ఆరోగ్య భంగం. పనులు వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. ఆస్తి లాభాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో పురోగతి.

తుల: రుణాలు చేస్తారు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. బంధువర్గంతో విభేదాలు. ఆలోచనలు కలసిరావు. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి.

వృశ్చికం: కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వాహనసౌఖ్యం. ఉత్సాహంగా పనులు పూర్తి చేస్తారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: మిత్రులతో అకారణంగా విరోధాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

మకరం: పరిచయాలు పెరుగుతాయి. ఆశయాలు నెరవేరతాయి. ఆకస్మిక ధనలాభం. బంధువుల తోడ్పాటు లభిస్తుంది. పనులు సకాలంలో పూర్తి. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

కుంభం: ఉద్యోగయోగం. కీలక నిర్ణయాలు. వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. దైవదర్శనాలు. రుణఒత్తిడులు తొలగుతాయి. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

మీనం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

– సింహంభట్ల సుబ్బారావు

రైల్వే టైంటేబుల్

రైల్వే ఎంక్వైరీ టోల్‌ఫ్రీ నం:139

రైలు బండ్ల వేళల్లో పలు మార్పులు చోటుచేసుకున్నాయి.

(ఒంగోలు నుంచి గూడూరు వైపునకు - అప్‌లైన్)

రైలు నం.	రైలు పేరు	నుంచి	వరకు	రైలు బయలుదేరే సమయం
17644	సర్కార్	కాకినాడ	చెన్నై(రోజూ)	00.31
12604		హైదరాబాద్	చెన్నై(రోజూ)	00.49
17210	శేషాద్రి	కాకినాడ	బెంగళూరు(రోజూ)	01.06
12616	జీటీ	న్యూఢిల్లీ	చెన్నై(రోజూ)	01.23
12734	నారాయణాద్రి	సికింద్రాబాద్	తిరుపతి(రోజూ)	01.33
12764	పద్మావతి	సికింద్రాబాద్	తిరుపతి(బుధ,గురు మినహా)	02.36
12760	చార్మినార్	హైదరాబాద్	చెన్నై(రోజూ)	03.05
22871		భువనేశ్వర్	తిరుపతి(సోమ)	03.52
22879		భువనేశ్వర్	తిరుపతి(ఆది)	03.52
22869		విశాఖపట్నం	చెన్నై(మంగళ)	03.32
12830		భువనేశ్వర్	చెన్నై(శుక్ర)	03.32
12898		భువనేశ్వర్	పాండిచ్చేరి(బుధ)	03.32
12851		భిలాస్‌పూర్	చెన్నై(శుక్ర)	03.32
16032	అండమాన్	జమ్మూతావి	చెన్నై(సోమ,మంగళ,శుక్ర)	04.42
16094	లక్నో	లక్నో	చెన్నై(బుధ,శని)	04.42
15120		వారణాశి	రామేశ్వరం(మంగళ)	04.53
16360		పాట్నా	ఎర్నాకుళం(గురు)	04.53
12710	సింహపురి	సికింద్రాబాద్	గూడూరు(రోజూ)	06.32
12711	పినాకినీ	విజయవాడ	చెన్నై(రోజూ)	08.04
12577		దర్భంగ	బెంగళూరు(గురు)	09.19
12296	సంఘమిత్ర	పాట్నా	బెంగళూరు(రోజూ)	08.14
22612		న్యూజల్పాయ్‌గురి	చెన్నై(ఆది)	09.29
12670		చాప్రా	చెన్నై(బుధ,శుక్ర)	09.19
22859		పూరి	చెన్నై(సోమ)	09.29
15906		దిబ్రూగర్ టౌన్	కన్యాకుమారి(మంగళ)	09.29
17479		పూరి	తిరుపతి(ఆది,బుధ మినహా)	10.45
17481		భిలాస్‌పూర్	తిరుపతి(బుధ, ఆది)	10.45
12655	నవజీవన్	అహ్మదాబాద్	చెన్నై(రోజూ)	10.57
22614		హల్దియా	చెన్నై(ఆది)	11.42
22825		షాలీమార్	చెన్నై(బుధ)	11.42
22605		పురూలియా	విల్లుపురం(మంగళ)	11.42
22851		సత్రాగర్	మంగళూర్(శుక్ర)	12.54
15930		దిబ్రూగర్‌టౌన్	చెన్నై(బుధ)	14.09
15630		గౌహతి	చెన్నై(ఆది)	14.09
12665		హౌరా	కన్యాకుమారి(మంగళ)	14.09
12663	తిరుచ్చి	హౌరా	తిరుచ్చి(సోమ,శుక్ర)	14.09
12389		గయ	చెన్నై ఎగ్మూర్(సోమ)	14.44
17406	కృష్ణా	అదిలాబాద్	తిరుపతి(రోజూ)	15.48
12612	గరీబ్‌రథ్	హజరత్ నిజాముద్దీన్	చెన్నై(మంగళ)	16.19
12078	జనశతాబ్ది(వయా గుంటూరు)	విజయవాడ	చెన్నై(మంగళ మినహా)	18.05
12889		టాటా	యశ్వంత్‌పూర్(శని)	17.34
12511	రప్తీసాగర్	గరఖ్‌పూర్	తిరువనంతపురం (సోమ,శుక్ర,శని)	18.04
12521		బరోని	ఎర్నాకుళం(బుధ)	18.04
22645	అహల్యనగర్	ఇండోర్	తిరువనంతపురం(మంగళ)	18.04
22647		కోర్బా	తిరువనంతపురం(గురు,ఆది)	18.04
12863	యశ్వంత్‌పూర్	హౌరా	యశ్వంత్‌పూర్(రోజూ)	18.57
22851		సత్రాగర్	మంగళూర్(శుక్ర)	12.54
17230	శబరి	హైదరాబాద్	కోచ్చివేళి(రోజూ)	19.59
22606		విల్లుపురం	పురూలియా(శని)	21.05
13351	బొకారో	ధన్‌బాద్	అలెప్పీ(రోజూ)	19.30
16318		జమ్మూతావి	కన్యాకుమారి(బుధ)	21.13
12839	మెయిల్	హౌరా	చెన్నై(రోజూ)	22.46
12660	గురుదేవ్	షాలీమార్	నాగర్‌కోయిల్(గురు)	22.57
17488	తిరుమల	విశాఖపట్నం	తిరుపతి(రోజూ)	23.22
15902		దిబ్రూగర్‌టౌన్	యశ్వంత్‌పూర్(ఆది)	23.40
17402		నర్సాపూర్	తిరుపతి(రోజూ)	23.33
22801		విశాఖపట్నం	చెన్నై(శని)	04.00
16863		భక్తి కోటి	మన్నార్‌గుడి(శుక్ర)	04.30

ప్యాసింజర్‌లు

57330	ప్యాసింజర్	గుంటూరు	తిరుపతి(రోజూ)	05.42
67298	ప్యాసింజర్	విజయవాడ	ఒంగోలు(రోజూ)	9.10 (ఒంగోలు వస్తుంది)
67280	ప్యాసింజర్	ఒంగోలు	గూడూరు(రోజూ)	09.40
67263	ప్యాసింజర్	విజయవాడ	ఒంగోలు(రోజూ)	11.40(ఒంగోలు వస్తుంది)
67256	ప్యాసింజర్	తెనాలి	ఒంగోలు(రోజూ)	14.00(ఒంగోలు వస్తుంది)
57242	ప్యాసింజర్	విజయవాడ	బిట్రగుంట(రోజూ)	18.50
57258	ప్యాసింజర్	కాకినాడ	తిరుపతి(రోజూ)	19.10
57278	ప్యాసింజర్	విజయవాడ	బిట్రగుంట(రోజూ)	21.40

రైల్వే టైంటేబుల్

రైల్వే ఎంక్వైరీ టోల్‌ఫ్రీ నం:139

రైలు బండ్ల వేళల్లో పలు మార్పులు చోటుచేసుకున్నాయి.

(మార్కాపురం రోడ్డు నుంచి గుంతకల్లు వైపునకు)

నంబర్	సర్వీసు పేరు	రాక	పోక
56504	విజయవాడ- యశ్వంతపూర్	01.09	01.10
57326	గుంటూరు – కాచిగూడ	08.24	08.25
57311	తెనాలి – మార్కాపురం రోడ్	09.45	10.05
56501	విజయవాడ – హుబ్లీ (డైలీ)	11.52	11.53
57328	గుంటూరు – డోన్	15.31	15.32
17211	మచిలీపట్నం –యశ్వంతపూర్ (సోమ, బుధ, శుక్ర)	20.19	20.20
22883	పూరి –యశ్వంతపూర్ (గరీబ్‌రథ్, శని)	08.57	08.58
57306	గుంటూరు – సికింద్రాబాద్	20.53	20.54
17225	విజయవాడ – హుబ్లీ (డైలీ)	23.19	23.20
18047	హౌరా – వాస్కోడిగామా (అమరావతి) మంగళ, బుధ, శుక్ర, శని	22.19	22.20
18463	భువనేశ్వర్ – బెంగళూరు (ప్రశాంతి)	22.54	22.55
22831	హౌరా– పుట్టపర్తి (గురువారం)	14.20	14.21
17215	విజయవాడ – ధర్మవరం (మంగళ, గురు, శని)	2.31	2.32

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్‌స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.12.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పృథ్వీనారాయణ
ఉ.09.30 కె.డి. నం.1
మ.12.00 శ్రీరామచంద్రులు
మ.03.00 ఆయుధం
సా.06.00 ఘరానా మొగుడు
రా.09.00 ఆటోనగర్ సూర్య



స్టార్ గోల్డ్
ఉ.10.20 సనమ్ రే
మ.01.00 బాడీగార్డ్
మ.03.50 బడేమియా ఛోటేమియా
సా.06.55 మార్ మిటేంగే
రా.09.50 బజ్‌రంగీ భాయ్‌జాన్




హెచ్‌బీవో
మ.11.40 గ్రీస్
మ.01.39 కుంగ్‌ఫూ పాండా
మ.03.15 షావోలిన్ సాకర్
సా.05.00 జాస్ 2
రా.09.00 బ్యాట్‌మ్యాన్ వర్సస్ సూపర్‌మ్యాన్



స్టార్ మూవీస్
మ.01.06 ద లయన్ కింగ్
మ.02.53 ద ఇన్‌క్రెడిబుల్స్
రా.07.08 బాబిలోన్ ఎ.డి.
రా.09.00 బేబీస్ డేఔట్
రా.11.04 కమెండో




మా మూవీస్
ఉ.09.00 చంద్రలేఖ
మ.12.00 ధైర్యం
మ.03.00 కేరింత
సా.06.00 సూర్యవర్సస్ సూర్య
రా.09.00 143 ఐ మిస్ యు



జీ సినిమా
మ.12.10 హమారా దిల్ ఆప్‌కే పాస్ హై
మ.03.12 యమ్‌లోక్
సా.06.00 మైదాన్ ఇ జంగ్
రా.09.00 ఎన్‌కౌంటర్ శంకర్

ప్రకాశం వాతావరణం


గరిష్టం : 37.1° | కనిష్టం : 26.4°



నేడు : గాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. ఉదయం వేడిగా ఉంటుంది.
గరిష్టం 37 డిగ్రీలు, కనిష్టం 26 డిగ్రీలు.




రేపు : చలిగాలులు వీయవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉంటుంది. ఉదయం వేడిగా ఉంటుంది.
గరిష్టం 36 డిగ్రీలు, కనిష్టం 26 డిగ్రీలు.



గురువారం : బలమైన గాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం 36 డిగ్రీలు, కనిష్టం 26 డిగ్రీలు.

తిరుమల సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం వేచి ఉండే భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 23 కంపార్టుమెంట్లు నిండిపోయాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :


గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

ఆర్జిత సేవల వివరాలు:

సహస్ర దీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన



ఇరుగుపొరుగు వారికి

ఇబ్బందైతే మాకేంటి..?

- మంగమూరుడొంకలో హోటల్ నిర్వాహకుల నిర్లక్ష్యం
- హోటల్ పక్కనే ఉన్న కాలువలో చెత్తా చెదారం, బూడిద బస్తాలు
- దుర్వాసన, దోమల బెడదతో స్థానికుల అవస్థలు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగం అధికారులు





మంగమూరు డొంకలో హోటల్ వద్ద డ్రైనేజీలో వేసిన చెత్తా చెదారం, బూడిద

ఒంగోలు అర్బన్:

ఇరుగుపొరుగు వారికి ఇబ్బందులు వస్తే మాకేంటి అన్నట్లు ఉంది మంగమూరు రోడ్డులోని ఒక హోటల్ నిర్వాహకుల పరిస్థితి. హోటల్ యాజమాన్యం నిర్లక్ష్యంతో హోటల్ చుట్టుపక్కల వారికి ఇబ్బందులు తప్పడం లేదు. హోటల్ యజమానుల నిర్వాకంతో నిత్యం బూడిద, దుర్వాసన, దోమల బెడదతో అల్లాడిపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. హోటల్‌లో మిగిలిపోయిన వంటకాలు, తీసేసిన ఆకులను హోటల్ పక్కనే ఉన్న డ్రైనేజీలో వేయడంతో భరించలేని దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టుపక్కల వారికి ఇబ్బంది లేకుండా చూడాలని హోటల్ యాజమాన్యానికి, నగరపాలక పారిశుధ్య విభాగం అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు.

హోటల్ యాజమాన్యం ఇచ్చే మాముళ్లు తీసుకుని నగరపాలక సంస్థ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. డ్రైనేజీ సైతం పూడ్చివేసేలా చెత్తా చెదారం వేస్తున్నా పారిశుధ్య విభాగం ఉద్యోగులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. హోటల్ పొయ్యిలో వాడే బూడిదను రోడ్డుపై కుప్పలుగా వేయడంతో గాలికి ఇళ్లలోకి చేరి అనారోగ్యాల పాలవ్వాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇప్పటికైనా నగరపాలకసంస్థ అధికారులు స్పందించి హోటల్ యాజమన్యానికి చుట్టుపక్కల వారికి ఇబ్బందులు తలెత్తెకుండా చెత్త డబ్బాలను అమర్చేలా చూడాలని, బూడిద బస్తాలను బూడిద గాలికి ఎగరకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పేదల ఇళ్ల సమస్యను పరిష్కరించాలి

ఒంగోలు టౌన్:

నగరంలోని పేదల ఇళ్ల సమస్యలను ప్రభుత్వం చిత్తశుద్ధితో పరిష్కరించాలని సీపీఎం నగర కార్యదర్శి జీవీ కొండారెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సోమవారం జరిగిన సీపీఎం నగర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటినా నగరంలో ఒక్క పేదవానికి ఇంటి స్థలం ఇవ్వలేదన్నారు. ఇప్పటివరకు 4700 ఇళ్లు మంజూరైనా ఒక్కటి కూడా గ్రౌండింగ్ కాలేదన్నారు. జన్మభూమి కమిటీలు, వీఐపీల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇళ్లు నిర్మించకుంటే ఆందోళనా కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో సీపీఎం నగర నాయకులు జి. రమేష్, దామా శ్రీనివాసులు, మార్నెళ్ల సుబ్బారావు, ఏ శ్రీనివాసులు, ఎస్ శ్రీనివాసరావు, యూ కోటేశ్వరరావు, కె రమాదేవి, సీహెచ్ రమాదేవి పాల్గొన్నారు.

6 నుంచి రాఘవేంద్రస్వామి ఆరాధనా మహోత్సవాలు

ఒంగోలు కల్చరల్:

స్థానిక సంతపేటలోని రాఘవేంద్ర స్వామి ఆలయంలో 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మంత్రాలయ రాఘవేంద్రస్వామి 436వ ఆరాధనోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు సోమవారం తెలిపారు. 6వ తేదీ ఆదివారం సాయంత్రం గణపతి పూజ, గోపూజ. ధ్వజారోహణం, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన జరుగుతుంది. 8వ తేదీ మంగళవారం రాఘవేంద్ర స్తోత్ర పారాయణ, విష్ణుసహస్రనామ పారాయణ, పద్మావతి శ్రీనివాస కల్యాణం, శినీప్రియ కూచిపూడి నృత్యనికేతన్ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహిస్తారు. 9వ తేదీ బుధవారం రాఘవేంద్రస్వామికి ఆవు పాలతో అభిషేకం, హనుమాన్ చాలీసా పారాయణ, అన్నమాచార్య సంకీర్తనల ఆలాపన జరుగుతాయి. 10వ తేదీ గురువారం రాఘవేంద్రస్వామికి మహా పంచామృత అభిషేకం, హరికథా గానం, భక్తులకు అన్నదానం నిర్వహిస్తారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని రాఘవేంద్రస్వామి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు చింతపల్లి గోపీచంద్ కోరారు.

ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు నిషేధించాలి

– జెడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు

ఒంగోలు సెంట్రల్ : ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు నిషేధించాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు అన్నారు. పర్యావరణ, పరిరక్షణలో భాగంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ ఒంగోలు సిటిజన్స్ ఆధ్వర్యంలో స్థానిక లాయర్‌పేట రైతుబజార్ వద్ద సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెడ్పీ పాఠశాలల్లో ప్లాస్టిక్ సంచులు, ప్లేట్లు నిషేధించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం కాటన్ సంచులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బి. శ్రీనివాసరావు, ఈ సుధాకర్‌రెడ్డి, మాంటిస్సోరి ప్రకాష్, కూరపాటి రమేష్, డీవీ రాఘవయ్య, పి. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి వ్యర్థాలను విచ్చలవిడిగా వేయడం సరికాదు

ఒంగోలు టూటౌన్ : వ్యాధుల నివారణలో తొలగించిన శరీర భాగాలు, వినియోగించిన సూదులు, వేస్ట్ జీవ వ్యర్థాలను సాంకేతిక విధానం ప్రకారం నిర్వీర్యం చేయకుండా ఎక్కడపడితే అక్కడ వేయడం సరికాదని వాలంటీర్ ఎన్విరాన్‌మెంటల్ ఆర్గనైజషన్ చైర్మన్ జి. వీరభద్రాచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోగాలను నివారించేందుకు డాక్టర్ పట్టా తీసుకున్న డాక్టర్లు జీవ వ్యర్థాల వల్ల రోగాలు వ్యాప్తి చెందుతాయని ఆలోచించకపోవడం దారుణమన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు సైతం మున్సిపాల్, పంచాయతీల డస్ట్‌బిన్‌లలో వేస్తూ మరిన్ని రోగాల వ్యాప్తి కారకులవుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ విషయంపై జిల్లా ఆరోగ్యశాఖ అధికారులు విచారించి .. మొత్తం పరిస్థితిని చక్కదిద్దాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు.

పోలీసులకు ఘన సన్మానం



సిబ్బందిని సన్మానిస్తున్న ఎస్పీ సత్య ఏసుబాబు, ఇతర అధికారులు



పోలీస్ వాహనాల్లో సిబ్బందిని పంపిస్తున్న అధికారులు

ఒంగోలు సబర్బన్: ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు, సిబ్బందిని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పోలీస్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో నలుగురు అధికారులకు, సిబ్బందిని సన్మానించారు. ఎస్పీ బి.సత్య ఏసుబాబు ఆధ్వర్యంలో తాలూకా ఎస్సై పి.వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది ఎన్.వీరాంజనేయులు, ఎం.వెంకటయ్య, షేక్ హుస్సేన్ సాహెబ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏళ్ల తరబడి పోలీస్ శాఖకు సేవలందించిన వారంతా శేష జీవితంతో సుఖంగా గడపాలని ఆకాంక్షించారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన వారిని పోలీస్ వాహనాల్లో వారి స్వగ్రామాలకు గౌరవంగా సాగనంపారు. కార్యక్రమంలో ఏఎస్పీ ఏబీటీఎస్.ఉదయరాణి, ఎస్‌బీ డీఎస్పీ ఉప్పుటూరి నాగరాజు, పోలీస్ అధికారుల సంఘ జిల్లా అధ్యక్షుడు నర్రా వెంకటరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్. రామనాథం, ఆర్‌ఐలు అంకమ్మరావు, మనోహర్, ఐజాక్, ఏఎస్సై సీహెచ్ ప్రభాకర్, ఎం.మాధవి, హోంగార్డుల సంఘ జిల్లా అధ్యక్షుడు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు బయోమెట్రిక్ హాజరు వేయాలి

ఒంగోలు సెంట్రల్ : చంద్రన్న సంచార చికిత్స వైద్యులు తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. యాస్మిన్ అన్నారు. స్థానిక ఎన్జీఓ హోంలో సోమవారం చంద్రన్న సంచార చికిత్స వైద్యాధికారుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి చంద్రన్న సంచార చికిత్స జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ సోనార్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా 9 నెలల వయస్సు ఉన్న పిల్లల నుంచి 15 ఏళ్ల పిల్లల వరకు వేయించాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం | మంగళవారం | ఆగస్టు | 1 | 2017 సాక్షి

బదిలీ ఉత్తర్వులు వెబ్‌సైట్‌లో సిద్ధం

- ఎస్‌జీటీ మినహా మిగతావన్నీ పూర్తి
- బదిలీ ఉత్తర్వుల జారీలో ప్రకాశం విద్యాశాఖకు ప్రశంసలు
- నేడు 1801 నుంచి 2800 వరకు కౌన్సెలింగ్

ఒంగోలు:

సెకండరీ గ్రేడ్ టీచర్లు మినహా బదిలీ ఉత్తర్వులు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వెబ్‌సైట్‌లో సిద్ధంగా ఉంచారు. సోమవారం మధ్యాహ్నం వరకు కేవలం ప్రొసీడింగ్స్ మాత్రమే డౌన్‌లోడ్ అవుతుండగా మధ్యాహ్నం తరువాత బదిలీ అయిన ఉపాధ్యాయుల ఉత్తర్వులు కూడా వెబ్‌సైట్‌లో ఉంచారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఉత్తర్వులను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావడంలో ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారితోపాటు వారి టీం కృషి ప్రశంసనీయమంటూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ పేర్కొంటూ ఎంఈఓకు ఒక మెసేజ్ ద్వారా అభినందనలు తెలిపారు. మొత్తంగా సోమవారం నాటికి 5300 మంది ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తి చేశారు.

స్పౌజ్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్న కౌన్సెలింగ్ కమిటీ

స్పౌజ్‌కు సంబంధించిన విషయాలలో కౌన్సెలింగ్ కమిటీ కఠినంగానే వ్యవహరిస్తుంది. సోమవారం ఉదయం 6 గంటలకే ఉపాధ్యాయుల కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభించారు. 1001 నుంచి మధ్యాహ్నం 1.30 గంటలకు 400 మంది ఉపాధ్యాయుల కౌన్సెలింగ్ పూర్తి చేశారు. మిగతా 400 మంది కౌన్సెలింగ్ మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభించారు. ఈ క్రమంలో లింగసముద్రం మండలంలో పనిచేస్తున్న ఒక మహిళా ఉపాధ్యాయురాలు స్పౌజ్ కోటాలో పాయింట్లు పొంది నలదలపూర్ స్థానాన్ని కోరుకుంది. ఈ విషయం యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘ నేతల దృష్టికి వెళ్లింది. దీంతో యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వీరాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డిలు ఇద్దరూ డీఈఓ వద్దకు వచ్చి అభ్యంతరం వ్యక్తం చేశారు. నలదలపూర్‌ను కోరుకున్న ఉపాధ్యాయురాలి భర్త రామచంద్రాపురంలో పనిచేస్తున్నారని, రామచంద్రాపురంలోని పాఠశాలలో ఖాళీ ఉందన్నారు. ప్రస్తుతం గంట సేపటి తరువాత తాము అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా ఇంకా ఆ స్థానం అలాగే ఉన్నందున తక్షణమే ఆ ఉపాధ్యాయురాలు కోరుకున్న స్థానాన్ని రద్దు చేసి ఆమెను రామచంద్రాపురానికి పంపాలంటూ విజ్ఞప్తి చేశారు. దీనిపై డీఈఓ వెంటనే పరిశీలించి లింగసముద్రం ఎంఈఓను కూడా పిలిపించి మాట్లాడారు. అనంతరం స్పౌజ్ పాయింట్లతో నలదలపూర్‌ను కోరుకున్న ఉపాధ్యాయురాలి ఉత్తర్వును రద్దుచేసి ఆమెను రామచంద్రాపురం పాఠశాలకు పంపిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మొత్తం 677 మంది స్పౌజ్ కోటా కింద దరఖాస్తు చేసుకోగా ఇంకా 155 మంది ఉపాధ్యాయులు మంగళవారం నుంచి గురువారం వరకు జరిగే కౌన్సెలింగ్‌లో హాజరు కానున్నారు.

నేడు 1801 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం: సోమవారం వరకు 1800 మంది ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ ముగించిన విద్యాశాఖ మంగళవారం వెయ్యి మంది తెలుగు మీడియం సెకండరీ గ్రేడ్‌టీ చర్లకు , వారితోపాటు ఉర్దూ మీడియం ఎస్‌జీటీలకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. ఉదయం 6 నుంచే కౌన్సెలింగ్ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. మధ్యాహ్నం సమయానికి 2300 మంది వరకు ఉపాధ్యాయులు కౌన్సెలింగ్ పూర్తిచేస్తామని, అనంతరం 2301 నుంచి 2800 వరకు మధ్యాహ్నం నుంచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. ఉదయం 6 గంటలకే ఉర్దూ మీడియంలోని ఉపాధ్యాయులకు కూడా సమాంతరంగా కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. మొత్తం 4870 మంది ఉపాధ్యాయులు బదిలీల కోసం దరఖాస్తు చేసుకోగా ఇంకా 1930 మంది ఉపాధ్యాయులకు బుధ, గురువారాల్లో కౌన్సెలింగ్ నిర్వహించడం ద్వారా పూర్తిచేయాలని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్ర లేదా శనివారాల్లో సెకండరీ గ్రేడ్ టీచర్ల బదిలీ ఉత్తర్వులను పాఠశాల విద్యాశాఖ సీఎస్ఈ వెబ్‌సైట్‌లో ఉంచే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

50 శాతం ఉపాధ్యాయులు తప్పనిసరి

జిల్లాలోని కొన్ని పాఠశాలల్లో దాదాపు 80 నుంచి 90 శాతం మంది ఉపాధ్యాయులు కూడా బదిలీ అయ్యారు. వారందరు రిలీవ్ అయితే వారం రోజులలోపు తాము నూతనంగా కోరుకున్న పాఠశాలల్లో విధుల్లో చేరాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో పాఠశాలలో ఉపాధ్యాయులను బదిలీ చేసేటపుడు ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా 50 శాతం మంది ఉపాధ్యాయులకు మించకుండా అంటే 50 శాతం మంది ఉపాధ్యాయులు తప్పనిసరిగా పాఠశాలలో పనిచేస్తుండాలని నిబంధన విధించారు. దీని ప్రకారం ఒక పాఠశాలలో పది మంది ఉపాధ్యాయులు ఉండి అందులో 8 మంది ఉపాధ్యాయులు బదిలీ అవుతుంటే తాజాగా బదిలీ ఉత్తర్వులు అందుకున్నవారిలో ప్రస్తుతం ఐదుగురికి మించి బదిలీ చేయరాదు. రిలీవ్ అయిన వారి ప్లేస్‌లో ఆ పాఠశాలను కోరుకున్న ఉపాధ్యాయులు వచ్చి జాయిన్ అయ్యే క్రమాన్ని బట్టి తరువాత వారిని కూడా రిలీవ్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

భూమి కోల్పోతే రైతు ఎలా బతకాలి?

- అనంతపురం – అమరావతి హైవే భూసేకరణ నిలిపివేయాలి
- కలెక్టరేట్ వద్ద రైతుల ధర్నా


మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు

ఒంగోలు టౌన్: 'తాత ముత్తాతల నుంచి రైతులకు భూమి ఆస్తిగా వచ్చింది. ఆ భూమిపై రైతులు ఆధారపడి వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కన్ను ఆ భూములపై పడింది. అనంతపురం – అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే పేరుతో రైతులను భూముల నుంచి బలవంతంగా వెళ్లగొడుతున్నారు. రైతును రైతుగా బతకనిచే పరిస్థితి లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. భూములు కోల్పోతే రైతులు ఎలా బతకాలి' అని సీపీఎం జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనంతపురం – అమరావతి కోసం భూసేకరణ నిలిపివేయాలని కోరుతూ గిద్దలూరు, మార్కాపురం, దర్శి, అద్దంకి నియోజకవర్గాలకు చెందిన రైతులు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పూనాటి మాట్లాడుతూ ఎక్స్‌ప్రెస్ హైవే భూసేకరణ వల్ల జిల్లాలో ఐదువేల మంధి రైతులు భూములు కోల్పోయే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. భూమి ద్వారా వ్యాపారం చేసేందుకే చంద్రబాబు భూసేకరణ చేస్తున్నారని ధ్వజమెత్తారు. రోడ్డు పక్కన స్థలానికి డిమాండ్ వచ్చినప్పుడు రైతులు అమ్ముకునేందుకు వీలులేకుండా ప్రభుత్వమే ఆ స్థలాన్ని తీసుకుంటుందన్నారు. అందులో భాగంగానే 212 మీటర్ల వెడల్పు రోడ్డు కావాలంటూ భూమిని సేకరించే ప్రయత్నం చేస్తోందన్నారు. రోడ్డు పక్కన పెద్ద వ్యాపారాలు పెట్టుకుంటామంటే వారికి స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుగానే సేకరిస్తుందన్నారు. రైతులను, వ్యవసాయాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వారిని భూముల నుండి వెళ్లగొడుతుందని మండిపడ్డారు. ఆసియాలోనే 212 మీటర్ల వెడల్పులో రోడ్డు లేదని, చంద్రబాబు చరిత్ర సృష్టించాలనుకుంటే నష్టపోతున్న మిర్చి రైతులను ఆదుకోవాలని, నీరు లేక పంటలు ఎండి ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులకు అండగా నిలవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటికే నాలుగు లైన్ల రహదారి ఉందని, ప్రభుత్వం దానిని విస్తరించుకోకుండా రైతుల భూములపై కన్ను వేయడం దారుణమన్నారు. చంద్రబాబు రోడ్డును వేయడం మానుకుంటే రైతులు గౌరవంగా బతుకుతారని, మొండిగా రోడ్డు వేసేందుకు వస్తే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

నాలుగు రెట్లు అధికంగా మార్కెట్ ధర ఇవ్వాలి

రైతుల భూమి కావాలంటే 2013 భూసేకరణ చట్టం ప్రకార, నాలుగు రెట్లు అధికంగా మార్కెట్ ధర ఇవ్వాలని, సంబంధిత రైతులకు రోడ్డు వెంబడే భూమి ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకట్రావిఎరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం రైతులతో వ్యాపారం చేస్తోందని విమర్శించారు. అమరావతిలో భూమిని సేకరించి ఆ భూములతో వ్యాపారం చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల్లో డబ్బుల కోసం భూములు సేకరిస్తుందన్నారు. భూములు కోల్పోతున్న రైతులు కూలీలుగా మారి కుటుంబాలను కూడా పోషించుకోలేని దుస్థితిలో ఉంటున్నారన్నారు. వెలుగొండ ప్రాజెక్టు కోసం రూ. వెయ్యి కోట్లు కేటాయిస్తే సరిపోతుందని, ప్రభుత్వం కేటాయించకుండా ప్రకటనలతో సరిపుచ్చుతుందని విమర్శించారు. ధర్నాలో సీపీఎం నాయకులు పీవీ శేషయ్య, టీ ఆవులయ్య, దాసరరెడ్డి, సీహెచ్ గంగయ్య, డీ సోమయ్య, వెల్లంపల్లి ఆంజనేయులు, జీవీ కొండారెడ్డి పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఈదా సుధాకరరెడ్డి ధర్నాను సందర్శించి రైతులకు సంఘీభావం ప్రకటించారు.

జిల్లాలో వర్షపాతం

ఒంగోలు టౌన్: జిల్లాలో సోమవారం 3.9 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. ప్రాంతాలవారీగా నమోదైన వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. త్రిపురాంతకం 27.8, కందుకూరు 27.4, సీఎస్‌పురం 18.4, టంగుటూరు 16.0, సింగరాయకొండ 16.0, జరుగుమల్లి 15.6, కొరిశపాడు 13.8, మద్దిపాడు 12.6, ఒంగోలు 11.8, ఉలవపాడు 7.4, కొత్తపట్నం 7.0, కొండపి 6.2, చినగంజాం 5.4, జే పంగులూరు 4.8, నాగులుప్పలపాడు 4.6, అద్దంకి 3.6, యద్దనపూడి 3.0, పొన్నలూరు 2.4, వెలిగండ్ల 2.2, తాళ్లూరు 2.2, చీరాల 2.0, దోర్నాల 1.8, చీమకుర్తి 1.6, వేటపాలెం 1.6, పామూరు 1.4, తర్లుపాడులో 1.0మిల్లీమీటర్ల వర్షం కురిసింది. జూలై నెలలో 89.7 మిల్లీమీటర్ల సగటు వర్షానికిగాను ఇప్పటివరకు 67.4 మిల్లీమీటర్లు నమోదైంది.

ఏబీవీపీ కలెక్టరేట్ ముట్టడి

వసతిగృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలంటూ ఆందోళన



కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులు

ఒంగోలు టౌన్: జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏబీవీపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సురేంద్ర మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా ఇంతవరకు జిల్లా అధికారులు వాటిని సందర్శించకపోవడం దారుణమన్నారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలన్న ఆలోచన అధికారులకు లేకుండా పోయిందని విమర్శించారు. రేషనలైజేషన్ పేరుతో ఉన్న వసతి గృహాలను ఎత్తివేసి అందులో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం విద్య అందకుండా చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వసతి గృహాల్లోని విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలన్నారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు క్రమం తప్పకుండా ప్రతినెలా వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. వసతి గృహాలకు సంబంధించిన వార్డెన్లు విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా వసతి గృహం ఏర్పాటు చేయాలన్నారు. ఏబీవీపీ జిల్లా సంఘటన కార్యదర్శి హనుమంతు, నాయకులు శ్రీకాంత్, సాయితేజ, మూర్తి, సాయి, నాగార్జున, వినయ్, శివ, రాఘవ, కిషోర్, బాలు, మురళి, వైష్ణవి, వీరేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ముట్టడి అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

లైసెన్స్‌డ్ చాకిరీ!

ఇంటికో ఉద్యోగం..లేకుంటే నిరుద్యోగ భృతి ఇస్తామని అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం.. ఇప్పుడు ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టడం ప్రారంభించింది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొన్ని శాఖల్లో ఉన్న తాత్కాలిక ఉద్యోగులను మాత్రం ప్రభుత్వం యథాతదంగా కొనసాగిస్తోంది. కాంట్రాక్ట్ ఉద్యోగుల పేరుతో వారికి నామమాత్రం జీతాలతో సరిపెడుతోంది. లైసెన్స్‌డ్ సర్వేయర్ల పరిస్థితి మరింత దారుణంగా ఉంది.

– యర్రగొండపాలెం

- అర్ధాకలితో లైసెన్స్‌డ్ సర్వేయర్ల కుటుంబాలు
- రైతుల నుంచి లంచాల వసూలుకు ప్రభుత్వం ప్రోత్సాహం
- అధికారుల చీదరింపులు.. ఆరోపణవస్తే తొలగింపు గ్యారంటీ
- కష్టపడి సంపాదించుకున్న లైసెన్సు కాపాడుకునేందుకు తప్పని పాట్లు
- ఉద్యోగాన్ని క్రమబద్ధీకరిస్తారన్న ఆశతో వెట్టిచాకిరీ చేస్తున్న లైసెన్స్‌డ్ సర్వేయర్లు

వెట్టిచాకిరీ

రెవెన్యూ శాఖలో సర్వేయర్ విభాగం కీలకమైంది. భూములు కొలతలు వేయడం, గ్రామాల్లో గొడవలు జరగకుండా సరిహద్దు వివాదాలు కొలతల ద్వారా పరిష్కరించడం సర్వేయర్లపని. పంట పొలాలే కాకుండా శ్మశాన వాటికలు, గ్రామ కంఠాలు, దేవాలయ భూములు, ప్రభుత్వ భూములు, ఇంటి స్థలాలు వంటి వాటి సరిహద్దులు గుర్తించి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు వీరు రక్షణ కల్పిస్తుంటారు. అటువంటి కీలక ఉద్యోగంలో ఉన్న సర్వేయర్లను లైసెన్స్‌డ్ సర్వేయర్ల పేరుతో కనీస భృతి ఇవ్వకుండా ప్రభుత్వం వారితో వెట్టిచాకిరీ చేయించుకుంటోంది. జీత భత్యం లేని ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న వీరికి బదిలీలు మాత్రం ఉచితం.

జిల్లాలోని 56 మండలాల్లో 46 మంది రెగ్యులర్ సర్వేయర్లు ఉన్నారు. మిగిలిన 10 మండలాల్లో రెగ్యులర్ సర్వేయర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీరితో పాటు 250 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు పనిచేస్తున్నారు. ఈ లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ప్రభుత్వం ఎటువంటి భృతి ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయించుకుంటోంది. లైసెన్స్‌డ్ సర్వేయర్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి జిల్లా కేంద్రంలో శిక్షణ ఇస్తారు. శిక్షణ పూర్తయిన వీరికి ఆ శాఖ కమిషనర్ 3 ఏళ్లకు లైసెన్స్ ఇస్తారు. వీరికి మండలాలను జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కేటాయిస్తారు. వీరికి ఇచ్చిన ఉత్తర్వుల్లోనే వారి పనికి తగిన వేతనం ఎలా ఉంటుందనే విషయాలు నమోదై ఉంటాయి.



జీతాలు చెల్లించాలి

అమరావతి–అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే పనులకు కూడా లైసెన్స్‌డ్ సర్వేయర్లను వినియోగించుకుంటున్నారు. ఇప్పటి వరకూ మాకు ఎటువంటి ఖర్చులు ప్రభుత్వం చెల్లించ లేదు. కనీసం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగానైనా గుర్తించి జీతాలు చెల్లించాలి. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం లైసెన్స్‌డ్ సర్వేయర్లకు నెలకు రూ.12 వేలు చొప్పున జీతాలు ఇచ్చేందుకు నిర్ణయించింది. ఆ విధంగా మాకు కూడా నెలకు రూ.16 వేలు చొప్పున జీతాలు చెల్లించాలి.

– సీహెచ్ ఫణికుమార్, లైసెన్స్‌డ్ సర్వేయర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి

ఎకరాకు 50 రూపాయలు

ప్రభుత్వం నిబంధనల ప్రకారం లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఎకరాకు 50 రూపాయలు చొప్పున రైతుల నుంచి వసూలు చేసుకోవాలి. 10 ఎకరాలు దాటిన తర్వాత ఎకరాకు 100 రూపాయలు చొప్పున వసూలు చేసుకోవచ్చు. ప్రభుత్వ పరంగా చేసే సర్వేలకు డబ్బులు ఎవరు చెల్లిస్తారనేది ఆ నిబంధనలో లేదు. వీరు ప్రభుత్వ భూములు, జాతీయ రహదారుల హద్దులు సర్వే చేస్తే కనీసం ఆ రోజు భోజన ఖర్చులు కూడా ఎవరూ ఇవ్వరు. ఎవరైనా వీరిపై ఫిర్యాదు చేస్తే వెంటనే వారిని ఉద్యోగం నుంచి తొలగించేందుకు అధికారులు సిద్ధంగా ఉంటారు. ఈ నేపథ్యంలో లైసెన్స్‌డ్ సర్వేయర్లంతా గతంలో జాయింట్ కలెక్టర్‌ను సంప్రదించి తమ గోడు వెళ్లబోసుకున్నారు. మీ సేవ ద్వారా పరిష్కారమైన భూములకు ఎకరాకు 500 రూపాయలు చొప్పున ఇస్తామని జేసీ హామీ ఇచ్చారు. ఆ మేరకు లైసెన్స్‌డ్ సర్వేయర్ల నుంచి బ్యాంకు ఖాతాలు, ఆధార్ నంబర్లు తీసుకున్నారు. ఇప్పటి వరకూ ఆ విధానం అమలులోకి రాకపోవడం గమనార్హం.

తప్పని బదిలీలు

ప్రభుత్వ పరంగా భూములు కొలతలు వేసేందుకు వీరిని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి బదిలీ చేస్తుంటారు. ఇటీవల జాతీయ రహదారుల విస్తీర్ణం ముమ్మరం కావడంతో ఆయా ప్రాంతాలకు లైసెన్స్‌డ్ సర్వేయర్లను బదిలీ చేస్తున్నారు. అక్కడికి వెళ్లి సర్వే చేసిన భూములకు ఎటువంటి పారితోషికం చెల్లించరు. దొనకొండ మండలంలో 25 వేల ఎకరాల భూముల కొలతలకు 11 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను వినియోగించుకున్నారు. ఆ భూములు సర్వే చేసేందుకు దాదాపు 2 నెలల సమయం పట్టింది. కనీస వేతనం కూడా ఇవ్వలేదు. రెండు నెలల పనికి రూ.29 వేలు చొప్పున చెల్లించారు. ఈ నిధులు ఎక్కడి నుంచి వచ్చాయో ఎవరికి అర్థంగాని ప్రశ్న.


గురుకుల విద్యార్థినికి పాముకాటు



చికిత్స పొందుతున్న దేవి

కొండపి : స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో ఓ విద్యార్థిని సోమవారం రాత్రి పాము కాటుకు గురైంది. భోజనం చేసేందుకు వంటశాలకు వెళ్లి వస్తున్న విద్యార్థినిని పాము కరిచినట్లు 108 సిబ్బంది తెలిపారు. పదో తరగతి చదువుతున్న ఉలవపాడు మండలం బల్లికూరపాడుకు చెందిన బల్లికూర దేవి భోజనం తిని వస్తుండగా ఎడమకాలుపై పాము కాటేసింది. ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కు తరలించినట్లు 108 ఈఎంటీ గోపాల్ తెలిపారు. ప్రిన్సిపాల్ ఈసీ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగు టీచర్లు వై.సత్యవాణి, ఎం.కోటేశ్వరమ్మలు బాలికకు దగ్గరుండి చికిత్స చేయిస్తున్నారు. బాలికను వైద్యులు అబ్జర్వేషన్‌లో ఉంచినట్లు హౌస్ టీచర్ సత్యవాణి తెలిపారు.

రైల్వేలైన్‌పై యువకుడి అనుమానాస్పద మృతి



రైల్వేలైన్‌పై గుర్తు తెలియని మృతదేహం

ఒంగోలు క్రైం : ఒంగోలు–పెళ్లూరు మధ్యలో రైల్వే లైన్‌పై యువకుడు సోమవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. శరీరం నుంచి తల వేరైంది. మృతుడికి సుమారు 25 నుంచి 30 ఏళ్లలోపు ఉండొచ్చని రైల్వే జీఆర్‌పీ పోలీసులు భావిసున్నారు. మృతుడికి సంబంధించిన వివరాలు లభ్యం కాలేదు. అతడి జేబులో మాత్రం సోమవారం పెదారికట్ల నుంచి ఒంగోలు వచ్చినట్లు ఆర్టీసీ బస్సు టిక్కెట్ ఉంది. కనిగిరికి చెందిన ఆర్టీసీ బస్సులో ఉదయం 10.34 గంటలకు టికెట్ తీసుకున్నట్లు ఉంది. జీఆర్‌పీ ఎస్‌ఐ టి.రమణయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని యువకుడి మృతి



గుర్తు తెలియని మృతదేహం

ఒంగోలు క్రైం : ఒంగోలు నగరంలోని 60 అడుగుల రోడ్డులో సోమవారం గుర్తు తెలియని యువకుడు మృతి చెందాడు. రోడ్డు ప్రారంభంలోని మద్యం దుకాణం సమీపంలో మృతి చెందిన వ్యక్తికి సుమారు 35 ఏళ్లు ఉండొచ్చని ఒంగోలు తాలూకా పోలీసులు భావిస్తున్నారు. తొలుత స్పృహ కోల్పోయి ఉన్న వ్యక్తి సమాచారాన్ని స్థానికులు 108 అంబులెన్స్‌కు ఇచ్చారు. అంబులెన్స్ సిబ్బంది అతడిని రిమ్స్‌కు తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. ఆరోగ్యం క్షీణించి ఉన్న అతని ఎడమ ఛాతీపై 'అమ్మ' అని పచ్చబొట్టు కూడా ఉంది. సమాచారం తెలుసుకున్న తాలూకా ఎస్‌ఐ సురేష్ తన సిబ్బందితో రిమ్స్‌కు చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించారు. అతని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని ఎస్‌ఐ సురేష్ పేర్కొన్నారు. మృతుడి సమాచారం తెలిసిన వారు ఒంగోలు తాలూకా సీఐ గంగా వెంకటేశ్వర్లు 94406 27122, ఎస్‌ఐ సురేష్ 95425 56368 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

ఆటోను ఢీకొన్న గుర్తుతెలియని వాహనం

ఒకరు మృతి.. ఇద్దరికి తీవ్రగాయాలు

వరికుంటపాడు : దైవదర్శనం కోసం ఆటోలో వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన మండలంలోని తిమ్మారెడ్డిపల్లి సమీపంలో ఆదివారం రాత్రి జరిగింది. వివరాలు.. ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం సుంకిరెడ్డిపల్లికి చెందిన నీలం మాల్యాద్రి, ఎన్.కామేశ్వరరావు, నూతలపాటి గోవర్ధనమ్మలు ఆటోలో కడప జిల్లా బ్రహ్మంగారిమఠం బయల్దేరారు. తిమ్మారెడ్డిపల్లి సమీపంలో ఆటోను వెనకగా గుర్తుతెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. ఈ ఘటనలో గోవర్ధనమ్మ (40) అక్కడికక్కడే మృతి చెందింది. నీలం మాల్యాద్రికి కాలు విరగ్గా, కామేశ్వరరావుకు తలకు బలమైన గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో చికిత్స కోసం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించారు. మహిళ మృతదేహాన్ని నర్రవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి పోస్టుమార్టం చేశారు. వరికుంటపాడు ఎస్‌ఐ ముత్యాలరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్మీ జవాన్‌ను బలిగొన్న గుండెపోటు



షేక్ రఫీ (ఫైల్)

గౌతవరం (రాచర్ల) : విధి నిర్వహణలో ఉన్న ఆర్మీ జవాన్ గుండెపోటుతో మృతి చెందాడు. వివరాలు.. మండలంలోని గౌతవరం గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ షేక్ రఫీ (41) రాజస్థాన్‌లోని కోట ప్రదేశంలో విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం ఉదయం 6 గంటల సమయంలో రఫీ తన నివాసం నుంచి బయటకు వెళ్తుండగా గుండెపోటు వచ్చి అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని స్వగ్రామం గౌతవరం తీసుకొస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడికి ఇద్దరు కూమార్తెలు, కూమారుడు ఉన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం



మృదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్‌ఐ

అద్దంకి : గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. ఈ సంఘటన మండలంలోని చక్రాయపాలెం సమీపంలో బ్రిడ్జి కింద సోమవారం వెలుగు చూసింది. సీఐ హైమారావు, ఎస్‌ఐ సుబ్బరాజు సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. సుమారు 20 రోజుల క్రితం మహిళ మృతదేహాన్ని గోతంలో కట్టి తీసుకొచ్చి ఇక్కడ వేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. చేతులు తాడుతో కట్టేసి ఉన్నాయి. మృతదేహం పూర్తిగా చీకిపోయి ఉంది. చీర, పట్టీలు, మెట్టెలు కనిపిస్తున్నాయి. ఎక్కడో ఆమెను హతమార్చి మృతదేహాన్ని గోతంలో కట్టి తెచ్చి ఇక్కడ వేసి ఉండొచ్చని అనుమనిస్తున్నారు. ఆ కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఉసురు తీసిన విద్యుదాఘాతం

ఒంగోలు క్రైం :

స్థానిక కలెక్టర్ బంగ్లా ఎదురుగా ఉన్న హెచ్‌సీఎం కాంపౌండ్‌లో విద్యుదాఘాతానికి గురై గర్భిణి మృతి చెందింది. వివరాలు.. స్థానికంగా నివాసం ఉండే నూకతోటి లక్ష్మి(20) ఐదు నెలల గర్భిణి. మధ్యాహ్నం దుస్తులు ఉతికి ఆరేస్తోంది. తడి దుస్తులు కావడంతో జీఐ వైర్‌కు విద్యుత్ సరఫరా వచ్చింది. అది తెలియని లక్ష్మి ఉతికిన దుస్తులు జీఐ వైర్‌పై ఆరేస్తుండగా విద్యుదాఘాతానికి గురై కిందపడిపోయింది. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను సమీపంలోని ప్రైవేటు వైద్యశాలలో చేర్పించారు.

వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందిందని నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని రిమ్స్ మార్చురీకి తరలించారు. ప్రమాదంపై ఒంగోలు టూటౌన్ సీఐ పి.దేవప్రభాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బ్యాంక్ లాకర్ కీ మిస్సయిందా..! అయితే ఇలా

సాక్షి, ఒంగోలు : ఆన్‌లైన్ లావాదేవీలు పెరుగుతుండటంతో సామాన్యులు సైతం బ్యాంకింగ్ సేవలపై దృష్టి పెడుతున్నారు. ఈ నేపథ్యంలో విలువైన వస్తువులు, పత్రాలు దాచుకోవడానికి చాలామంది బ్యాంకులనే ఆశ్రయిస్తున్నారు. ఆభరణాలు, విలువైన వస్తువులు లాకర్ సౌకర్యం ఉన్న బ్యాంకుల్లోనే దాచుకుంటున్నారు. సాధారణంగా ఖాతాదారులకు బ్యాంకు లాకర్ కేటాయించిన సందర్భంలోనే బ్యాంకు అధికారులు ఆ లాకర్ వినియోగించుకోవడానికి తాళం చెవిని ఇస్తారు. మరో తాళం బ్యాంక్ అకౌంటెంట్/బ్యాంక్ మేనేజర్ వద్ద ఉంటుంది. ఈ రెండు తాళం చెవులు ఉంటేనే తప్ప లాకర్ ఓపెన్ కాదు. అయితే బ్యాంక్ అధికారులు మీకు ఇచ్చిన తాళం మిస్ అయితే, కొత్త తాళం చెవి కోసం ఏం చేయాలో తెలుసుకుందాం.

ఖాతాదారుడిదే బాధ్యత

బ్యాంకు లాకర్‌లో ఉండే వస్తువులను క్రమ పద్ధతిలో పెట్టుకోవడం, లాకర్ తాళం చెవిని జాగ్రత్తగా భద్రపరుచుకోవడం ఖాతాదారుడి బాధ్యతే అని బ్యాంక్ అధికారులు అంటున్నారు. మీ పొరపాటు వల్ల లాకర్ తాళం పోయినపుడు, లాకర్‌లోని వస్తువులు పోతే అందుకు సంబంధించి బ్యాంక్ సిబ్బంది ఎలాంటి బాధ్యత తీసుకోరు. లాకర్ కేటాయింపునకు సంబంధించిన ఒప్పంద పత్రాల్లోనే ఈ విషయం స్పష్టంగా ఉంటుంది.

లాకర్ బుక్‌లో సంతకం

లాకర్ ఓపెన్ చేసే ప్రతిసారి ఖాతాదారుడు బ్యాంక్ లాకర్ బుక్‌లో సంతకం తప్పనిసరిగా చేయాలి. ఆ తర్వాత బ్యాంక్ సిబ్బంది వచ్చి లాకర్ గదిలోకి తీసుకెళ్లి అతని దగ్గర ఉన్న తాళం చెవి, ఖాతాదారుడి వద్ద ఉన్న తాళం చెవి ఉపయోగించి లాకర్ ఓపెన్ చేస్తారు. రెండు కీలు ఉపయోగిస్తేనే లాకర్ ఓపెన్ అవుతుంది. ఒకవేళ పోయిన లాకర్ కీ ఎవరైనా తస్కరించి/దొరికిన సందర్భంలో బ్యాంక్ అధికారులు ఏమరపాటుతో ఖాతాదారుడి వివరాలు సరిగా చెక్ చేయకుండా ఓపెన్ చేస్తే, దానికి బ్యాంక్ అధికారులు ఎటువంటి బాధ్యత ఉండదు. ఒక ఖాతా లాకర్‌కు ఇద్దరు లేదా ముగ్గురు వరకూ లాకర్ తెరిచే సభ్యులుగా మాత్రమే అధికారులు అనుమతిస్తారు.

బ్యాంక్ అధికారులకు తెలియజేయాలి

ముందుగా బ్యాంక్ లాకర్ తాళం చెవి పోయిన వెంటనే ఖాతాదారులు వెంటనే తమ బ్యాంక్ బ్రాంచ్ అధికారులకు తెలియజేయాలి. దాంతో బ్యాంక్ అధికారులు ఆ లాకర్ ఎవరూ ఆపరేట్ చేయకుండా చర్యలు తీసుకుంటారు. తాళం చెవి పోయిన విషయం బ్యాంకుకు తెలియజేసేటప్పుడే మీ కీ లేదా లాకర్ నంబర్ తెలియజేయాలి.

కొత్త తాళం చెవి కోసం..

తాళం చెవి పోయిందని రాతపూరకంగా తెలియజేశాక బ్యాంకులు లాకర్‌ను తయారుచేసిన కంపెనీ ప్రతినిధిని పిలిపించి ఖాతాదారుడి సంరక్షణలో లాకర్ బ్రేక్ చేసి ఓపెన్ చేస్తారు. తర్వాత కొత్త లాకర్ తాళం చెవి ఇస్తాయి. ఇందు కోసం ఆయా బ్యాంకులు రూ.250 నుంచి రూ.1,200 వరకూ సర్వీస్ చార్జీలు లేదా జరిమానా కింద వసూలుచేస్తాయి. అలానే లాకర్ తయారుచేసిన కంపెనీ వ్యక్తి వచ్చినందుకు, లాకర్ బ్రేకింగ్, మళ్లీ కొత్తగా ఇచ్చే తాళానికి కూడా కలుపుకుంటే మొత్తం రూ.3 వేల వరకూ మరో కీ కోసం ఖర్చవుతుంది. కాబట్టి, మీ బ్యాంక్ లాకర్ కీ విషయంలో జాగ్రత్త సుమా!

లాకర్ బ్రేక్ చేసినందుకు రూ.1,150

ఎస్‌బీఐ గైడ్‌లైన్స్ ప్రకారం కీ మిస్సయిన నేపథ్యంలో ఖాతాదారుడి అభ్యర్థన మేరకు లాకర్ బ్రేక్ చేసినందుకు రూ.1,150 చెల్లించాలి. తర్వాత లాకర్ తయారుచేసిన సంబంధిత టెక్నీషియన్ వచ్చినందుకు రవాణా చార్జీలు, కొత్త లాకర్ కీ తయారుచేసి ఇచ్చినందుకు ఆయా కంపెనీ సూచించిన మొత్తం చెల్లించాల్సి ఉంటుంది, భవిష్యత్‌లో ఎస్‌బీఐ లాకర్‌లకు ఐరిష్ స్కాన్, బయోమెట్రిక్ విధానం తీసుకువచ్చేందుకు ఉన్నత అధికారులు పరిశీలిస్తున్నారు.

గిరిజన యువతులకు ఆర్థిక భరోసా..

గిరి పుత్రిక కల్యాణ పథకం

వివాహ కానుకగా రూ.50 వేలు ప్రోత్సాహకం

ఏపీ ఈ-పోస్ ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌కు అవకాశం

సాక్షి, ఒంగోలు :

గిరిజన యువతులకు వివాహం చేసుకునేందుకు ఆర్థిక భరోసాగా గిరిజన సంక్షేమ శాఖ అందిస్తున్న పథకం 'గిరి పుత్రిక కల్యాణ పథకం'. వివాహం చేసుకునే గిరిజన యువతులు ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పిస్తే, అర్హులైన వారికి ఆ శాఖ ద్వారా ప్రోత్సాహంగా రూ.50 వేలు అందజేస్తుంది. ముందుగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని, పెళ్లైన తర్వాత వివాహం జరిగినట్లు ఆధారాలు, వివరాలు తిరిగి ఆన్‌లైన్‌లో పొందుపరిస్తే 60 రోజుల్లో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అధికారులు ఈ రూ.50 వేలు నగదు ప్రోత్సాహకాన్ని ఒకే దఫాగా అందజేస్తారు.



విచారణ ఇలా :

- ఆన్‌లైన్‌లో చేసుకున్న దరఖాస్తును తహసీల్దార్ స్థానిక సిబ్బందిచే గిరిజన యువతి చిరునామా తదితర వివరాలు విచారణ చేసి ఆ రిపోర్టును తిరిగి తహసీల్దార్ జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయానికి ఆన్‌లైన్‌లో వారం రోజుల లోపు పంపిస్తారు.
- ఆన్‌లైన్‌లో సంబంధిత తహసీల్దారు పరిశీలించిన దరఖాస్తును ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి/జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి పరిశీలించి అర్హత ఉంటే సంబంధిత గిరిజన యువతికి అందుబాటులో ఉన్న బడ్జెట్ (ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు/ ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులు)ననుసరించి నేరుగా దరఖాస్తు చేసుకున్న గిరిజన యువతి బ్యాంకు ఖాతాకు ప్రోత్సాహం రూ.50 వేలను అధికారులు జమ చేస్తారు.

వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సిన ధ్రువ పత్రాలు :

- దరఖాస్తుతో పాటు యువతి, వరుడి జనన ధ్రువ పత్రం, ఆధార్ కార్డు, రేషన్‌కార్డులు దరఖాస్తుతో పాటు అప్‌లోడ్ చేయాలి. (ఎస్సెస్సీ సర్టిఫికెట్‌ను జనన ధ్రువీకరణ పత్రంగా పరిగణిస్తారు. లేని పక్షంలో మీ సేవా కేంద్రం నుంచి జనన ధ్రువీకరణ పత్రం పొందాలి)
- ఎస్టీ కమ్యూనిటీకి చెందినట్లు అధికారిక ధ్రువీకరణ పత్రం (కుల ధ్రువీకరణ పత్రం)
- పెళ్లి కుమార్తె సేవింగ్ బ్యాంక్ ఖాతా పాస్‌బుక్ ఫొటో ఉండేలా మొదటి పేజీ జిరాక్స్ కాపీ (ఖాతా నంబరు తదితర కోడ్స్ కనిపించేలా)
- వివాహ పత్రికతో పాటు గ్రామ పంచాయతీ/ చర్చి/ మసీదు/ వివాహం చేసే ఏదైనా అర్హత గల సంస్థ లేదా కార్యాలయం పలానా తేదీలో వివాహం జరిగిందని నిర్ధారిస్తూ ధ్రువపత్రం.

దరఖాస్తు విధానం

- మీ సేవాకేంద్రాల్లో గాని, స్వయంగా ఆన్‌లైన్‌లో గాని దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఆన్‌లైన్‌లో epass.apcfss.in వెబ్‌సైట్‌లో లాగిన్ అయి కనిపించే వెబ్‌సైట్ ముఖచిత్రం కింది భాగంలో 'గిరి పుత్రిక కల్యాణ పథకం' ఐమేజ్ వద్ద క్లిక్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

అర్హతలు

- దరఖాస్తు చేసుకునే యువతి ఎస్టీ సామాజిక వర్గానికి చెందినవారై ఉండాలి.
- ఆ యువతి కుటుంబం ఆంధ్రప్రదేశ్‌లో నివసిస్తూ ఉండాలి
- యువతికి 18 ఏళ్లు నిండి ఉండాలి.
- ఆమె తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలు మించరాదు.

నా భూమిని కాజేశారు

'1983లో సర్వే నం.137/2లో 4.30 ఎకరాల
పట్టాదారు పాస్ పుస్తకం కూడా ఇచ్చారు. ఎస్సీ
వేయించుకున్నాను. పత్తి, మిర్చి పంట పండించు
నికి చెందిన ఇద్దరు వ్యక్తులు రెవెన్యూ అధికారుల
పరింగ్ చేసి మరొకరి పేరున పట్టాలు పుట్టించా
ప్రగల్లపాడుకు చెందిన చీదెళ్ల పిచ్చయ్య వాపోయ
చెందిన పిక్కిలి తిరుపతయ్య పేరున రిజిస్ట్రేషన్ చే
జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశాడు. పిక్కిలి తిరు
వ్యాపారం నిర్వహిస్తుంటాడని, రెవెన్యూ అధికా
ఆయన పేరున రాశాడని బాధితుడు తెలిపాడు. ఈ
తిరుపతయ్యను అడిగితే మా అల్లుడు రిజిస్ట్రేషన్
లు వేయమంటే వేశానని చెప్పడం గమనార్హం.

భూ...



ప్రజల నుంచి అర్జీలు స...

అసైన్డ్‌ను పట్టా ల్యాండ్‌గా మార్చేశార...

అసైన్డ్ ల్యాండ్‌ను పట్టా ల్యాండ్‌గా మార్చేయ
షన్ చేయించి తనకు అన్యాయం చేశారని చిన్నగం
లు రాఘవులు వాపోయాడు. సర్వే నం.671లో 5
న్నట్లు తెలిపాడు. అయితే రెవెన్యూ అధికారులు
పి.శ్రీనివాసరావు పేరు మీద 2016లో రిజిస్ట్రేష
యించానని, తనకు న్యాయం చేయాలని బాధితు

రొయ్యల చెరువుల పంపిణీలో అన...

'1984 సంవత్సరంలో అప్పటి జిల్లా కలెక్టర్ 6
కార్పొరేషన్ ద్వారా రొయ్యల చెరువులు తవ్వించ
టంగుటూరు మండలం అనంతవరం గ్రామానికి చె
రాల భూమికి పట్టాలు ఇచ్చారని, అందులో రొయ
న్నారు. రెవెన్యూ అధికారులు కుమ్మక్కై అర్హులకు



రొయ్యల చెరువుల కేటాయింపులో అన్యాయ...
అనంతవరానికి చెందిన దళితు...

భూమి ప్రభుత్వం ఇచ్చింది. కార్పొరేషన్ ద్వారా బోరు కూడా కుంటూ బతుకుతున్నా. గ్రామా తో కుమ్మక్కై రికార్డులను ట్యాం రు' అని పెద్దారవీడు మండలం డు. తన భూమిని గ్రామానికి శారంటూ ఆ వ్యక్తితో కలిసి వచ్చి పతయ్య అల్లుడు రియల్ ఎస్టేట్ రులతో కుమ్మక్కై తన భూమిని ఈ విషయమై పక్కనే ఉన్న పిక్కిలి ఆఫీసుకు తీసుకువెళ్లి వేలిముద్ర



తన భూమి పట్టాలను ట్యాంపరింగ్ చేశారంటున్న పిచ్చయ్య

కుతికపై కాలుపెట్టి తొక్కుతానంటున్నాడు

'కనిగిరి మండలం కొత్తపాలెం గ్రామ సర్వే నెం 247/2లో 3.24 ఎకరాల భూమి ఉంది. మరో సర్వే నం.229/3లో 58 సెంట్ల భూమి ఉంది. ముగ్గురు అన్నదమ్ములం ఈ భూములను సాగు చేసుకుంటున్నాం. మా అన్న గురిజాల పెదమాలకొండయ్య చనిపోయాడు. అన్న కుమారుడు అదే పేరు పెట్టుకొని తాము ఉమ్మడిగా సాగు చేసుకుంటున్న భూమిని రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై పట్టా పుట్టించి రమణారెడ్డి అనే ఆసామికి అమ్మాడు. ఆ భూమిలోకి అడుగుపెడితే కుతికపై కాలుపెట్టి తొక్కుతానని ఆ ఆసామి బెదిరిస్తున్నాడు' అని గురిజాల చినమాలకొండయ్య, గురిజాల నాగయ్య వాపోయారు. ఉమ్మడి ఆస్తిగా ఉన్న ఆ భూమిని తమ అన్న కుమారుడు ఎనిమిది నెలల క్రితం రెవెన్యూ అధికారుల సహకారంతో అమ్మాడని వివరించారు. తాము జీవించి ఉండగా ఆ భూమిపై సర్వ హక్కులు తమకే ఉన్నాయని, అందుకే అక్రమంగా పట్టా పుట్టించాడన్నారు. రమణారెడ్డి అనే వ్యక్తి తమను పొలంలోకి అడుగుపెట్టనీయడం లేదని, ఇంటికి వెళ్తే బండ కింద పెడతానని బెదిరిస్తున్నాడన్నారు. తమకు జరిగిన అన్యాయం గురించి తహశీల్దార్ కార్యాలయానికి వెళ్తే వీఆర్ఓ దగ్గరకు రానీయడం లేదని వాపోయారు. కళ్లు ఎర్ర చేస్తూ తమను అక్కడ నుంచి పంపిస్తున్నాడన్నారు.



భూమిలో అడుగుపెడితే కుతికపై కాలితో తొక్కుతానన్నాడని వాపోతున్న గురిజాల చినమాలకొండయ్య, నాగయ్య

తాల్లా పీక్కుతింటున్నారు



స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్, జేసీ

రెవెన్యూ ఆగడాలకు అడ్డుకట్ట వేసి

న్యాయం చేయండి

జిల్లా ఉన్నతాధికారులను వేడుకున్న బాధితులు

మీ కోసంలో సగం అర్జీలు భూ సమస్యలపైనే..

ఒంగోలు టౌన్ : 'మా భూములకు అక్రమంగా పట్టాలు పుట్టించేస్తున్నారు. మరొకరి పేరున మార్చేస్తున్నారు. మా భూముల్లోకి వెళ్తుంటే ఆక్రమణదారులు దౌర్జన్యానికి పాల్పడుతున్నారు. మాకు న్యాయం చేయండని తహశీల్దార్ కార్యాలయాలకు వెళ్తే సమాధానం చెప్పే నాథుడే లేడు. మీరైనా జోక్యం చేసుకుని న్యాయం చేయండి' అని జిల్లా నలుమూలల నుంచి అనేక మంది బాధితులు జిల్లా కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్, జాయింట్ కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డిని వేడుకున్నారు. సోమవారం స్థానిక సీపీఓ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మీకోసంలో సగం అర్జీలు భూ సమస్యలకు సంబంధించినవే కావడం విశేషం. జిల్లా ఉన్నతాధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పి పంపారు.



మీకోసంలో అర్జీలు ఇచ్చేందుకు బారులుదీరిన ప్రజలు

...రు

...డంతోపాటు మరొకరి పేరున రెవెన్యూ అధికారులు రిజిస్ట్రే ...జాం మండలం మున్నంవారిపాలేనికి చెందిన దండుప్రో ...4 సెంట్ల భూమిలో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తు ... అసైన్డ్ ల్యాండ్‌ను పట్టా ల్యాండ్‌గా మార్చేసి పి.దస్తగిరి, ...షన్ చేశారన్నారు. ఈ విషయమై తాను కోర్టును ఆశ్ర ...డు వేడుకున్నాడు.

జిల్లా పరిషత్ హైస్కూల్ స్థలాన్ని ఆక్రమించారు

పొన్నలూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థలాన్ని ఆక్రమించేశారని గ్రామానికి చెందిన పలువురు ఫిర్యాదు చేశారు. సర్వే నం.264, 266లో 3 ఎకరాలకు పైగా భూమిని దివంగత సర్పంచ్ దేవరపల్లి అంకిరెడ్డి కొని ఉచితంగా అందించారన్నారు. సర్వే నం.266లో 1.92 ఎకరాల భూమి ఆక్రమించేసి రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని అర్జీలో పేర్కొన్నారు. ఆ భూమికి సంబంధించి మీ సేవ రికార్డుల్లో మాత్రం 'ఎర్రర్, అనువంశికం' అని చూపిస్తోందన్నారు. ఆక్రమణదారుల నుంచి స్థలాన్ని స్వాధీనం చేసుకుని చుట్టూ ప్రహరీ నిర్మించాలని కోరారు.

...్యాయం చేశారు

...0 మంది దళితులకు డీకే పట్టాలు ఇచ్చారు. 1992లో ఎస్సీ ...ారు. అందులో తమకు రాకుండా అన్యాయం చేశారని' ...ెందిన దళితులు వాపోయారు. సర్వే నం. 253లో 70 ఎక ...ల చెరువులు తవ్వించి 30 మంది అనర్హులకు కట్టబెట్టార ... అన్యాయం చేశారన్నారు. ఈ విషయమై హైకోర్టులో రిట్ పిటిషన్ వేస్తే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. అయితే తమకు చెరువులు కేటాయించకుండా అధికారులు అన్యాయం చేశారని వాపోయారు. ఎస్సీ కార్పొరేషన్ తవ్వించిన 27 చెరువులు తహసీల్దార్ ఆధీనంలో ఉన్నాయని, హైకోర్టు తీర్పు మేరకు అర్హులైన డీకే పట్టాదారులకు ఆ చెరువులను పంపిణీ చేయాలని కోరారు.



...ం చేశారంటున్న
...లు

అవిశ్వాస తీర్మానానికి పంచాయతీ సమావేశం నిర్వహించాలి



వైస్ ప్రసిడెంట్‌పై అవిశ్వాస తీర్మానానికి ఏర్పాట్లు చేయాలని కోరుతున్న ఏల్చూరు గ్రామ వార్డు సభ్యులు

సంతమాగులూరు మండలంలోని ఏల్చూరు గ్రామ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు ఏర్పాట్లు చేయాలని 14 మంది వార్డు సభ్యులు కోరారు. వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన వెంకటరెడ్డి పంచాయతీ సమావేశాలు సక్రమంగా నిర్వహించడం లేదన్నారు. గ్రామంలో పారిశుధ్యం క్షీణించిందని, వీధిలైట్లు కూడా సరిగా వెలగడం లేదన్నారు. సమస్యల గురించి గ్రామస్తులు తమను అడుగుతున్నారని, అయితే పంచాయతీ సమావేశం ఏర్పాటు చేయకపోవడంతో వాటి గురించి ప్రస్తావించి చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు.

ఈ-పంచాయతీల్లో డీఈఓలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలి

జిల్లాలోని ఈ-పంచాయతీల్లో డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పనిచేస్తున్న తమకు 15 వేల రూపాయల చొప్పున వేతనం ఇవ్వాలని ఏపీ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా నాయకులు కోరారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 2015 జూన్ ఒకటో తేదీ నుంచి ఒక్కొక్కరికి రెండు క్లస్టర్ గ్రామ పంచాయతీల చొప్పున విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు సంబంధించిన ఆన్‌లైన్ అప్లికేషన్లతోపాటు కార్యాలయ పనులు నిర్వర్తిస్తున్నామన్నారు. మెమో నం.6181 ప్రకారం గంటకు 50 రూపాయల చొప్పున గ్రామ పంచాయతీలు తమకు ఇవ్వాలని నిర్ణయించడం దారుణమన్నారు. ఈ కారణంగా జిల్లాలోని 130 మందికి సరైన వేతనం రావడం లేదన్నారు. తమను కాంట్రాక్టు పద్ధతిన ఎంపిక చేసి రూ.15 వేల చొప్పున వేతనం చెల్లించాలని కోరారు.



రూ.15 వేల చొప్పున వేతనం ఇవ్వాలని కోరుతున్న ఈ-పంచాయతీ డేటా ఎంట్రీ ఆపరేటర్లు

ఎస్సీ, ఎస్టీ బాధితులకు ఆర్థికసాయం

ఒంగోలు టౌన్ : జిల్లాలో దాడులకు గురైన ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు కలెక్టర్ వి. వినయ్‌చంద్ సోమవారం స్థానిక సీపీఓ కాన్ఫరెన్స్ హాలులో ఆర్థిక సహాయ మంజూరు పత్రాలు అందించారు. , పామూరుకు చెందిన ఇండ్లా సుధాకర్‌కు రూ. 50 వేలు, వలేటి వారిపాలెం మండలం పోలినేనివారిపాలేనికి చెందిన లింగాబత్తిన మాలకొండయ్యకు రూ. 50 వేలు, చీమకుర్తి మండలం గోనుగుంటకు చెందిన కొరిశపాటి కల్యాణ్‌కు రూ. 50 వేలు, బాబూరావుకు రూ. 1.50 లక్షలు చొప్పున మంజూరు ఉత్తర్వులు అందించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■**BSC (Agriculture)**కి అడ్మిషన్లు జరుగుచున్నవి. అడ్మిషన్లు ఉన్న PRO / Consultants సంప్రదించండి : Sri Balaji AG BSC Nellore. Call : 81430 01008, 81430 02008. [N-3609]

దూరవిద్య ద్వారా 10th /ఇంటర్/డిగ్రీ

■డైరెక్ట్, **10th**/ఇంటర్ వన్‌సిట్టింగ్ **B.A, B.Com,** B.Sc., M.A.(All), M.Sc(All), B.LiSc, M.LiSc, సంప్ర।। ప్రకాశం అకాడమి Opp: మున్సిపల్ ఆఫీసు, ఒంగోలు. ✆ 70936 21555. [O-603200]

గెలాక్సీ ఆర్మీ కోచింగ్

■ అనంతపురం: గెలాక్సీ డిఫెన్స్ అకాడమి నందు రన్నింగ్ ట్రాక్, LONG జంప్, బిగ్‌జాగ్, మంకీరోప్, పుల్‌అప్స్, CHIN UPS, ప్రొజెక్టర్ ద్వారా ఇండోర్ క్లాసెస్ సౌకర్యాలతో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, B.S.F, C.I.S.F, C.R.P.F, S.S.B షార్ట్/లాంగ్ టర్మ్ కోచింగ్ ఇవ్వబడును. 8179344776. [A-3223]

Real Estate

PLOT/FLATS FOR SALE

■ఒంగోలు టౌన్ RTC డిపో ఎదురు 60అడుగుల రోడ్‌కు పడమర వైపున, నూతనంగా నిర్మాణం జరుగబోతున్న అపార్ట్‌మెంట్‌లో డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 97053 52627 [O-603147]

ఇండిపెండెంట్ బిల్డింగ్స్

■ఒంగోలు టౌన్, మంగమూరుడొంకలో ఒకేచోట నిర్మించబడుచున్న, 21 ఇండిపెండెంట్ ఇళ్ళు డబుల్‌బెడ్ రూమ్-20గదులు-29లక్షలు, 16గదులు – 27 లక్షలు అమ్మబడును. ✆ 97053 52627 [O-603146]

BUILDING FOR SALE

■ఒంగోలు **M.M.** డొంక మర్రిచెట్టు దగ్గర అక్షర టవర్స్ అపార్ట్‌మెంట్ ప్రక్కన, కార్ పార్కింగ్, 100% వాస్తు (G+1) ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మబడును. సంప్ర।। S.S.S. హోమ్స్- ఒంగోలు ✆ 97039 98899 [O-603150]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Services

కొవ్వొత్తుల తయారి

■శ్రీనివాస క్యాండిల్స్, మార్కాపురం కొవ్వొత్తుల తయారి కోసం అవసరమైన అచ్చు, మైనం మేమే అమ్ముతాం తయారైన క్యాండిల్స్ మేమే కొంటాం సంప్ర।। ✆ 76609 89825 [O-592892]

GOLD FINANCE

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 96039 41444 [B-0045]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 70366 81069. [B-611145]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6181]

FOR SALE

■ఒంగోలులో 1600 SFT అద్దె బిల్డింగ్‌లో గల కంప్యూటర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, సిస్టమ్ to కం।।టేబుల్స్ పెద్దవి-3, ఆఫీసు టేబుల్స్-2, ఫ్రిజ్, A/C, C.C కేమెరాస్ నడపబడుచున్నది, అమ్మబడును.✆ 7989684327 [O-603187]

ఆపరేషన్‌లేకుండా చికిత్స

■మోకాళ్ళు, మెడ, భుజం, నడుము సయాటిక నొప్పులకు ఫైల్స్, బి.పి, షుగర్, సెక్స్ సుఖరోగాలుకు పంచకర్మద్వారా శాశ్వతనివారణ. మనోహర ఆయుర్వేదిక్ హాస్పిటల్ ఒంగోలు ✆ 94414 41284 [O-603172]

ASTROLOGY

■జరిగింది, జరగబోయేది, జరగబోతుంది, ప్రేమ, కోర్టు, కుటుంబ ఏ సమస్యలు ఉన్న ముఖం చూసి జ్యోతిష్యం చెప్పబడును. సంప్ర : రాజు కోయదొర, ట్రంక్‌రోడ్, ఒంగోలు. ✆ 97048 34306 [B-0022]

Wanted

■TATAఏస్‌ఆటోడ్రైవర్స్‌కావలెను. ఒంగోలు లోకల్ వారికి ప్రాధాన్యత. A:20 to35 సం।।+ లైసెన్స్ బ్యాడ్జి. హిమాలయ మొబైల్ ఫీజర్ బాక్స్ సర్వీసెస్, అంజయ్యరోడ్, ఒంగోలు ✆ 99497 88100 [O-603198]

■**Woodland** చెప్పులషాపు నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & సేల్స్‌మెన్ కావలెను. ఒంగోలు లోకల్ వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. Opp: తులసీరామ్ హాల్ కర్నూల్‌రోడ్, ఒంగోలు ✆ 94413 26697 [O-603197]

■రవి వాటర్ సొల్యూషన్స్ ఒంగోలు నందు పనిచేయుటకు సేల్స్ & సర్వీస్ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర।। ✆ 98855 89042 [O-603191]

■**M/F డేటా ఎంట్రీ ఆపరేటర్లు కావలెను** Talent Hunt ప్రాజెక్ట్‌కు పార్టనర్స్ కావలెను. క్రిష్ణా ఇన్ఫోటెక్, ఒంగోలు. ✆ 96427 64784, 81215 15072 [O-603190]

■సాయి హర్షణ సెక్యూరిటీ నందు రాష్ట్ర వ్యాప్తంగా పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. Ex- ఆర్మీ లకు మొదటి ప్రాధాన్యత. సంప్ర।। ✆ 94932 18899 [O-603192]

■**HP షోరూమ్ ఒంగోలు నందు పనిచేయుటకు** డిగ్రీ అర్హత కలిగిన Mobile షాపు నందు సేల్స్ అనుభవంగల వారు మరియు సర్వీస్ ఇంజనీర్స్ & రిసెప్షనిస్టు కావలెను. సంప్ర।। ✆ 92464 62940 [O-603189]

■**మందుల అమ్మకంలో అనుభవం కలిగిన** M/F Reps మరియు సేల్స్‌మెన్ కావలెను. Depain బామ్ కొరకు మండలాల వారి డీలర్లు కావలెను. సంప్ర।। ✆ 95532 61001 [O-603186]

■**AQua Guard వాటర్ ప్యూరిఫయిర్** కంపెనీ నందు ఒంగోలులో పనిచేయుటకు ఆసక్తి గల యువతీ, యువకులు కావలెను. జీతం+ఇన్సెంటివ్స్ కలవు.✆ 9866715926 [O-603144]

■ప్రముఖ సూర్యాగ్రూప్‌సంస్థలోపర్మినెంట్ జాబ్స్ చేయుటకు యువకులు(M)కావలెను.A:18–26 సం।। లోపు. Q:7thto ఏదైనా డిగ్రీ, ITI డిప్లమో, నోఫీజు మంచి జీతం+ఫ్రీరూమ్. ✆ 85004 27978 [O-603145]

■ ఆకర్షణీయమైన జీతం + వసతి, క్రొత్తగా ప్రారంభించిన కంపెనీకి ‘116’ అవకాశాలు Qly : Inter, Diploma, ITI, B.Tech, Degree, PG Age : 18 to28 (M) ✆ 94944 85335 [B-0036]

■ ఆర్మీ, రైల్వే, నేవీ, ఏర్‌ఫోర్స్, **CRPF, BSF,** సివిల్ కానిస్టేబుల్,APSP, ITBPకై (స్త్రీ/పు)శిక్షణతో ఉద్యోగం పొందండి. అ:8–డిగ్రీ,ఫ్రీరూం, భో।।, జిమ్. వెంటనే ఫోన్ చేయండి. ఆర్మీ డిఫెన్స్, 9704112933. [W-618392]

■నెల్లూరులోని ప్రముఖ ఆక్వా కంపెనీలో పని చేయుటకు డ్రైవర్, ఇంటి పని చేయుటకు వంట మనిషి (స్త్రీ) కావలెను. వివరాలకు సంప్రదించండి : 97032 27898. [N-614673]

■ప్రముఖ ఎలైన్ డెయిరీ ప్రై.లిమిటెడ్ సంస్థకు పాలు మరియు పాల పదార్థములను విక్రయించుటకు ఏజంట్లు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. మరియు మార్కెటింగ్ చేయుటకు Sales Manager, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 8331881111, 7330777602 [G-826]

■**మీరు నిరుద్యోగులా: అయితే** మా సంస్థ ద్వారా మీ ఏరియాల్లో ఫుల్‌టైం+పార్ట్‌టైం జాబ్ చేయుటకు M/F 10 మందికి అవకాశం కలదు. ఆకర్షణీయమైన జీతం. 99120 15528. [R-216]

■ **చెన్నై, ఆ పరిసర ప్రాంతాల్లోని ప్రముఖ** కంపెనీలకు సెక్యూరిటీ గార్డులు కావలెను. విద్యార్హత లేదు. ఆకర్షణీయమైన జీతం, ఉచిత వసతి, భోజన అడ్వాన్స్. 62, ఆర్కాట్ రోడ్, CH.92. Ph: 9840321446, 09182314894 [H-785928]

■ **Required Trainee Managers in Delhi** Based MNC at Tirupati Qly : Any Degree Only Males Below 27, good Earnings, Free Accomm.✆ 99854 14206 [B-0042]

....

‘మీ కోసం’లో వెనకబడుతున్నాం

- అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు
- అధికారులను హెచ్చరించిన జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి

ఒంగోలు టౌన్ : మీ కోసం కార్యక్రమానికి సమస్యలపై వచ్చే అర్జీల పరిష్కారంలో వెనకబడుతున్నామని జాయింట్ కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక సీపీఓ కాన్ఫరెన్స్ హాలులో పలు అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ కోసం అర్జీల పరిష్కారంలో రాష్ట్రంలో జిల్లా నాలుగో స్థానంలో ఉండేదని, ప్రస్తుతం ఐదో స్థానానికి పడిపోయిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు గడువు దాటిన అర్జీలు 572 ఉండగా, గడువు లోపల అర్జీలు 886 ఉన్నాయన్నారు. వాటిని సత్వరమే పరిష్కరించాలన్నారు. మీ కోసం అర్జీలను త్వరితగతిన పరిష్కరించి జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని ఆదేశించారు. మీకోసం కార్యక్రమానికి హాజరయ్యే అధికారులకు బయోమెట్రిక్ ద్వారా హాజరు విధానం తీసుకోనున్నట్లు వెల్లడించారు. కొంతమంది జిల్లా అధికారులు నిర్ణీత నమూనాలో కోరిన వివరాలతో పాటు ఫొటో, ఆధార్‌కార్డు, గుర్తింపు కార్డు తదితర వివరాలను మంగళవారం నాటికి కలెక్టరేట్‌లో అందించాలని ఆదేశించారు. మీ సేవ అర్జీల పరిష్కారంలో కూడా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. మీసేవకు సంబంధించి ఇప్పటివరకు గడువు తీరిన అర్జీలు 8,839 ఉండగా, గడువులోపల అర్జీలు 50,742 ఉన్నాయన్నారు. అర్జీల పరిష్కారంపై ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారని, ఆలోపు పురోగతి ఉండాలని చెప్పారు.

క్షేత్రస్థాయి నుంచే ఈ–ఆఫీసులో ఫైళ్లు పంపాలి...

క్షేత్ర స్థాయి నుంచి పైస్థాయి వరకు జరిపే ఫైళ్లకు సంబంధించిన ప్రత్యుత్తరాలన్నీ ఈ–ఆఫీసు ద్వారానే జరపాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. కేవలం జిల్లా కలెక్టర్‌కు పంపే ఫైళ్లను మాత్రమే ఈ–ఆఫీసులో పంపుతున్నారని, దానివల్ల సంఖ్య పెరగదని పేర్కొన్నారు. ఇకపై ప్రతి ప్రభుత్వ శాఖ పరిధిలో క్షేత్రస్థాయి నుంచి ఈ–ఆఫీసు అమలుచేస్తేనే జిల్లా అగ్రస్థానంలో ఉంటుందన్నారు. ఈ–ఆఫీసు అమలులో జిల్లా ప్రస్తుతం రాష్ట్రంలో ఐదో స్థానంలో ఉందన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

15 రోజుల్లో బెల్టుషాపులన్నీ మూసివేయాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ ఆదేశం

ఒంగోలు టౌన్ :

రాష్ట్రంలోని మద్యం బెల్టు షాపులన్నీ 15 రోజుల్లోపు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ ఆదేశించారు. ఇప్పటికే 60 శాతం బెల్టుషాపులు మూసివేయడం జరిగిందని, మిగిలిన 40 శాతం బెల్టు షాపులను కూడా మూసివేసేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైనా బెల్టుషాపులు నిర్వహిస్తున్నా, బెల్టు షాపులకు మద్యం సరఫరా చేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక నుంచి లైసెన్స్ పొందిన మద్యం దుకాణాలు, బార్లలోనే మద్యం అమ్మకాలు జరిపేందుకు అనుమతించాలన్నారు. ఇసుక అక్రమ రవాణా, అక్రమ తవ్వకాలు జరగకుండా రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు.

ఇసుక మాఫియా చేతుల్లోకి వెళితే సహించేది లేదని హెచ్చరించారు. పట్టణ గృహనిర్మాణ పథకం కింద కనిగిరి, చీమకుర్తి, అద్దంకి, గిద్దలూరు పట్టణాల నుంచి నేటివరకు డీపీఆర్‌లు రాలేదని, వెంటనే పంపించాలని కలెక్టర్ వినయ్‌చంద్‌ను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎస్పీ సత్యఏసుబాబు, సీపీఓ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

హోమ్స్ సక్రమంగా నిర్వహించకుంటే రద్దు చేయాలి

మహిళా శిశు సంక్షేమశాఖ కమిషనర్ ఆదేశం

ఒంగోలు టౌన్ : కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో నిర్వహించే హోమ్స్ సక్రమంగా నిర్వహించకుంటే వాటిని రద్దు చేస్తామని మహిళా శిశు సంక్షేమశాఖ కమిషనర్ హెచ్.అరుణ్‌కుమార్ స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల డైరెక్టర్లు, సీడీపీఓలు క్రమం తప్పకుండా హోమ్స్ తనిఖీ చేస్తూ ఉండాలని ఆదేశించారు. సోమవారం సాయంత్రం అన్ని జిల్లాల ఆర్‌డీడీలు, పీడీలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమ రవాణాకు గురైన బాధిత మహిళలకు హోమ్స్‌లో రక్షణ కల్పించడంతో పాటు వారు జీవనోపాధి పొందేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. హోమ్స్ నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. హోమ్స్‌లో బయోమెట్రిక్ విధానాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తద్వారా వాస్తవ లబ్ధిదారులు ఉంటున్నారా.. లేదా..? అన్నది తెలుతుందన్నారు. హోమ్స్ సక్రమంగా నిర్వహించకుంటే కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం నిలిపివేస్తుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మహిళా శిశు సంక్షేమశాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ టీవీ శ్రీనివాస్, జిల్లా ఇన్‌చార్జి ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీదుర్గ తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆర్‌డీడీ శ్రీనివాస్, ఇన్‌చార్జి పీడీ లక్ష్మీదుర్గ

ఆగస్టు 31 వరకు 30 పోలీస్ యాక్టు

ఒంగోలు క్రైం : ఒంగోలు పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలో ఆగస్టు 1 నుంచి 31వ తేదీ వరకు 30 పోలీస్ యాక్టు అమలులో ఉంటుందని ఒంగోలు డీఎస్పీ గుంటుపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఆ మేరకు ఆయన సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఈ చట్టం ప్రకారం నిషేధాజ్ఞలు విధించడమైనదని పేర్కొన్నారు. ఒంగోలు సబ్‌డివిజన్ పరిధిలో ఎటువంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించాలన్నా, మైకులు, లౌడ్‌స్పీకర్లు ఉపయోగించాలన్నా, బాణసంచా కాల్చాలన్నా పోలీస్ శాఖ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతి లేకుండా నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సబ్‌డివిజన్ పరిధిలోని ఒంగోలు వన్‌టౌన్, టూటౌన్, తాలూకా, కొత్తపట్నం, చీమకుర్తి, సంతనూతలపాడు, నాగులుప్పలపాడు, మద్దిపాడు, సింగరాయకొండ, టంగుటూరు, జరుగుమల్లి, కొండపి పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయన్నారు. వివాహ ఊరేగింపులు, అంతిమయాత్రలను ఈ ఉత్తర్వుల నుంచి మినహాయించినట్లు పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ శాఖ తీసుకున్న ఈ నిర్ణయాన్ని అన్ని రాజకీయ పార్టీలు, సంఘాలు, సంస్థలు, ప్రజలు సహృదయంతో అర్థం చేసుకుని సహకరించాలని డీఎస్పీ కోరారు.

కలుపు, పురుగులను నివారించడం ఇలా...

ఈ వారం వ్యవసాయ సూచనలు

ఒంగోలు : పంటల్లో కలుపు, పురుగులను నివారిస్తేనే అధిక దిగుబడి సాధ్యం. వాటిని నివారించేందుకు చేపట్టాల్సిన చర్యలు ఈ విధంగా ఉన్నాయి...

వరి

ఈ మధ్య కాలంలో తక్కువ నీరు ఉపయోగించి వరి పండించే పద్ధతులైన ఆరుతడి, గొర్రుతో నేరుగా విత్తే (వెద వరి) విధానాలు రాష్ట్రంలో బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. ఈ విధానాల్లో నీరు నిల్వగట్టడం ఉండదు. అందువలన కలుపు సమస్య ఎక్కువగా ఉంటుంది. విత్తిన వెంటనే కలుపు మందులు పిచికారీ చేయకపోవడం వలన పొలంలో ఊద వంటి గడ్డిజాతి మొక్కలు ఉంటే విత్తిన 15 నుంచి 20 రోజుల మధ్య ఎకరాకు 400 మిల్లీలీటర్ల సైహలోఫాప్ బ్యుటైల్ 10 శాతంను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. గడ్డిజాతి, వెడల్పాటి కలుపు మొక్కలు ఉంటే ఎకరాకు వంద మిల్లీలీటర్ల బిస్ పైరిబాక్ సోడియం 10 శాతంను 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 15 నుంచి 20 రోజుల మధ్య పిచికారీ చేయాలి.

విత్తిన నెలరోజుల తర్వాత...

పొలంలో వెడల్పాటి కలుపు మొక్కల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఎకరాకు 400 గ్రాముల 2, 4-డి సోడియం సాల్టు 80 శాతంను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఈ మందు పిచికారీ చేసినప్పుడు పైరు కొంచెం ఎర్రబడుతుంది. అందువలన పైపాటుగా నత్రజని ఎరువు వేసుకోవచ్చు. లేదా ఎకరాకు 50 గ్రాముల ఇథాక్సి సల్ఫ్యూరాన్ 15 శాతం పొడి మందునుగానీ, 8.0 గ్రాముల మరెట్ సల్ఫ్యూరాన్ మిథైల్ + క్లోరిమ్యూరాన్ ఇథైల్ 20 శాతంను 200 లీటర్ల నీటిలో కలిపి కలుపుపై పడేలా పిచికారీ చేయాలి. గొర్రుతో విత్తినప్పుడు పంట వరుసల్లో ఉంటుంది. దాన్నిబట్టి అంతరకృషి కూడా చేసుకుని కలుపును నియంత్రించవచ్చు.

మినుము, పెసరలో

మినుము, పెసర పంటల్లో తొలిదశలో తామర పురుగులు, తెల్లదోమ, పేను బంక, కాండపు ఈగ ఎక్కువగా ఆశిస్తాయి.

కాండపు ఈగ :
ఈ పురుగు నివారణకు మోనోక్రోటోపాస్ 1.6 మిల్లీలీటర్లు లేదా ఎసిఫేట్ 1.0 గ్రాములు లేక డైమిథోయేట్ 1.0 మిల్లీలీటర్లను నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

తామర పురుగులు :
ఈ పురుగు నివారణకు మోనోక్రోటోపాస్ 1.6 మిల్లీలీటర్లు లేదా ఎసిఫేట్ 1 గ్రాము, ఫిప్రోనిల్ 1.5 మిల్లీలీటర్లు లేదా స్పైనోసాడ్ 0.3 మిల్లీలీటర్లను నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

తెల్లదోమ :
ఈ పురుగు నివారణకు ఒక లీటరు నీటికి ట్రైజోపాస్ 1.5 మిల్లీలీటర్లు లేదా మోనోక్రోటోపాస్ 1.6 మిల్లీలీటర్లు లేదా అసిటామిప్రిడ్ 0.2 గ్రాములను పిచికారీ చేయాలి.

పేనుబంక :
డైమిథోయేట్ 2.0 మిల్లీలీటర్లు లేదా మోనోక్రోటోపాస్ 1.6 మిల్లీలీటర్లను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

మొక్కజొన్న

పైరు విత్తిన 20 రోజులకు మొదటిసారి, 35 నుంచి 40 రోజులకు రెండోసారి కూలీలతో కలుపు తీయించి లేక అంతర సేద్యం చేసి కలుపు నివారించాలి. విత్తిన వెంటనే అట్రాజిన్ 50 శాతం కలుపు మందును ఎకరానికి 800 నుంచి వెయ్యి గ్రాములను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసి కూడా మొక్కజొన్న తొలిదశలో కలుపు నివారించవచ్చు. మొక్కజొన్న నీటి ఎద్దడిని తట్టుకోలేదు. అందువలన బెట్ట పరిస్థితుల్లో నీటితడులు తప్పనిసరి. మొక్కజొన్నలో ఏ దశలో కూడా నీరు నిల్వ ఉండరాదు.



వేరుశనగ

రాయలసీమ జిల్లాల్లో ఆగస్టు మొదటివారం వేరుశనగ పంట విత్తుకోవడానికి అనుకూలం. వేరుశనగ విత్తుకోవడానికి ముందుగా మంచి రకం విత్తనాన్ని ఎంపిక చేసుకోవాలి. అలాగే లావు గింజలను మాత్రమే కాకుండా సన్నగా, మధ్యస్థంగా ఉండే గింజలను కూడా విత్తుకోవచ్చు. దీనివల్ల విత్తన ఖర్చు తగ్గుతుంది. విత్తుకునే ముందు భూసారానికి అనుగుణంగా సూటి ఎరువులైన నత్రజని కోసం యూరియా, భాస్వరం కోసం సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్ మరియు పొటాష్ కోసం మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌ను ఆయా ప్రాంతాలకు సిఫార్సు చేసిన మోతాదులో వేసుకోవాలి. మరియు జింక్ సల్ఫేట్‌ను ఎకరానికి 20 కిలోలు వేరుగా చల్లుకోవాలి. విత్తేముందు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసుకోవాలి. ఈ విధంగా చేయడం వల్ల 20 రోజుల వరకు రసం పీల్చే మరియు వేరు పురుగులు, మొలకకుళ్ల తెగులు నుంచి కాపాడుకోవచ్చు.

చెరకు

వర్షపాతాన్ని అనుసరించి చెరకు బాగా ఎదిగే దశలో నేల స్వభావాన్ని బట్టి (ఎర్రనేలలు/నల్లనేలలు) తేలిక నేలలకు 10 రోజులకు, బరువైన నేలలకు 15 రోజులకు తడులు ఇచ్చుకోవాలి. వర్షపాతాన్ని అనుసరించి, నీటి ముంపు మరియు లోతట్టు ప్రాంతాల చెరకు సాగులో, ముంపు మరియు మురుగు నీటిని చెరకు పంట పొలాల నుంచి బయటకు తీసివేసే ఏర్పాట్లు చేసుకోవాలి. కొన్ని ప్రాంతాల్లో చెరకు పొలం చుట్టూ వరిసాగు ఉంటుంది. అటువంటి పరిస్థితులలో వరినీరు, చెరకు పంట పొలాల్లో పడకుండా మడి చుట్టూ ఊటకాలువలు ఏర్పాటు చేసుకుంటూ చెరకు పంట చుట్టూ ఉన్న గట్లను బలంగా చేసుకోవాలి.

పత్తి

తొలిరోజుల్లో పంటను ఆశించే రసం పీల్చే పురుగుల నివారణకు మోనోక్రోటోపాస్ 1:4 (ఒక భాగం మందు నాలుగు భాగాల నీళ్లు) నిష్పత్తిలో విత్తిన 30 మరియు 45 రోజులకు కాండం మీద మందుపూత పద్ధతి పాటించాలి.

జొన్న

జొన్న పంట విత్తిన రెండు వారాల్లోపు ఒత్తు మొక్కలను తీసివేయాలి. విత్తిన 20 నుంచి 30 రోజులకు గుంటక లేదా దంతితో అంతర కృషిచేయడం వల్ల పొలంలో తేమనిలిచి మొక్కలు బాగా పెరుగుతాయి.

- కలుపు తీసిన తర్వాత ఎకరాకు 20 కిలోల నత్రజనినిచ్చు ఎరువును (నీటిపారుదల కింద) లేదా 16 కిలోల నత్రజనినిచ్చు ఎరువును (వర్షాధార పంటకు)పై పాటుగా పైరులో వేయాలి.
- మొవ్వతొలుచు ఈగ లేదా కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే ఎకరాకు 4 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలను సాళ్లలో వేయాలి.

మరిన్ని వివరాలకు జిల్లాలోని ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ లేదా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్‌ను సంప్రదించాలి. రైతులు మరిన్ని సలహాల కోసం ఈ ఫోన్‌కు ఉచిత కాల్ చేయవచ్చు. – 18004250430.

డాక్టర్ కె.రాజారెడ్డి,
విస్తరణ సంచాలకులు,
ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు– 522509.

విద్యుత్ మీటర్ రీడర్స్‌కు గుర్తింపు కార్డులివ్వాలి

ఒంగోలు టౌన్ : జిల్లాలోని విద్యుత్ మీటర్ రీడర్స్‌కు గుర్తింపు కార్డులివ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు మీటర్ రీడర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో 200 మంది విద్యుత్ మీటర్ రీడర్స్ పనిచేస్తున్నారన్నారు. అద్దంకి, దర్శి, పర్చూరు, మార్కాపురం ప్రాంతాల్లో వారికి సంవత్సరం నుంచి బకాయిలు చెల్లించలేదన్నారు. వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ నాయకులు బీ హరిబాబు, కే దాసు, రత్నరాజు పాల్గొన్నారు.

2న మున్సిపల్ కార్యాలయాల వద్ద అంగన్‌వాడీల ధర్నాలు...

అంగన్‌వాడీ కేంద్రాల కుదింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ ఆగస్టు 2వ తేదీ మున్సిపల్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించనున్నట్లు ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, అధ్యక్షురాలు ఎస్.ఈశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నారులు, వారి తల్లులతో కలిసి ధర్నాలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని మున్సిపల్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.

యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడి

పసుపు సాగుపై ఉద్యానవనశాఖ రిటైర్డ్ శాస్త్రవేత్త సత్యనారాయణరెడ్డి

ఒంగోలు టూటౌన్ : సమగ్ర యాజమాన్య పద్ధతులతోనే పసుపు సాగులో అధిక దిగుబడులు సాధించవచ్చని ఉద్యానవనశాఖ రిటైర్డ్ శాస్త్రవేత్త డి.సత్యనారాయణరెడ్డి సూచించారు. స్థానిక ప్రాంతీయ ఉద్యానవన శిక్షణ కేంద్రంలో గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల పసుపు రైతులకు సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పసుపు పంట సాగుకు ఎర్ర గరప నేలలు, ఒండ్రు నేలలు, నీరు నిల్వలేని మెరక నేలలు అనుకూలమని తెలిపారు. ఆరోగ్యకరంగా ఉన్న తోటల నుంచి విత్తన దుంపలను సేకరించుకోవాలని చెప్పారు. విత్తన దుంపలను ఒక లీటరు నీటికి 2.0 ఎంఎల్ మోనోక్రోటోపాస్‌తో పాటు 2.5 గ్రాముల రెడ్‌మిల్ లేదా 3.0 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ కలిపిన ద్రావణంలో 15 నుంచి 20 నిమిషాలు ముంచి విత్తనశుద్ధి చేయాలని సూచించారు. పసుపు దుంపజాతి పంట కావడం వలన పోషక యాజమాన్యం అతి ముఖ్యమని తెలిపారు. ఎకరానికి 10–12 టన్నుల పశువుల ఎరువు, 200 కిలోల సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్, 25 కేజీల మ్యూరెట్ ఆఫ్ పొటాష్‌ను చివరి దుక్కిలో వేసుకోవాలని తెలిపారు. నాటిన 40 రోజుల తర్వాత ఎకరాకు 200 కిలోల వేపపిండి, 50 కిలోల యూరియా, 80 రోజుల తరువాత ఎకరానికి 50 కిలోల యూరియా, 25 కిలోల యంపొటాష్‌ను నాటిన 120 రోజులకు ఇదే మోతాదులో పైపాటుగా వేసుకోవాలని తెలిపారు. సూక్ష్మపోషక లోపాలను ఎప్పటికప్పుడు సవరించుకోవాలన్నారు. దుంపకుళ్లు, పుచ్చు ఆశించకుండా ట్రైకోడెర్మావిరిడి, సూడోమోనాస్, బనేరియాలను కలిపి ఎకరానికి 100 కిలోల చొప్పున భూమిలో చల్లాలని తెలిపారు. దుంప పుచ్చు నివారణకు తొలిదశలో 1.0 ఎంఎల్ డైక్లోరోవాస్ పంటపై పిచికారీ చేయాలని తెలిపారు. 100 కిలోల తాజా వేప పిండికి 10 కిలోల ఫ్యురడాన్ 3జీ గుళికలను మొక్కల మొదళ్ల దగ్గర వేయాలని తెలిపారు. ప్రాంతీయ ఉద్యానవన శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ ఈదర వెంకటేశ్వర్లు ఉద్యానవన రాయితీ పథకాల గురించి వివరించారు.

వీరేపల్లిలో డెంగీ కేసు.?

ఉలవపాడు : మండల పరిధిలోని వీరేపల్లి గ్రామంలో ఓ మహిళకు డెంగీ జ్వరం సోకినట్లు ఆమె బంధువులు తెలిపారు. అంబేడ్కర్‌నగర్‌లో నివాసం ఉంటున్న గొల్లపూడి రమణమ్మకు వారం రోజులుగా జ్వరం వస్తోంది. సింగరాయకొండలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు వెళ్లి రక్త పరీక్షలు చేయించగా, డెంగీ పాజిటివ్‌గా వచ్చింది. ప్లేట్‌లెట్లు కూడా 85 వేలకు పడిపోయినట్లు వైద్యులు తెలిపారు. స్థానిక మోడల్ స్కూల్‌లో వంట మనిషిగా రమణమ్మ పనిచేస్తోంది. ప్రస్తుతం సింగరాయకొండలోని ప్రైవేటు వైద్యశాలలోనే ఆమె చికిత్స పొందుతున్నట్లు బంధువులు తెలిపారు.

డిజిటల్ ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీలో ఉచిత శిక్షణ

ఒంగోలు సెంట్రల్ : గ్రామీణాభివృద్ధి, స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఒంగోలు రూడ్‌సెట్‌లో నిరుద్యోగ యువతకు సెప్టెంబర్ 4వ తేదీ నుంచి డిజిటల్ ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు రూడ్‌సెట్ సంస్థ డైరెక్టర్ ఎంవీ వేణుగోపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ పొందగోరే అభ్యర్థులు జిల్లాకు చెందిన వారై కనీసం ఏడో తరగతి చదివి 18 నుంచి 45 సంవత్సరాల్లోపువారై ఉండాలన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన, హాస్టల్ వసతి కల్పించనున్నట్లు చెప్పారు.

ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి బయోడేటాను 'డైరెక్టర్, రూడ్‌సెట్ సంస్థ, టీటీడీసీ కాంపౌండ్, భాగ్యనగర్ 4వ లైను 11వ అడ్డరోడ్డు, ఒంగోలు' అనే చిరునామాకు సెప్టెంబర్ 2వ తేదీలోపు పంపించాలన్నారు. ఇతర వివరాలకు 90322 00732 అనే నంబర్‌ను సంప్రదించాలన్నారు. ఫోన్ ద్వారా కూడా అభ్యర్థులు పేర్లు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

వేలం కేంద్రాల్లో పొగాకు కొనుగోళ్లు

ఒంగోలు టూటౌన్:

వేలం కేంద్రం	వచ్చిన బేళ్లు	అమ్మిన బేళ్లు	అత్యధికం	అత్యల్పం
పొదిలి–1	258	238	145	126
కందుకూరు–1	1040	949	180	40
కందుకూరు–2	646	588	182	40
టంగుటూరు–1	925	825	181	35
టంగుటూరు–2	829	761	178	35
కొండపి	882	671	193	55

జూదరులకు జరిమానా

ఒంగోలు సెంట్రల్ : నాగులుప్పల పాడు మండలం చదలవాడ గ్రామంలో ఈ నెల 30వ తేదిన పేకాట ఆడుతున్న వారికి ఒంగోలు ప్రత్యేక ద్వితీయశ్రేణి కోర్టు మేజిస్ట్రేట్ కోటు వెంకట్రావు సోమవారం జరిమానా విధించారు. మొత్తం 9 మందికి రూ. 1800 జరిమానాను విధించారు. వీరి వద్ద నుంచి రూ.12,780లను స్వాధీనం చేసుకుని ప్రభుత్వానికి జమ చేశారు.అదే విధంగా సంతనూతలపాడు మండలం రుద్రవరంలో పేకాట ఆడుతున్న ఏడుగురికి రూ.700 జరిమానా విధించారు. వీరి వద్ద నుంచి రూ. 1500లను స్వాధీనం చేసుకుని ప్రభుత్వానికి జమ చేశారు.

మందుబాబులకు జరిమానా

ఒంగోలు సెంట్రల్ : మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా విధిస్తూ ఒంగోలు ప్రత్యేక ద్వితీయశ్రేణి కోర్టు మేజిస్ట్రేట్ కోటు వెంకటరావు సోమవారం తీర్పు చెప్పారు. ఒంగోలు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్, తాలుకా, టంగుటూరు పోలీస్‌స్టేషన్ల పరిధిలో మద్యం సేవించిన 39 మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా వీరికి రూ.45,600 జరిమానా విధించారు. అదే విధంగా రోడ్డుపై వ్యాపారాలు నిర్వహిస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తున్న నలుగురికి రూ.200 జరిమానా విధించారు. అదే విధంగా లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతున్న నలుగురికి రూ.2 వేల జరిమానా విధించారు.

ఒంగోలు సెంట్రల్ : సంతనూతలపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో ఈ నెల 30న కోడి పందేలు ఆడుతున్న ఇద్దరికి రూ.100 జరిమానా విధించారు. వీరి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న రూ.600లను, రెండు కోళ్లను వేలం వేయగా వచ్చిన రూ.900లను ప్రభుత్వానికి జమ చేశారు.

అమ్మ క్యాంటీన్లను పరిశీలించిన కమిషనర్



ఒంగోలు అర్బన్: చెన్నైలోని అమ్మ క్యాంటీన్‌లను నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ పరిశీలించారు. సోమవారం ఆయన చెన్నై వెళ్లి క్యాంటీన్ పనితీరు, ఆహార పదార్థాల తయారీలోని పరిశుభ్రత, పద్ధతులను క్షుణ్ణంగా పరిశీలించారు. 2013లో ప్రారంభమైన అమ్మ క్యాంటీన్ల నిర్వహణలోని లోపాలను, ఎలా పనిచేస్తున్నాయన్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్న క్యాంటీన్‌లో ఏర్పాటులో భాగంగా అమ్మ క్యాంటీన్లను పరిశీలించినట్లు తెలిపారు.

5న ఉద్యోగపర్వంపై ప్రసంగం

ఒంగోలు కల్చరల్: నీలంరాజు ధర్మనిధి సంస్థ, ఎర్రన సాహిత్య పరిషత్ సంయుక్త నిర్వహణలో 5వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు స్థానిక లాయరుపేట సాయి మందిరంలో మహాభారతంలోని ఉద్యోగ పర్వం విశిష్టతపై ప్రసంగం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

త్వరితగతిన గృహాలు నిర్మించండి

– తహశీల్దార్ శశికుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ ఎం.వెంకటేశ్వరావు

బొద్దులూరివారిపాలెం(ఒంగోలు రూరల్): గ్రామానికి మంజూరైన గృహాలను వేగంగా నిర్మించుకోవాలని తహశీల్దార్ శశికుమార్ అన్నారు. మండలంలోని బొద్దులూరివారిపాలెంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. సభలో హౌసింగ్ డీఈ నాగేశ్వరావు, హౌసింగ్ ఇన్‌చార్జి ఏఈ, గ్రామ సర్పంచ్ శ్రీధర్, కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో 80 మంది ప్రభుత్వ గృహాల కొరకు దరఖాస్తు చేసుకోగా 64 మంది అర్హులుగా గుర్తించామన్నారు. ఈ 64 మంది హౌసింగ్ అధికారుల సూచనల మేరకు స్థల గుర్తింపు, వివిధ స్థాయిల్లో అధికారులకు మంజూరు చేసిన మొత్తాన్ని వెంటనే అందజేస్తామన్నారు. హౌసింగ్ అధికారుల ద్వారా సిమెంట్, ఐరన్ అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ నాగేశ్వరరావు, కార్యదర్శి శ్రీనివాసరావు, సర్పంచ్ శ్రీధర్ పాల్గొన్నారు.

చింతాయిగారిపాలెం(ఒంగోలు రూరల్): అర్హులందరికీ గృహాలు మంజూరు చేస్తామని ఎంపీడీఓ ఎం వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని చింతాయిగారిపాలెంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే ఇంట్లో అనేక కుటుంబాలు ఉంటున్న గృహస్తులకు, పూరిళ్లలో నివసిస్తున్న నిరుపేదలకు సంబంధించి సమగ్ర సర్వే చేశామన్నారు. గ్రామంలో 116 మంది నివాస గృహాల కోసం దరఖాస్తు చేసుకోగా..నలుగురిని అనర్హులుగా గుర్తించామని, 112 మందికి గృహాలు మంజూరైనట్లు తెలిపారు. వీరికి జియోట్యాగింగ్ ద్వారా స్థలం గుర్తింపు అనంతరం వివిధ దశల్లో గృహ నిర్మాణ సంస్థ ద్వారా ఇనుము, సిమెంటు అందజేస్తామన్నారు. జియోట్యాగింగ్ చేసేందుకు స్థలాలను అనువుగా మార్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఒంగోలు ఈఓఆర్డీ ఆత్మకూరి బాలచెన్నయ్య, సర్పంచ్, కార్యదర్శి, సోమరాజు, వెంకటేశ్వరరెడ్డి, హౌసింగ్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

– వన్‌టౌన్ సీఐ రామారావు పిలుపు



విద్యార్థులకు సూచనలిస్తున్న వన్‌టౌన్ సీఐ రామారావు

ఒంగోలు క్రైం: ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వన్‌టౌన్ సీఐ ఎండ్లూరి రామారావు హెచ్చరించారు. నగరంలోని ఎస్‌ఆర్‌కే డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో సోమవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బంగారు భవిష్యత్‌ను ఈవ్‌టీజింగ్ రూపంలో నాశనం చేసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా కష్టపడి చదువుకోవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా యువకులు ద్విచక్రవాహనాలను జాగ్రత్తగా నడపాలని సూచించారు. స్పీడ్ రైడింగ్ చేయడం, జనాలను భయభ్రాంతులను చేయకూడదన్నారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపవద్దని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఒంగోలు నగరంతో పాటు జిల్లాలో ప్రమాదాలను తగ్గించడంతో పాటు మరణాలను పూర్తిగా తగ్గించేందుకు ఎస్పీ బి.సత్య ఏసుబాబు కఠినమైన చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అందుకని ప్రతి విద్యార్థి జాగ్రత్తగా మసలుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల నిర్వాహకులతో పాటు ఏఎస్సై బాబురావు, పోలీస్ షీ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

పోలీస్ పెట్రోల్‌బంకులో వినియోగదారుల దోపిడీ

- లీటరుకు రూ.1.90 అదనంగా వసూలు
- లబోదిబోమంటున్న వాహనదారులు

ఒంగోలు క్రైం:

స్థానిక కొత్తపట్నం బస్టాండ్ సెంటర్లో ఉన్న పోలీస్ పెట్రోల్‌బంకులో సోమవారం వాహనవినియోగదారులను దోచుకున్నారు. ప్రతిరోజు ఆయిల్ కంపెనీ ఇచ్చిన ధర ప్రకారం ఆయిల్ పంపుల్లో మార్చి మరి వినియోగదారులకు పెట్రోలు పోయాలి. అయితే కంపెనీ ప్రకటించిన ధర కాకుండా పెట్రోల్ ధరను అధికం చేసి వినియోగదారులను దోచుకున్నారు. సాధారణంగా ఆయిల్ కంపెనీ సోమవారం నిర్ణయించిన ధర రూ.70.72. అయితే పెట్రోలు బంకు నిర్వహిస్తున్న పోలీస్ అధికారి ఆయిల్ పంపుల్లో ధరను ఎక్కువగా నమోదు చేసి వినియోగదారులను నిలువు దోపిడీ చేశారు. వాస్తవ ధర కంటే పెంచి రూ.72.62లుగా ఆయిల్ పంపుల్లో నమోదు చేసి లీటరుకు రూ.1.90 పైసలు అదనపు దోపిడీ చేశారు.

అయితే సాయంత్రం 6 గంటల సమయంలో పెంచిన ధరను తగ్గించి వాస్తవ ధర రూ.70.72లుగా మార్చారు. సాయంత్రానికి విషయం తెలుసుకున్న కొంత మంది ఉదయం పెట్రోలు పోయించుకున్న వినియోగదారులు ఇదేమి దోపిడీ అంటూ వాపోయారు. సాక్షాత్తు పోలీసులు నిర్వహించిన పెట్రోలు బంకులోనే ఇంత దారుణం జరుగుతుంటే... డీలర్లు నిర్వహిస్తున్న పెట్రోలు బంకుల్లో పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అంతుపట్టడం లేదని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

రవీంద్ర మాష్టారును స్ఫూర్తిగా తీసుకోవాలి

ఒంగోలు అర్బన్: పిల్లలకు విద్యతో పాటు విలువలు నేర్పిన మాష్టారు పోలూరి రవీంద్రబాబు అని నగరపాలక పాఠశాలల ఉపాధ్యాయులు కొనియాడారు. స్థానిక బాలాజీనగర్ నగరపాలక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న రవీంద్ర ఉద్యోగ విరమణ సభను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి యూటీఎఫ్ నగర అధ్యక్షుడు సీహెచ్ లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించి మాట్లాడారు. నిజాయితీ, నిబద్ధతో ఉపాధ్యాయ వృత్తి కొనసాగించిన రవీంద్ర మరువలేని వ్యక్తి అని కొనియాడారు. అనంతరం ఆయన్ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కేవీ ప్రసాద్, బి.విశ్వనాథ్, ఎస్ రామకృష్ణయ్య, స్టాలిన్, ఎం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బలహీనమైన చిన్నారులను గుర్తించండి

కరవది(ఒంగోలు రూరల్): బలహీనంగా ఉన్న చిన్నారులను గుర్తించాలని అంగన్‌వాడీ సెక్టార్ సూపర్‌వైజర్ జి.రమ అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. మండలంలో కరవదిలో నిర్వహించిన అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. బలహీనంగా, ఎత్తు తక్కువగా ఉన్న చిన్నారులను గుర్తించి వారి లోపాలను సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వీరికి పోషక విలువలుండే ఆహారాన్ని క్రమం తప్పకుండాఅందించాలని సూచించారు. తొలుత గ్రామంలో సర్వే నిర్వహించి చిన్నారులను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో కరవది సెక్టార్‌లోని అన్ని గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

బత్తిన కుటుంబాన్ని పరామర్శించిన పురంధేశ్వరి



ఒంగోలు: ఇటీవల మృతి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకుడు బత్తిన నరసింహారావు కుటుంబాన్ని పార్టీ మహిళా మోర్చా జాతీయ నాయకురాలు దగ్గుబాటి పురంధేశ్వరి సోమవారం పరామర్శించారు. తొలుత బత్తిన నరసింహారావు చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబసభ్యులను కలుసుకుని పరామర్శించారు. బత్తిన నరసిహారావు లేని లోటు పార్టీకి పూడ్చలేనిదని పేర్కొన్నారు. ఆయన తమ మధ్య లేకపోయినా పార్టీకి చేసిన సేవలు , ఆయన నడిపించిన మార్గంలో అందరం ముందుకు సాగుదామని పార్టీ నేతలకు సూచించారు. ఆమె వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ కృష్ణారెడ్డి, నగర అధ్యక్షుడు మల్లిశెట్టి శ్రీనివాసరావు, కొమ్ము శ్రీనివాసరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనుమాల రాఘవులు పాల్గొన్నారు.

హెచ్‌సీఎం కాలేజీలో పుస్తకాల పంపిణీ



ఒంగోలు: హెచ్‌సీఎం జూనియర్ కాలేజీ, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులకు కలెక్టర్ వినయ్‌చంద్ సోమవార నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. అక్షరం వెలుగు అందరు చదవాలి స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు చుండి దేవదాసు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు బాగా చదువుకోవాలని, ఈ క్రమంలోనే ఆటలకు ప్రత్యేక సమయాన్ని కేటాయించాలని సూచించారు. ఆటల వల్ల మానసికమైన ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డేవిడ్‌రాజు, అధ్యాపకులు వీఎల్‌పీ రాజు, హెచ్‌ఎం పీవీ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
ప్రకాశం | మంగళవారం | ఆగస్టు | 1 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ APPSC: Panchayat Secretary Main Exam Hall Tickets
→ 1102 Scientific Assistant Posts at Staff Selection Commission
→ MBA Programme (Evening) 2017 at OU, Hyderabad

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

స్వతంత్ర భారత తొలి గవర్నర్ జనరల్ ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో గాంధీజీతో పాటు పాల్గొన్న ఏకైక తెలుగు వ్యక్తి?
1) వావిలాల గోపాలకృష్ణయ్య
2) తెన్నేటి విశ్వనాథం
3) అయ్యదేవర కాళేశ్వరరావు
4) ఎర్నేని సుబ్రమణ్యం

2. కింది వాటిలో మార్కోపోలో రాసిన గ్రంథం?
1) ఏనల్స్ హిస్టరీ ఆఫ్ రాజస్థాన్
2) గైడ్ టు జాగ్రఫీ
3) ది ట్రావెల్స్ 4) నేచురల్ హిస్టరీ

3. 'ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్'ను సర్ విలియం జోన్స్ ఎప్పుడు స్థాపించాడు?
1) 1784 2) 1786
3) 1788 4) 1792

4. ఉత్తర సర్కారులను ఆంగ్లేయులకు అప్పగించిన హైదరాబాద్ నిజాం ఎవరు?
1) నిజాం అలీఖాన్ 2) సికిందర్‌ఝా
3) మీర్ మహబూబ్ అలీఖాన్
4) మీర్ ఉస్మాన్ అలీఖాన్

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) కాకినాడ బాంబు కేసు – ప్రతివాది వెంకట భయంకరాచారి
2) సీతానగర ఆశ్రమం – తూర్పుగోదావరి
3) చిదంబరం పిళ్లై – తిరునల్వేలి కేసు
4) పైవన్నీ సరైనవే

6. పుదుచ్చేరి ప్రాచీన నామం?
1) దేశీయకొండ పట్టణం
2) వాలికొండాపురం
3) బేతవోలు 4) రేవతీ ద్వీపం

7. ఎవరిని వివాహమాడడంతో 'ఇంగ్లండ్ రాజు రెండో చార్లెస్'కు పోర్చుగీసువారు ముంబైను కట్నంగా ఇచ్చారు?
1) కేథరిన్ 2) మేరీ
3) ఇసబెల్లా 4) విక్టోరియా

8. పోర్చుగీసువారు గోవాను శ్రీ కృష్ణదేవరాయల సహాయంతో ఏ సంవత్సరంలో ఆక్రమించారు?
1) 1509 2) 1510
3) 1515 4) 1527

9. గోండుల్లో నరబలిని నిషేధించిన భారతదేశ గవర్నర్ జనరల్ ఎవరు?
1) లార్డ్ హెన్రీ హార్డింజ్
2) చార్లెస్ మెట్‌కాఫ్
3) లార్డ్ విలియం బెంటింక్
4) లార్డ్ ఎల్లెన్‌బరో

10. భారత్‌లోనే తొలి మహిళా విశ్వవిద్యాలయాన్ని డి.కె. కార్వే ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశాడు?
1) 1914 2) 1916
3) 1918 4) 1920

11. 'మొదటి రౌండ్ టేబుల్ సమావేశాన్ని' ప్రారంభించిన వారెవరు?
1) రెండో చార్లెస్
2) రెండో జేమ్స్ 3) ఐదో కింగ్ జార్జి
4) మొదటి చార్లెస్

12. పీష్వా పదవిని లార్డ్ హేస్టింగ్స్ ఏ సంవత్సరంలో రద్దు చేశాడు?
1) 1806 2) 1816
3) 1818 4) 1822

13. ఆంధ్రలో ఉప్పుసత్యాగ్రహంలో అరెస్టయిన తొలి మహిళ ఎవరు?
1) దుర్గాబాయి దేశ్‌ముఖ్
2) మాగంటి అన్నపూర్ణమ్మ
3) ఆచంట రుక్మిణీ లక్ష్మీపతి
4) యామినీ పూర్ణతిలకం

14. కింది వారిలో 'బొబ్బిలి యుద్ధం'తో సంబంధం లేని వారు?
1) తాండ్ర పాపారాయుడు
2) విజయరామరాజు
3) బుస్సీ 4) రాబర్ట్ క్లైవ్

15. జైలులో ఉండి ఐఎన్‌సీ అధ్యక్షుడిగా ఎన్నికైన వారెవరు?
1) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
2) ఎ.సి. మజుందార్
3) మోతీలాల్ నెహ్రూ
4) చిత్తరంజన్ దాస్

16. బాలశాస్త్రి జంబేకర్ స్థాపించిన పత్రిక ఏది?
1) వృత్తాంతిని 2) దిగ్దర్శన్
3) సోంప్రకాశ్ 4) వేద ప్రకాశ్

17. ఆచార్య వినోబాభావే భూదానోద్యమాన్ని పోచంపల్లిలో ఏ తేదీన నిర్వహించారు?
1) 1950 ఏప్రిల్ 18
2) 1951 మే 16
3) 1950 మే 16
4) 1951 ఏప్రిల్ 18

18. గాంధీ–ఇర్విన్ ఒప్పందం (1931 మార్చి 5) ఎక్కడ జరిగింది?
1) వారణాసి 2) పూనా
3) వార్ధా 4) ఢిల్లీ

19. 'రాజసౌధముల నగరం' అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) బొంబాయి
3) జైపూర్ 4) కలకత్తా

20. హైదరాబాద్‌లో ఏర్పడిన తొలి ప్రజా ప్రభుత్వంలో హోంశాఖ మంత్రి ఎవరు?
1) మెహదీ నవాజ్‌జంగ్
2) వినాయకరావు కొరాట్కర్
3) దిగంబరరావు బిందూ
4) జి.ఎస్. మేల్కోటే

21. 1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?
1) హైదరాలీ 2) టిప్పు సుల్తాన్
3) నిజాం అలీఖాన్ 4) సలాబత్ జంగ్

22. వందేమాతరం ఉద్యమ సమయంలో, 1907లో మద్రాస్ కేంద్రంగా ప్రారంభమైన బ్యాంక్ ఏది?
1) యూకో బ్యాంక్
2) ఆంధ్రా బ్యాంక్ 3) ఇండియన్ బ్యాంక్
4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

23. సర్ థామస్ మన్రో ఎక్కడ మరణించాడు?
1) ఆదోని 2) ముండ్లపాడు
3) లక్కిరెడ్డిపల్లి 4) పత్తికొండ

24. 'స్వరాజ్' అనే మాటను ఏ ఐఎన్‌సీలో మొదటగా ఉపయోగించారు?
1) 1906 2) 1908
3) 1909 4) 1910

25. 'యంగ్ బెంగాల్ ఉద్యమం' ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
1) 1824 2) 1826
3) 1828 4) 1832

26. కింది వారిలో 'మహర్షి' అనేది ఎవరి బిరుదు?
1) మోతీలాల్ నెహ్రూ
2) బులుసు సాంబమూర్తి
3) సి. రాజగోపాలాచారి
4) సి.ఆర్. దాస్

27. 'బెంగాల్ టైగర్' అని ఎవరిని పిలిచేవారు?
1) రాబర్ట్ క్లైవ్
2) లార్డ్ కారన్‌వాలీస్
3) లార్డ్ జార్జ్ బార్లో 4) లార్డ్ వెల్లస్లీ

28. 1773 రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరిస్తూ చేసిన చట్టం ఏది?
1) 1813 చార్టర్ చట్టం
2) 1833 చార్టర్ చట్టం
3) 1781 జుడికేచర్ చట్టం
4) 1793 చార్టర్ చట్టం

29. అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా కర్సన్ దాస్ ముల్జీ ఏ రాష్ట్రంలో పోరాటం చేశాడు?
1) ఒడిశా 2) గుజరాత్
3) మహారాష్ట్ర 4) బెంగాల్

30. తీర్థయాత్రలపై పన్ను రద్దు చేసిన గవర్నర్ జనరల్ ఎవరు?
1) మెట్కాఫ్ 2) ఆక్లాండ్
3) ఎలెన్‌బరో 4) డల్హౌసీ

31. భారతదేశంలో 'విప్లవాల కేంద్రం' అని పిలిచే ప్రాంతం ఏది?
1) దండి 2) చంపారన్
3) మీరట్ 4) కాన్పూర్

32. 'షాబందర్' అధికారి విధి?
1) అంతఃపుర విషయాలు
2) విద్యా విషయాలు
3) ఓడరేవు విషయాలు
4) యుద్ధ విషయాలు

33. ఫ్రెంచ్‌వారు భారతదేశాన్ని ఏ సంవత్సరంలో వదిలి వెళ్లిపోయారు?
1) 1954 2) 1959
3) 1961 4) 1962

34. శిశిరకుమార్ ఘోష్ 'అమృతబజార్' పత్రికను ఎక్కడ నుంచి ప్రచురించారు?
1) కలకత్తా 2) మద్రాస్
3) బొంబాయి 4) కాన్పూర్

35. యుద్ధాల్లో మరణించిన లేదా అంగవైకల్యం పొందిన బ్రిటిష్ సైనికుల సహాయార్థం ఏర్పాటు చేసిన నిధి?
1) వెల్లస్లీ నిధి
2) బెంటింక్ నిధి 3) మెట్కాఫ్ నిధి
4) క్లైవ్ నిధి

36. పూనా ఒప్పందం అంటే..?
1) షెడ్యూల్ కులాల వారి నియోజకవర్గాల్లో మార్పులు చేయకపోవడం
2) షెడ్యూల్ కులాల వారి నియోజకవర్గాలను జనరల్‌గా మార్పు చేయడం
3) జనరల్ నియోజకవర్గాల్లో కొన్నింటిని షెడ్యూల్ కులాల వారికి కేటాయింపు
4) షెడ్యూల్ కులాల వారికి కేటాయించిన నియోజకవర్గాలను పూర్తిగా రద్దు చేయడం

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) యానాం – ఫ్రెంచ్
2) గోవా – పోర్చుగీసు
3) పులికాట్ – డచ్చి
4) పైవన్నీ సరైనవే

38. స్వతంత్ర భారతదేశ తొలి గవర్నర్ జనరల్ ఎవరు?
1) సి. రాజగోపాలాచారి
2) లార్డ్ మౌంట్‌బాటెన్
3) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
4) కె.ఎం. ఫణిక్కర్

39. వాస్కోడిగామాకు సమకాలీనుడైన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
1) ఖిజిర్‌ఖాన్ 2) ముబారక్‌షా
3) సికిందర్ లోడి 4) ఇబ్రహీం లోడి

40. దాదాభాయ్ నౌరోజీ ఇంగ్లండ్‌లో స్థాపించిన సంస్థ ఏది?
1) ది లండన్ ఇండియన్ సొసైటీ
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ పేట్రియాట్స్ సొసైటీ
4) లండన్ పార్సీ సొసైటీ

41. అనిబిసెంట్ 'దివ్యజ్ఞాన సమాజ ప్రతినిధురాలి'గా ఏ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టారు?
1) 1905 2) 1907
3) 1910 4) 1912

42. 'పాలేరు' అనే నాటకం రాసిందెవరు?
1) ఎండ్లూరి సుధాకర్
2) కత్తి పద్మారావు
3) బొజ్జా తారకం
4) బోయి భీమన్న

43. ఉప్పు తయారీ, అమ్మకాలపై గుత్తాధిపత్యం పొందిన తొలి విదేశీయులు ఎవరు?
1) పోర్చుగీసువారు
2) డచ్చివారు 3) బ్రిటిషర్లు
4) ఫ్రెంచ్‌వారు

44. కింది వాటిలో సరికాని జత ఏది?
1) ప్రఫుల్ల చంద్రరాయ్ – బెంగాల్ కెమికల్ ఫ్యాక్టరీ
2) కామన్‌వీల్ పత్రిక – అనిబిసెంట్
3) ప్రాచ్య కళల అధ్యయన కేంద్రం – అవనీంద్రనాథ్ ఠాగూర్
4) రిప్పన్ కళాశాల స్థాపన – డబ్ల్యు.సి. బెనర్జీ

45. పోర్చుగీసువారితో పాటు క్రైస్తవ మత ప్రచారం కోసం భారత్ వచ్చిన వారెవరు?
1) హ్యూజినాట్స్
2) ప్యూరిటన్లు 3) టాబరెట్లు
4) జెస్యూట్లు

46. మైఖేల్ మధుసూదన్ దత్ ఏ భాషలో కవిత్వాన్ని వెలువరించారు?
1) కన్నడ
2) బెంగాలీ
3) పంజాబీ
4) ఒరియా

47. ఇంగ్లిష్‌వారిపై జిజియా పన్ను విధించిన మొగల్ రాజెవరు?
1) మొదటి షా ఆలం
2) బహదూర్‌షా జాఫర్
3) ఔరంగజేబు
4) షాజహాన్

48. 'అమర్ సోనార్ బంగ్లా...' గీతాన్ని రాసిన వారెవరు?
1) మైఖేల్ మధుసూదన్ దత్
2) ముల్కరాజ్ ఆనంద్
3) దీనబంధు మిత్ర
4) రవీంద్రనాథ్ ఠాగూర్

49. ఇంగ్లండ్‌లో ఉన్న 'ఇండియన్ హౌస్' ఎవరి కార్యాలయం పేరు ?
1) ఎస్.ఎ. డాంగే 2) వి.డి. సావర్కర్
3) దాదాభాయ్ నౌరోజీ
4) శ్యాంజీ కృష్ణవర్మ

50. 1930లో 'ముస్లిం లీగ్' వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?
1) పాట్నా 2) అలహాబాద్
3) లాహోర్ 4) ఢాకా

51. 'కలకత్తా చీకటి గది' ఉదంతంనాటి (1756 జూన్ 20) బెంగాల్ గవర్నర్ ఎవరు?
1) వన్సిట్టార్ట్ 2) రాబర్ట్ క్లైవ్
3) వాట్సన్ 4) డ్రేక్

52. కింది వాటిలో సరైన జత ఏది?
1) రామ్‌గఢ్ ఐఎన్‌సీ – 1940
2) సేనాపతి బాపట్ – అభినవ భారత్
3) ఓరుగంటి వెంకటసుబ్బయ్య – పల్లిపాడు ఆశ్రమం
4) పైవన్నీ సరైనవే

53. బక్సార్ యుద్ధం ఏ తేదీన జరిగింది?
1) 1764 అక్టోబర్ 22
2) 1791 నవంబర్ 16
3) 1757 ఆగస్టు 12
4) 1765 జూన్ 20

54. సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో ఇంగ్లండ్ ప్రధానమంత్రి ఎవరు?
1) రామ్సేమాక్ డోనాల్డ్
2) లాయిడ్ జార్జి 3) గ్లాడ్‌స్టోన్
4) స్టాన్లీ బాల్డ్విన్

55. శ్రీపాద అమృతడాంగే ప్రచురించిన పత్రిక ఏది?
1) లాంగల్ 2) ది సోషలిస్ట్
3) ధూమకేతు 4) ఆత్మశక్తి

సమాధానాలు

1) 4	2) 3	3) 1	4) 1	5) 4
6) 2	7) 1	8) 2	9) 1	10) 2
11) 3	12) 3	13) 3	14) 4	15) 4
16) 2	17) 4	18) 4	19) 4	20) 3
21) 2	22) 3	23) 4	24) 1	25) 1
26) 2	27) 4	28) 3	29) 2	30) 2
31) 4	32) 3	33) 1	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 3	40) 1
41) 2	42) 4	43) 1	44) 4	45) 4
46) 2	47) 3	48) 4	49) 4	50) 2
51) 4	52) 4	53) 1	54) 2	55) 2

What is the average speed of..



B. Ravipal Reddy
Director,
SIGMA,
Hyderabad.

BANK POs, Clerks Special
Quantitative Aptitude

TIME AND DISTANCE

"Time and Distance" is important topic for bank exams and other competitive exams. Here formulas, units and unit's conversion are important topics.

1. **Formulas**
   The sound system in cinema theatre is 'DTS'. It is very is to remember.
   D = T × S
   $T = \frac{D}{S}$; $S = \frac{D}{T}$
   D- Distance; T- Time, S-Speed
2. **Units**
   If Distance in km and Time in hours then Speed should be in: km/hr
   If Distance in meters and Time in sec. then Speed should be in: m/sec
3. **Units conversion**
   1 km = 1000 m
   1 hr = 3600 sec
   To convert speed from km/hr to m/sec, multiply by $\frac{5}{18}$
   To convert speed from m/sec to km/hr, multiply by $\frac{18}{5}$
4. If a person travelled two equal distances at '*x*' km/hr and '*y*' km/hr, then his average speed $= \frac{2xy}{x+y}$
5. If a person travelled three equal distances at '*x*' km/hr, '*y*' km/hr and '*z*' km/hr, then his average speed $= \frac{3xyz}{xy+yz+zx}$
6. If a person travelled two or more than two equal or unequal distances with different speeds, then his average speed $= \frac{\text{Total distance}}{\text{Total time}}$
7. If two persons A and B start at the same time from two points P and Q towards each other and after crossing they take T_1 and T_2 hours in reaching Q and P respectively, then
   A's Speed : B's Speed $= \sqrt{T_2} : \sqrt{T_1}$
8. If the time taken is constant, the distance travelled is proportional to the speed, that is, more the speed more the distance travelled in the same time.
9. If the speed is constant, the distance travelled is proportional to the time taken, that is, more the distance travelled, more the time taken at the same speed.
10. If the distance travelled is constant, the speed is inversely proportional to the time taken, that is , more the speed, less the time taken for the same distance travelled.

EXAMPLES

1. A car covers a distance of 816 km in 12 hours. What is the speed of the car?
   1) 60 km/hr 2) 62 km/hr
   3) 64 km/hr 4) Can't be determined
   5) None of these

Sol: Speed $= \frac{816}{12}$ =68 km/ hr ***Ans: 5***

2. A car travels a distance of 75 km at the speed of 25 km/hr. It covers the next 25 km of its journey at the speed of 5 km/hr and the last 50 km of its journey at the speed of 25 km/hr. What is the average speed of the car?
   1) 40 km/hr 2) 25 km/hr
   3) 15 km/hr 4) 12.5 km/hr
   5) None of these

Sol: Time taken to cover first 75 km of distance $= \frac{75}{25} = 3$ hrs
Time taken to cover next 25 km of distance $= \frac{25}{5} = 5$ hrs
Time taken to cover last 50 km of its journey $= \frac{50}{25} = 2$ hrs
Average Speed $= \frac{\text{Total distance}}{\text{Total time}}$
$= \frac{75+25+50}{3+5+2}$
$= \frac{150}{10} = 15$ km/hr ***Ans: 3***

3. The speed of truck is $\frac{1}{3}^{rd}$ of the speed of a train. The train covers 1230 km in 5 hours. What is the speed of the truck?
   1) 85 km/hr 2) 82 km/hr
   3) 81 km/hr 4) 87 km/hr
   5) None of these

Sol: The speed of the train
$= \frac{1230}{5} = 246$ km/hr
The speed of the truck
$= \frac{1}{3} \times 246 = 82$ km / hr ***Ans: 2***

4. The average speed of a bus is 2½ times the average speed of a tractor. The tractor covers 336 km in 21 hours. How much distance will the bus cover in 12 hours?
   1) 380 km 2) 440 km
   3) 360 km 4) 460 km
   5) None of these

Sol: The speed of the tractor
$= \frac{336}{21} = 16$ km/hr
The speed of the bus
$= \frac{5}{2} \times 16 = 40$km/hr
The bus covered distance in 12 hours = 12 × 40 = 480 km
Ans: 5

5. A man walks at the speed of 4 km/hr and runs at the speed of 8 km/hr. How much time will the man require to cover a distance of 24 km, if he completes half of his journey (12 km) walking and half of his journey running?
   1) 3 hours 2) 6 hours
   3) 12 hours 4) 5 hours
   5) None of these

Sol: The time of first half of his journey $= \frac{12}{4} = 3$ hours
The time of second half of his journey $= \frac{12}{8} = 1\frac{1}{2}$ hours
The time for total journey
$= 3 + 1\frac{1}{2} = 4\frac{1}{2}$ hours
Ans: 5

6. What is the respective ratio between the speed of train and speed of a car, if the car covered 364 km in 7 hours and the train covered 195 km in 3 hours?
   1) 5 : 4 2) 4 : 5
   3) 13 : 5 4) 5 : 13
   5) None of these

Sol: The required ratio
$= \frac{195}{3} : \frac{364}{7} = 65 : 52 = 5 : 4$
Ans: 1

7. A tourist bus covers a distance of 522 km at the speed of 58 km/hr in 11 hours. If the bus halted at a tourist spot in the middle of the journey, for how much time did it halt?
   1) 30 minutes 2) 1 hour
   3) 1 hr 30 minutes
   4) 2 hours
   5) None of these

Sol: The time for total journey (without halting)$= \frac{522}{58}$ =9 hours
The time for total journey (with halting) = 11 hours
The tourist bus halted time
= 11 − 9 = 2 hours
Ans: 4

Previous questions from different bank exams

1. The average speed of a bus is three-fifth of the average speed of a car which covers 3250 km in 65 hours. What is the average speed of the bus?
   1) 30 km/hr 2) 20 km/hr
   3) 35 km/hr 4) 36 km/hr
   5) None of these

Sol: The average speed of the car
$= \frac{3250}{65}$ =50 km/hr
The average speed of the bus
$= \frac{3}{5} \times 50$ =30 km/hr
Ans: 1

2. Two children A and B start running from the same points P along a circular path in opposite directions. The radius of the circular path is 14 meter. B's speed is 9 meter per minute and the two children meet each other after 4 minutes. What was A's speed in meters per minutes?
   1) 12 2) 14
   3) 11 4) 13
   5) None of these

Sol: The circumference of the circular path
$= 2\pi r = 2 \times \frac{22}{7} \times 14 = 88$ meters
Distance covered by
B = T× S = 4 × 9 = 36 meters
Remaining path to covered by A
= 88 − 36 = 52 meter
So, A covers the distance 52 meter in 4 minutes
A's speed $= \frac{52}{4} = 13$m/min. ***Ans: 4***

3. A car travels a distance of 45 km at the speed of 15 km/hr. It covers the next 50 km of its journey at the speed of 25 km/hr and the last 25 km of its journey at the speed of 10 km/hr. What is the average speed of the car?
   1) 40 km/hr 2) 24 km/hr
   3) 15 km/hr 4) 18 km/hr
   5) None of these

Sol: Time for first 45 km $= \frac{45}{15}$ =3hrs
Time for next 50 km$= \frac{50}{25} = 2$ hrs
Time for last 25 km $= \frac{25}{10}$ =2.5hrs
The average speed:
$= \frac{\text{Total distance}}{\text{Total Time}}$
$\frac{45+50+25}{3+2+2.5} = \frac{120}{7.5} = 16$ km/hr
Ans: 5

4. A car reached Raipur from Somgarh in 35 minutes with an average speed of 69 km/hr. If the average speed is increased by 36 km/hr, how much time will it take to cover the same distance?
   1) 24 min. 2) 27 min.
   3) 23 min. 4) 29 min.
   5) None of these

Sol: Speed = 69 km/hr
Time = 35 minutes $= \frac{35}{60}$ hours
Distance $= \frac{35}{60} \times 69$ km/hr
Second case Speed
= 69 + 36 = 105 km/hr
Second case time
$= \frac{35}{60} \times 69 \times \frac{1}{105} = \frac{23}{60} = 23$ minutes
Ans: 3

5. A person travelled from his house to office at 15 km/hr and office to house at 60 km/hr. The time for total journey is 30 minutes. Then find the distance between house and office?
   1) 6 km 2) 12 km
   3) 18 km 4) 24 km
   5) None of these

Sol: His average speed
$= \frac{2 \times 15 \times 60}{15+60}$
$= \frac{1800}{75} = 24$ km/hr
Time = 30 minutes = ½ hr
Total distance (house to office and office to house)
= ½ × 24 = 12 km
The distance between house and office $= \frac{12}{2} =$ 6 km. ***Ans: 1***

6. A person travelled from house to office at 3 km/hr and reached his office 9 minutes late, next day he travelled from house to office at 4 km/hr and reached 6 minutes early. Find the distance between house and office?
   1) 3 km 2) 5 km
   3) 4 km 4) 3 ½ km
   5) None of these

Sol: 1st day:
Let Distance = x km
Speed = 3 km/hr
Time = $\frac{x}{3}$ hrs
2nd day:
Distance = x km
Speed = 4 km/hr
Time $= \frac{x}{4}$ hrs
The time difference in 2 days
= 9 + 6 = 15 minutes
$= \frac{15}{60}$ hrs = ¼ hrs
According to the question
$\frac{x}{3} - \frac{x}{4} = \frac{1}{4}$
$4x - 3x = 3$
$x = 3$ km ***Ans: 1***

పూరించండి

కింద ఉన్న జంతువుల పేర్లు వాటికి ఎదురుగా ఉన్న ఖాళీలలో పూరించండి



G _ _ B _ _ _


_ O _ _ E

_ E _

R _ _ _ _ _ E _

_ _ _ K

దారి చూపండి..!



ఔనా!



మన కనురెప్పలపై సగటున 550 వెంట్రుకలు ఉంటాయి



ప్రాచీన ఈజిప్టులో పిల్లిని ప్రమాదవశాత్తూ చంపినా ఉరిశిక్ష విధించేవారు



చదరంగం పుట్టింది మనదేశంలోనే. కాలక్రమంలో విశ్వమంతా వ్యాప్తిచెందింది.



ప్రపంచవ్యాప్తంగా అపరిశుభ్ర నీటి కారణంగా ఏటా 34 లక్షల మంది మరణిస్తున్నారు

నాన్నా చెప్పవా?

రాబీస్ వ్యాధి కుక్కలు కరిస్తేనే వస్తుందా?



లూయిపాశ్చర్ అనే శాస్త్రవేత్త క్రీ.శ.1885లో రాబీస్ వ్యాధికి టీకా మందుని కనిపెట్టడానికి ముందు ఈ ప్రపంచాన్ని గడగడలాడించిన వ్యాధుల్లో రాబీస్ ఎన్‌సిఫిలిటీస్ వ్యాధి కూడా ఒకటి. ఇది ఒకానొక వైరస్ ద్వారా వస్తుంది. ఈ వైరస్‌ని కలిగి ఉండే కుక్కలు మనుషులను కరిచినప్పుడు, కొరికినప్పుడు అయిన గాయాల ద్వారా వ్యాధికి సంబంధించిన వైరస్‌లు మనుషుల శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఆ తరువాత గాయం ఉన్న చోట ఉండే నాడీకణాల ద్వారా కేంద్ర నాడీమండలంలోకి చేరుకుని, శరీరంలోని అన్ని నాడుల్లోకి వైరస్ వ్యాపిస్తుంది. ఆ తరువాత దాదాపుగా మన శరీరంలోని ప్రతి అవయవం పైన వైరస్ తన ప్రభావాన్ని చూపిస్తుంది. వ్యాధి ఎంత కాలానికి మొదలవుతుంది అనేది కుక్క కరిచిన ప్రదేశంపై ఆధారపడి ఉన్నప్పటికి సాధారణంగా 8 వారాలలో వ్యాధి లక్షణాలు కనిపించడం మొదలవుతాయి. కుక్క కరిచిన చోట నొప్పి, దురదతో మొదలై క్రమక్రమంగా తలనొప్పి, వాంతులు, విరోచనాలు వంటి పలు దశలను దాటి, వివిధ రకాల మానసిక వైకల్యాలు, భయాలు మొదలవుతాయి. ముఖ్యంగా రాబీస్ వ్యాధి వచ్చిన వ్యక్తులు నీరన్నా, నీటి చప్పుడన్నా హడలిపోతారు. వ్యాధి బాగా ముదిరాక గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యవస్థకు పక్షపాతం వచ్చి వ్యాధిగ్రస్తుడు చనిపోతాడు. రాబీస్ వ్యాధి కుక్కల ద్వారానే కాక కోతులు, గబ్బిలాలు, రకూన్స్, నక్కలు, తోడేళ్లు, ముంగిసలు, ఇంకా ఇతర మాంసాహార వన్య ప్రాణుల ద్వారా కూడా మనుషులకు సంక్రమించవచ్చు. ఇలాంటి జంతువులు ఏవి కొరికినా వాటి ద్వారా కూడా రాబీస్‌వ్యాధి వచ్చే అవకాశం టుంది. అయితే పాములు, తాబేళ్లు, ఉడుతలు, కుందేళ్లు, తేనెటీగలు, పక్షులు వంటి కొన్ని జంతువులు మాత్రం రాబీస్ వ్యాధికారక క్రిమి వాహకాలుగా ఉండవు.

జవాబులు: Ans: gobbler, goose, hen, rooster, duck


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి.






పక్కన ఉన్న నాలుగు నీడల్లో ఇక్కడ ఉన్న కుందేలు బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి.






బొమ్మను గీయండి - రంగులు వేయండి

కింద ఉన్న బొమ్మను చూసి, ఖాళీ గళ్లలో బొమ్మను అలాగే గీయండి. రంగులు వేయండి.



చుక్కలు కలపండి - రంగులు వేయండి





5న బేస్‌బాల్ సబ్ జూనియర్ జట్ల ఎంపిక

ఒంగోలు: ఈ నెల 5న కర్నూలు రోడ్డులోని క్విస్ హైస్కూలు ఆవరణలో ప్రకాశం జిల్లా బేస్‌బాల్ సబ్ జూనియర్ బాలబాలికల క్రీడా జట్ల ఎంపిక జరుగుతుందని ప్రకాశం జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి వి.వేమారెడ్డి, అధ్యక్షులు ఎన్.శ్రీనివాసరెడ్డిలు మంగళవారం తెలిపారు. ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. సెలక్షన్‌కు 2002 జనవరి నుంచి 2004 డిసెంబర్ మధ్య కాలంలో పుట్టిన వారు మాత్రమే అర్హులన్నారు. ఎంపికకు హాజరయ్యేవారు తప్పనిసరిగా పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాన్ని వెంట తెచ్చుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 7702479580 నంబర్‌ను సంప్రదించాలన్నారు. ఎంపికైన క్రీడా జట్లు ఆగస్టు 18 నుంచి 20వ తేదీ వరకు కడప జిల్లా జమ్మలమడుగులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరు కావాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

నేడు జిల్లా మహిళా ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

చీరాలరూరల్:

జిల్లా మహిళా ఫుట్‌బాల్ జట్టు ఎంపిక కార్యక్రమాన్ని ఒంగోలులోని ఏబీఎం కాలేజీ క్రీడా మైదానంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ గొర్రెముచ్చు ప్రసన్న కుమార్ (చిన్ని) సోమవారం తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళా ఫుట్‌బాల్ క్రీడాకారిణులు సాయంత్రం 4 గంటలలోపు క్రీడా మైదానంలో రిపోర్టు చేయాలని ఆయన కోరారు. జిల్లా జట్టుకు ఎంపికైన వారు రాష్ట్ర జట్టులో పాల్గొంటారని, ఆగస్టు 12, 13 తేదీల్లో చీరాలలో నిర్వహించే ఇండిపెండెంట్స్ డే ఫుట్‌బాల్ రాష్ట్ర జట్టులో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

రిమ్స్‌లో మొదటి సంవత్సరానికి అడ్మిషన్లు

ఒంగోలు సెంట్రల్: ఒంగోలు రిమ్స్ కళాశాలలో మొదటి సంవత్సరం వైద్య విద్యకు అడ్మిషన్లు ప్రారంభించారు. వంద సీట్లకు గాను సోమవారానికి 54 మంది విద్యార్థులు కళాశాలలో చేరారు. రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వల్లీశ్వరి విద్యార్థులకు అడ్మిషన్ పత్రాలు జారీ చేశారు.

జిల్లాపై కక్ష సాధింపు తగదు

- ముఖ్యమంత్రిని హెచ్చరించిన మాజీ మంత్రి వడ్డే
- ఇంతటి మోసకారి ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదు: రావుల వెంకయ్య
- రైతులతో పెట్టుకుంటే తగిన మూల్యం తప్పదు : కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజగోపాల్‌రెడ్డి
- జామాయిల్, సుబాబుల్‌కు గిట్టుబాటు ధర కల్పించాలంటూ ధర్నా
- రాష్ట్రమంతటా ఒకే ధర అమలు చేయాలని డిమాండ్
- కర్రకు తాట తీసి అమ్మే విధానాన్ని తొలగించాలి
- ఎనిమిది డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేత



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి

ఒంగోలు టూటౌన్ :

ప్రకాశం జిల్లాపై కక్ష సాధింపు చర్య తగదని వ్యవసాయశాఖ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు ముఖ్యమంత్రిని హెచ్చరించారు. జిల్లాలోని సుబాబుల్, జామాయిల్ రైతులు గిట్టుబాటు ధర కోసం సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక జిల్లా అధ్యక్షులు చుండూరి రంగారావు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయశాఖ మాజీ మంత్రి వడ్డే సోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ ఏ వ్యవసాయ ఉత్పత్తులకైనా రాష్ట్ర మంతటా ఒకే ధర ఉంటుంది. కానీ సుబాబుల్, జామాయిల్ ధరలు జిల్లాకో రకంగా ఉండటమేమిటి... కర్రకు తాట తీసి అమ్మటం ఏంటి...? ముఖ్యమంత్రి ఇంత పక్షపాత ధోరణి అవలంబించడం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. గిట్టుబాటు ధర కల్పించకుండా కాంట్రాక్టర్లు దోచుకుంటా ఉంటే చూస్తు ఉండటం ఏంటని ప్రశ్నించారు. పద్ధతి మార్చుకోకపోతే తీవ్రంగా నష్టపోతారని ఘాటుగా హెచ్చరించారు. రాష్ట్ర మంతటా ఒకే ధర అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఇదే సందర్భంలో రామాయపట్నం పోర్టు గురించి ప్రస్తావించారు. దుగ్గరాజు పట్నంలో పోర్టు నిర్మాణం వీలుకాదని న్యాయస్థానం చెప్పినా కూడా రామాయపట్నంలో నిర్మించేందుకు ముఖ్యమంత్రి సానుకూలం తెలపకపోవడం పక్షపాత ధోరణియే నన్నారు. జిల్లాపై ఇంత కక్ష సాధింపా.. అంటు నివ్వెరపోయారు. పోర్టు నిర్మాణానికి రూ. 25 వేల కోట్లు ఇస్తానన్నా స్పందించకపోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రకాశం జిల్లా కన్నా చిత్తూరు జిల్లాలో పార్టీకి తక్కువ ఎమ్మెల్యే సీట్లు వచ్చాయి కదా.. మరి అక్కడ అభివృద్ధి చేస్తూ.. ఈ జిల్లాను పట్టించుకోవడం లేదన్నారు.

ప్రభుత్వం బాధ్యతరహితంగా వ్యవహరిస్తోంది

ఆల్‌ఇండియా కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షుడు రావుల వెంకయ్య మాట్లాడుతూ ఎస్‌పీఎం (సిరిపూర్ కాగాజ్‌కంపెనీ) మూడు సంవత్సరాలుగా రైతులకు రూ.7 కోట్లకు పైగా బకాయిలను రైతులకు చెల్లించాలని తెలిపారు. అయితే ప్రభుత్వం వాటిని రైతులకు అందించకుండా బాధ్యతారహితంగా వ్యవహరించడం తగదన్నారు. కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు గుర్నాథరావు మాట్లాడుతూ రైతులకిచ్చిన హామీలను అమలు చేయకుండా అమరావతి, పోలవరం గురించి మాట్లాడటంపై మండిపడ్డారు. రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షుడు ఎర్నేని నాగేంద్రం మాట్లాడుతూ రైతు సమస్యలు విస్మరించిన ఏ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాలేదని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు మారెడ్డిసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక రకమైన హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చిన తరువాత నిద్ర నటిస్తున్న ముఖ్యమంత్రికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కె. అరుణ, వర్జీనియా పొగాకు రైతుల సంక్షేమ సంఘం నాయకులు చుంచు శేషయ్య, కాంగ్రెస్ కిసాన్ సంస్థ జిల్లా అధ్యక్షుడు వి. రాజగోపాల్‌రెడ్డి, మారెళ్ల బంగారు బాబు, పి.వి. శేషయ్య తదితరులు మాట్లాడారు. కర్రకొనుగోలులో దళారుల దోపిడికి అరికట్టకపోతే ఐక్య ఉద్యమాలు చేయకతప్పదని హెచ్చరించారు. ముగ్గురు కేబినేట్ మంత్రులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, పేపర్ మిల్లుల ప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధుల సమక్షంలో నిర్ణయించిన ధరలు ఈ రోజుకి అమలుకాకపోవడం ప్రభుత్వం నిర్లక్ష్యమేనని దుమ్మెత్తి పోశారు. రైతుల ఐక్యతను దెబ్బతీసే 143 జీఓని వెంటనే రద్దు చేయాలన్నారు. పేపరు కంపెనీల కొమ్ముకాయడంపై రైతు సంఘాలు మండిపడ్డాయి. ఇంతటి దుర్మార్గమైన పాలనను, మాయమాటలు ఎన్నడు చూడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అనంతరం జిల్లా కలెక్టర్‌కు ఎనిమిది డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. రాష్ట్రమంతటా ఒకే ధర అమలు చేయాలని, 143 జీఓ ఎత్తివేయాలని, ఎస్‌పీఎం కంపెనీ నుంచి రైతుల బకాయిలు వెంటనే ఇప్పించాలని, జిల్లాలో పేపరు మిల్లు ఏర్పాటు చేయాలని, కర్ర తాట తీసి అమ్మే విధానాన్ని తొలగించాలని ఇలా ఎనిమిది డిమాండ్లతో కూడిన వినతిపత్రం కలెక్టర్‌కు అందించారు. నిరసనలో రైతు నాయకులు సుధాకర్, నరసింహారావు, కనకరావు మాదిగ, సుబాబుల్, జామాయిల్ రైతులు పాల్గొన్నారు.

ఎం.ఆర్. వ్యాక్సిన్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

– కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశం



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్

ఒంగోలు టౌన్: జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఆగస్టు 1 నుంచి 17వ తేదీ వరకు తట్టు, పొంగు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ వి. వినయ్‌చంద్ ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఎం.ఆర్. వ్యాక్సిన్ కార్యక్రమ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల్లోపు పిల్లలకు తట్టు, పొంగు వ్యాధి రాకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో టీకాలు వేయించుకోవల్సిన వారు 8,95,517 మంది ఉన్నారని, తొలిదశలో 4320 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని 5,71,925 మంది విద్యార్థులకు టీకాలు వేయాలని సూచించారు. టీకాలు వేసే సమయంలో నిర్లక్ష్యంగా ఉండరాదన్నారు. ఇందుకోసం నియమించిన 3,764 బృందాలు టీకాల కార్యక్రమం సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఒక్కో బృందంలో ఆరోగ్య కార్యకర్త, ఆశ కార్యకర్త, అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా ఉంటారన్నారు. టీకాలకు ఎక్కడా లోటు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు అభివృద్ధి సంస్థ, మెప్మా, విద్యాశాఖలు, సమన్వయంతో ఎం.ఆర్. వ్యాక్సిన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, డీఎంహెచ్‌ఓ యాస్మిన్, అడిషనల్ డీఎంహెచ్‌ఓ పద్మావతి, డీఐఓ సరళాదేవి, రిమ్స్ డైరెక్టర్ వల్లీశ్వరి, సాంఘిక సంక్షేమశాఖ డీడీ లక్ష్మీసుధ, మహిళా శిశు అభివృద్ధి సంస్థ ఇన్‌చార్జి పీడీ లక్ష్మీదుర్గ తదితరులు పాల్గొన్నారు.

సింగరకొండ దర్శిని



అద్దంకి: హేవళంబి నామ సంవత్సరం వర్షరుతువు స్వాతి నక్షత్రం శ్రావణ మాసం దక్షిణాయానం నవమి సందర్భంగా ప్రసన్నాంజనేయ స్వామి, లక్ష్మీ నరసింహస్వామి ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని ఆలయ వేదపండితుడు వంగల హరిశంకరావధాని తెలిపారు. క్షేత్రప్రాధాన్యం ఉన్న మంగళవారం ఆంజనేయ స్వామికి సింధూరపూజతోపాటు, ఆకు పూజ చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని చెప్పారు. 6 నుంచి 7 గంటల మధ్య కాలంలో అభిషేకం, మధ్యాహ్నం 1 నుంచి 1.30 గంటల వరకు పంచ హారతులు, 1.30 నుంచి 2 గంటల వరకు దర్శనానికి అనుమతిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు శ్రీ సువర్చలా సహిత దక్షిణాభిముఖ ప్రసన్నాంజనేయ స్వామి ఉత్సవ మూర్తులకు పల్లకీ సేవ నిర్వహిస్తారు. రాత్రి 7 నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసి వేస్తారు. నిత్య అన్నదానంలో భాగంగా నేడు 150 మంది భక్తులకు ఆలయ కల్యాణమండపంలో అన్నదానం నిర్వహిస్తారు.

కప్పలకు పెళ్లి



కప్పలను ఊరేగిస్తున్న వేములకోట గ్రామస్తులు

వర్షాలు కురవాలి వానదేవుడా.. వరి చేలు పండాలి వానదేవుడా అంటూ మార్కాపురం మండలం వేములకోట గ్రామంలో సోమవారం కప్పలకు పెళ్లి చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలయినా వర్షాలు లేకపోవడంతో పంటలు సాగు కాక రైతులు ఆందోళన చెందుతున్నారు. సంప్రదాయ పద్ధతుల్లో భాగంగా గ్రామస్తులు కప్పలకు పెళ్లి చేసి వేపాకులు కట్టి ఊరేగించారు. ఇలా చేస్తే వర్షాలు పడతాయని గ్రామస్తులకు ఓ నమ్మకం. *- మార్కాపురం*



బ్యాంక్ లాకర్ కీ మిస్సయిందా..! అయితే ఇలా

సాక్షి, ఒంగోలు : ఆన్‌లైన్ లావాదేవీలు పెరుగుతుండటంతో సామాన్యులు సైతం బ్యాంకింగ్ సేవలపై దృష్టి పెడుతున్నారు. ఈ నేపథ్యంలో విలువైన వస్తువులు, పత్రాలు దాచుకోవడానికి చాలామంది బ్యాంకులనే ఆశ్రయిస్తున్నారు. ఆభరణాలు, విలువైన వస్తువులు లాకర్ సౌకర్యం ఉన్న బ్యాంకుల్లోనే దాచుకుంటున్నారు. సాధారణంగా ఖాతాదారులకు బ్యాంకు లాకర్ కేటాయించిన సందర్భంలోనే బ్యాంకు అధికారులు ఆ లాకర్ వినియోగించుకోవడానికి తాళం చెవిని ఇస్తారు. మరో తాళం బ్యాంక్ అకౌంటెంట్/బ్యాంక్ మేనేజర్ వద్ద ఉంటుంది. ఈ రెండు తాళం చెవులు ఉంటేనే తప్ప లాకర్ ఓపెన్ కాదు. అయితే బ్యాంక్ అధికారులు మీకు ఇచ్చిన తాళం మిస్ అయితే, కొత్త తాళం చెవి కోసం ఏం చేయాలో తెలుసుకుందాం.

ఖాతాదారుడిదే బాధ్యత

బ్యాంకు లాకర్‌లో ఉండే వస్తువులను క్రమ పద్ధతిలో పెట్టుకోవడం, లాకర్ తాళం చెవిని జాగ్రత్తగా భద్రపరుచుకోవడం ఖాతాదారుడి బాధ్యతే అని బ్యాంక్ అధికారులు అంటున్నారు. మీ పొరపాటు వల్ల లాకర్ తాళం పోయినపుడు, లాకర్‌లోని వస్తువులు పోతే అందుకు సంబంధించి బ్యాంక్ సిబ్బంది ఎలాంటి బాధ్యత తీసుకోరు. లాకర్ కేటాయింపునకు సంబంధించిన ఒప్పంద పత్రాల్లోనే ఈ విషయం స్పష్టంగా ఉంటుంది.

లాకర్ బుక్‌లో సంతకం

లాకర్ ఓపెన్ చేసే ప్రతిసారి ఖాతాదారుడు బ్యాంక్ లాకర్ బుక్‌లో సంతకం తప్పనిసరిగా చేయాలి. ఆ తర్వాత బ్యాంక్ సిబ్బంది వచ్చి లాకర్ గదిలోకి తీసుకెళ్లి అతని దగ్గర ఉన్న తాళం చెవి, ఖాతాదారుడి వద్ద ఉన్న తాళం చెవి ఉపయోగించి లాకర్ ఓపెన్ చేస్తారు. రెండు కీలు ఉపయోగిస్తేనే లాకర్ ఓపెన్ అవుతుంది. ఒకవేళ పోయిన లాకర్ కీ ఎవరైనా తస్కరించి/దొరికిన సందర్భంలో బ్యాంక్ అధికారులు ఏమరపాటుతో ఖాతాదారుడి వివరాలు సరిగా చెక్ చేయకుండా ఓపెన్ చేస్తే, దానికి బ్యాంక్ అధికారులు ఎటువంటి బాధ్యత ఉండదు. ఒక ఖాతా లాకర్‌కు ఇద్దరు లేదా ముగ్గురు వరకూ లాకర్ తెరిచే సభ్యులుగా మాత్రమే అధికారులు అనుమతిస్తారు.

బ్యాంక్ అధికారులకు తెలియజేయాలి

ముందుగా బ్యాంక్ లాకర్ తాళం చెవి పోయిన వెంటనే ఖాతాదారులు వెంటనే తమ బ్యాంక్ బ్రాంచ్ అధికారులకు తెలియజేయాలి. దాంతో బ్యాంక్ అధికారులు ఆ లాకర్ ఎవరూ ఆపరేట్ చేయకుండా చర్యలు తీసుకుంటారు. తాళం చెవి పోయిన విషయం బ్యాంకుకు తెలియజేసేటప్పుడే మీ కీ లేదా లాకర్ నంబర్ తెలియజేయాలి.

కొత్త తాళం చెవి కోసం..

తాళం చెవి పోయిందని రాతపూరకంగా తెలియజేశాక బ్యాంకులు లాకర్‌ను తయారు చేసిన కంపెనీ ప్రతినిధిని పిలిపించి ఖాతాదారుడి సంరక్షణలో లాకర్ బ్రేక్ చేసి ఓపెన్ చేస్తారు. తర్వాత కొత్త లాకర్ తాళం చెవి ఇస్తాయి. ఇందు కోసం ఆయా బ్యాంకులు రూ.250 నుంచి రూ.1,200 వరకూ సర్వీస్ చార్జీలు లేదా జరిమానా కింద వసూలుచేస్తాయి. అలానే లాకర్ తయారుచేసిన కంపెనీ వ్యక్తి వచ్చినందుకు, లాకర్ బ్రేకింగ్, మళ్లీ కొత్తగా ఇచ్చే తాళానికి కూడా కలుపుకుంటే మొత్తం రూ.3 వేల వరకూ మరో కీ కోసం ఖర్చవుతుంది. కాబట్టి, మీ బ్యాంక్ లాకర్ కీ విషయంలో జాగ్రత్త సుమా!

లాకర్ బ్రేక్ చేసినందుకు రూ.1,150

ఎస్‌బీఐ గైడ్‌లైన్స్ ప్రకారం కీ మిస్సయిన నేపథ్యంలో ఖాతాదారుడి అభ్యర్థన మేరకు లాకర్ బ్రేక్ చేసినందుకు రూ.1,150 చెల్లించాలి. తర్వాత లాకర్ తయారుచేసిన సంబంధిత టెక్నీషియన్ వచ్చినందుకు రవాణా చార్జీలు, కొత్త లాకర్ కీ తయారుచేసి ఇచ్చినందుకు ఆయా కంపెనీ సూచించిన మొత్తం చెల్లించాల్సి ఉంటుంది, భవిష్యత్‌లో ఎస్‌బీఐ లాకర్‌లకు ఐరిష్ స్కాన్, బయోమెట్రిక్ విధానం తీసుకువచ్చేందుకు ఉన్నత అధికారులు పరిశీలిస్తున్నారు.

గిరిజన యువతులకు ఆర్థిక భరోసా..

గిరి పుత్రిక కల్యాణ పథకం

వివాహ కానుకగా రూ.50 వేలు ప్రోత్సాహకం

ఏపీ ఈ-పాస్ ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌కు అవకాశం

సాక్షి, ఒంగోలు :

గిరిజన యువతులకు వివాహం చేసుకునేందుకు ఆర్థిక భరోసాగా గిరిజన సంక్షేమ శాఖ అందిస్తున్న పథకం 'గిరి పుత్రిక కల్యాణ పథకం'. వివాహం చేసుకునే గిరిజన యువతులు ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పిస్తే, అర్హులైన వారికి ఆ శాఖ ద్వారా ప్రోత్సాహంగా రూ.50 వేలు అందజేస్తుంది. ముందుగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని, పెళ్లైన తర్వాత వివాహం జరిగినట్లు ఆధారాలు, వివరాలు తిరిగి ఆన్‌లైన్‌లో పొందుపరిస్తే 60 రోజుల్లో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అధికారులు ఈ రూ.50 వేలు నగదు ప్రోత్సాహకాన్ని ఒకే దఫాగా అందజేస్తారు.



విచారణ ఇలా :

- ఆన్‌లైన్‌లో చేసుకున్న దరఖాస్తును తహసీల్దార్ స్థానిక సిబ్బందిచే గిరిజన యువతి చిరునామా తదితర వివరాలు విచారణ చేసి ఆ రిపోర్టును తిరిగి తహసీల్దార్ జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయానికి ఆన్‌లైన్‌లో వారం రోజుల లోపు పంపిస్తారు.
- ఆన్‌లైన్‌లో సంబంధిత తహసీల్దారు పరిశీలించిన దరఖాస్తును ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి/జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి పరిశీలించి అర్హత ఉంటే సంబంధిత గిరిజన యువతికి అందుబాటులో ఉన్న బడ్జెట్ (ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు/ ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులు)ననుసరించి నేరుగా దరఖాస్తు చేసుకున్న గిరిజన యువతి బ్యాంకు ఖాతాకు ప్రోత్సాహం రూ.50 వేలను అధికారులు జమ చేస్తారు.

వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సిన ధ్రువ పత్రాలు :

- దరఖాస్తుతో పాటు యువతి, వరుడి జనన ధ్రువ పత్రం, ఆధార్ కార్డు, రేషన్‌కార్డులు దరఖాస్తుతో పాటు అప్‌లోడ్ చేయాలి. (ఎస్సెస్సీ సర్టిఫికెట్‌ను జనన ధ్రువీకరణ పత్రంగా పరిగణిస్తారు. లేని పక్షంలో మీ సేవా కేంద్రం నుంచి జనన ధ్రువీకరణ పత్రం పొందాలి)
- ఎస్టీ కమ్యూనిటీకి చెందినట్లు అధికారిక ధ్రువీకరణ పత్రం (కుల ధ్రువీకరణ పత్రం)
- పెళ్లి కుమార్తె సేవింగ్ బ్యాంక్ ఖాతా పాస్‌బుక్ ఫొటో ఉండేలా మొదటి పేజీ జిరాక్స్ కాపీ (ఖాతా నంబరు తదితర కోడ్స్ కనిపించేలా)
- వివాహ పత్రికతో పాటు గ్రామ పంచాయతీ/ చర్చి/ మస్జిద్/ వివాహం చేసే ఏదైనా అర్హత గల సంస్థ లేదా కార్యాలయం పలానా తేదీలో వివాహం జరిగిందని నిర్ధారిస్తూ ధ్రువపత్రం.

దరఖాస్తు విధానం

- మీ సేవాకేంద్రాల్లో గాని, స్వయంగా ఆన్‌లైన్‌లో గాని దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఆన్‌లైన్‌లో epass.apcfss.in వెబ్‌సైట్‌లో లాగిన్ అయి కనిపించే వెబ్‌సైట్ ముఖచిత్రం కింది భాగంలో 'గిరి పుత్రిక కల్యాణ పథకం' ఇమేజ్ వద్ద క్లిక్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

అర్హతలు

- దరఖాస్తు చేసుకునే యువతి ఎస్టీ సామాజిక వర్గానికి చెందినవారై ఉండాలి.
- ఆ యువతి కుటుంబం ఆంధ్రప్రదేశ్‌లో నివసిస్తూ ఉండాలి
- యువతికి 18 ఏళ్లు నిండి ఉండాలి.
- ఆమె తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలు మించరాదు.

నా భూమిని కాజేశారు

'1983లో సర్వే నం.137/2లో 4.30 ఎకరాల భూమి ప్రభుత్వం ఇచ్చింది. పట్టాదారు పాస్ పుస్తకం కూడా ఇచ్చారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా బోరు కూడా వేయించుకున్నాను. పత్తి, మిర్చి పంట పండించుకుంటూ బతుకుతున్నా. గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై రికార్డులను ట్యాంపరింగ్ చేసి మరొకరి పేరున పట్టాలు పుట్టించారు' అని పెద్దారవీడు మండలం ప్రగళ్లపాడుకు చెందిన చీదెళ్ల పిచ్చయ్య వాపోయాడు. తన భూమిని గ్రామానికి చెందిన పిక్కిలి తిరుపతయ్య పేరున రిజిస్ట్రేషన్ చేశారంటూ ఆ వ్యక్తితో కలిసి వచ్చి జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశాడు. పిక్కిలి తిరుపతయ్య అల్లుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తుంటాడని, రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై తన భూమిని ఆయన పేరున రాశాడని బాధితుడు తెలిపాడు. ఈ విషయమై పక్కనే ఉన్న పిక్కిలి తిరుపతయ్యను అడిగితే మా అల్లుడు రిజిస్ట్రేషన్ ఆఫీసుకు తీసుకువెళ్లి వేలిముద్రలు వేయమంటే వేశానని చెప్పడం గమనార్హం.



తన భూమి పట్టాలను ట్యాంపరింగ్ చేశారంటున్న పిచ్చయ్య

కుతికపై కాలుపెట్టి తొక్కుతానంటున్నాడు

'కనిగిరి మండలం కొత్తపాలెం గ్రామ సర్వే నెం 247/2లో 3.24 ఎకరాల భూమి ఉంది. మరో సర్వే నం.229/3లో 58 సెంట్ల భూమి ఉంది. ముగ్గురు అన్నదమ్ములం ఈ భూములను సాగు చేసుకుంటున్నాం. మా అన్న గురిజాల పెదమాలకొండయ్య చనిపోయాడు. అన్న కుమారుడు అదే పేరు పెట్టుకొని తాము ఉమ్మడిగా సాగు చేసుకుంటున్న భూమిని రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై పట్టా పుట్టించి రమణారెడ్డి అనే ఆసామికి అమ్మాడు. ఆ భూమిలోకి అడుగుపెడితే కుతికపై కాలుపెట్టి తొక్కుతానని ఆ ఆసామి బెదిరిస్తున్నాడు' అని గురిజాల చినమాలకొండయ్య, గురిజాల నాగయ్య వాపోయారు. ఉమ్మడి ఆస్తిగా ఉన్న ఆ భూమిని తమ అన్న కుమారుడు ఎనిమిది నెలల క్రితం రెవెన్యూ అధికారుల సహకారంతో అమ్మాడని వివరించారు. తాము జీవించి ఉండగా ఆ భూమిపై సర్వ హక్కులు తమకే ఉన్నాయని, అందుకే అక్రమంగా పట్టా పుట్టించాడన్నారు. రమణారెడ్డి అనే వ్యక్తి తమను పొలంలోకి అడుగుపెట్టనీయడం లేదని, ఇంటికి వెళ్తే బండ కింద పెడతానని బెదిరిస్తున్నాడన్నారు. తమకు జరిగిన అన్యాయం గురించి తహశీల్దార్ కార్యాలయానికి వెళ్తే వీఆర్‌ఓ దగ్గరకు రానీయడం లేదని వాపోయారు. కళ్లు ఎర్ర చేస్తూ తమను అక్కడ నుంచి పంపిస్తున్నాడన్నారు.



భూమిలో అడుగుపెడితే కుతికపై కాలితో తొక్కుతానన్నాడని వాపోతున్న గురిజాల చినమాలకొండయ్య, నాగయ్య

భూతాల్లా పీక్కుతింటున్నారు



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్, జేసీ

రెవెన్యూ ఆగడాలకు అడ్డుకట్ట వేసి

న్యాయం చేయండి

జిల్లా ఉన్నతాధికారులను వేడుకున్న బాధితులు

మీ కోసంలో సగం అర్జీలు భూ సమస్యలపైనే..



మీకోసంలో అర్జీలు ఇచ్చేందుకు బారులుదీరిన ప్రజలు

ఒంగోలు టౌన్ : 'మా భూములకు అక్రమంగా పట్టాలు పుట్టించేస్తున్నారు. మరొకరి పేరున మార్చేస్తున్నారు. మా భూముల్లోకి వెళ్తుంటే ఆక్రమణదారులు దౌర్జన్యానికి పాల్పడుతున్నారు. మాకు న్యాయం చేయండని తహశీల్దార్ కార్యాలయాలకు వెళ్తే సమాధానం చెప్పే నాథుడే లేడు. మీరైనా జోక్యం చేసుకుని న్యాయం చేయండి' అని జిల్లా నలుమూలల నుంచి అనేక మంది బాధితులు జిల్లా కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్, జాయింట్ కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డిని వేడుకున్నారు. సోమవారం స్థానిక సీపీఓ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మీకోసంలో సగం అర్జీలు భూ సమస్యలకు సంబంధించినవే కావడం విశేషం. జిల్లా ఉన్నతాధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పి పంపారు.

అసైన్డ్‌ను పట్టా ల్యాండ్‌గా మార్చేశారు

అసైన్డ్ ల్యాండ్‌ను పట్టా ల్యాండ్‌గా మార్చేయడంతోపాటు మరొకరి పేరున రెవెన్యూ అధికారులు రిజిస్ట్రేషన్ చేయించి తనకు అన్యాయం చేశారని చిన్నగంజాం మండలం మున్నంవారిపాలేనికి చెందిన దండుప్రోలు రాఘవులు వాపోయాడు. సర్వే నం.671లో 54 సెంట్ల భూమిలో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపాడు. అయితే రెవెన్యూ అధికారులు అసైన్డ్ ల్యాండ్‌ను పట్టా ల్యాండ్‌గా మార్చేసి పి.దస్తగిరి, పి.శ్రీనివాసరావు పేరు మీద 2016లో రిజిస్ట్రేషన్ చేశారన్నారు. ఈ విషయమై తాను కోర్టును ఆశ్రయించానని, తనకు న్యాయం చేయాలని బాధితుడు వేడుకున్నాడు.

రొయ్యల చెరువుల పంపిణీలో అన్యాయం చేశారు

'1984 సంవత్సరంలో అప్పటి జిల్లా కలెక్టర్ 60 మంది దళితులకు డీకే పట్టాలు ఇచ్చారు. 1992లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రొయ్యల చెరువులు తవ్వించారు. అందులో తమకు రాకుండా అన్యాయం చేశారని' టంగుటూరు మండలం అనంతవరం గ్రామానికి చెందిన దళితులు వాపోయారు. సర్వే నం. 253లో 70 ఎకరాల భూమికి పట్టాలు ఇచ్చారని, అందులో రొయ్యల చెరువులు తవ్వించి 30 మంది అనర్హులకు కట్టబెట్టారన్నారు. రెవెన్యూ అధికారులు కుమ్మక్కై అర్హులకు అన్యాయం చేశారన్నారు. ఈ విషయమై హైకోర్టులో రిట్ పిటిషన్ వేస్తే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. అయితే తమకు చెరువులు కేటాయించకుండా అధికారులు అన్యాయం చేశారని వాపోయారు. ఎస్సీ కార్పొరేషన్ తవ్వించిన 27 చెరువులు తహసీల్దార్ ఆధీనంలో ఉన్నాయని, హైకోర్టు తీర్పు మేరకు అర్హులైన డీకే పట్టాదారులకు ఆ చెరువులను పంపిణీ చేయాలని కోరారు.



రొయ్యల చెరువుల కేటాయింపులో అన్యాయం చేశారంటున్న అనంతవరానికి చెందిన దళితులు

అవిశ్వాస తీర్మానానికి పంచాయతీ సమావేశం నిర్వహించాలి



వైస్ ప్రసిడెంట్‌పై అవిశ్వాస తీర్మానానికి ఏర్పాట్లు చేయాలని కోరుతున్న ఏల్చూరు గ్రామ వార్డు సభ్యులు

సంతమాగులూరు మండలంలోని ఏల్చూరు గ్రామ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు ఏర్పాట్లు చేయాలని 14 మంది వార్డు సభ్యులు కోరారు. వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన వెంకటరెడ్డి పంచాయతీ సమావేశాలు సక్రమంగా నిర్వహించడం లేదన్నారు. గ్రామంలో పారిశుధ్యం క్షీణించిందని, వీధిలైట్లు కూడా సరిగా వెలగడం లేదన్నారు. సమస్యల గురించి గ్రామస్తులు తమను అడుగుతున్నారని, అయితే పంచాయతీ సమావేశం ఏర్పాటు చేయకపోవడంతో వాటి గురించి ప్రస్తావించి చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు.

జిల్లా పరిషత్ హైస్కూల్ స్థలాన్ని ఆక్రమించారు

పొన్నలూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థలాన్ని ఆక్రమించేశారని గ్రామానికి చెందిన పలువురు ఫిర్యాదు చేశారు. సర్వే నం.264, 266లో 3 ఎకరాలకు పైగా భూమిని దివంగత సర్పంచ్ దేవరపల్లి అంకిరెడ్డి కొని ఉచితంగా అందించారన్నారు. సర్వే నం.266లో 1.92 ఎకరాల భూమి ఆక్రమించేసి రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని అర్జీలో పేర్కొన్నారు. ఆ భూమికి సంబంధించి మీ సేవ రికార్డుల్లో మాత్రం 'ఎర్రర్, అనువంశికం' అని చూపిస్తోందన్నారు. ఆక్రమణదారుల నుంచి స్థలాన్ని స్వాధీనం చేసుకుని చుట్టూ ప్రహరీ నిర్మించాలని కోరారు.

ఈ-పంచాయతీల్లో డీఈఓలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలి

జిల్లాలోని ఈ-పంచాయతీల్లో డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పనిచేస్తున్న తమకు 15 వేల రూపాయల చొప్పున వేతనం ఇవ్వాలని ఏపీ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా నాయకులు కోరారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 2015 జూన్ ఒకటో తేదీ నుంచి ఒక్కొక్కరికి రెండు క్లస్టర్ గ్రామ పంచాయతీల చొప్పున విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు సంబంధించిన ఆన్‌లైన్ అప్లికేషన్లతోపాటు కార్యాలయ పనులు నిర్వర్తిస్తున్నామన్నారు. మెమో నం.6181 ప్రకారం గంటకు 50 రూపాయల చొప్పున గ్రామ పంచాయతీలు తమకు ఇవ్వాలని నిర్ణయించడం దారుణమన్నారు. ఈ కారణంగా జిల్లాలోని 130 మందికి సరైన వేతనం రావడం లేదన్నారు. తమను కాంట్రాక్టు పద్ధతిన ఎంపిక చేసి రూ.15 వేల చొప్పున వేతనం చెల్లించాలని కోరారు.



రూ.15 వేల చొప్పున వేతనం ఇవ్వాలని కోరుతున్న ఈ-పంచాయతీ డేటా ఎంట్రీ ఆపరేటర్లు